RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :185 ఆదివారం , అక్టోబర్ 26, 2025, పేజీలు -20 వెల :5/-



## దొంగపై డీసీపీ కాల్పులు..




తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్ శనివారం కాల్పులు కలకలం సృష్టించాయి. సెల్‌ఫోన్ దొంగ ను పట్టుకునేందుకు డీసీపీ చైతన్య ప్రయత్నించారు. ఈ క్రమంలో డీసీపీ మీద కత్తితో దాడికి దొంగ యత్నించాడు. ఈ నేపథ్యంలో దొంగపై స్వయంగా డీసీపీ చైతన్య కాల్పులు జరిపారు. ఈ తోపులాటలో డీసీపీ చైతన్య తుపాకీ కిందపడింది. తన గన్ కిందపడటంతో పక్కనే ఉన్న గన్‌మెన్ తుపాకీని తీసుకుని దొంగపై డీసీపీ కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరికి గాయాలు అయ్యాయి. గాయాలైన వ్యక్తిని నాంపల్లి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో ఆ వ్యక్తి చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన సరూర్‌నగర్ విక్టోరియా గ్రౌండ్‌లో జరిగింది. ఈ ఘటనకి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్..

# ఏఐసీసీ కీలక నేతలతో భేటీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ చేరుకున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పార్టీ నూతన కార్యాలయం ఇందిరా భవన్‌లో ఏఐసీసీ కీలక నేతలతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు సమావేశం . ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొననున్నారు. భేటీలో డీసీసీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయనున్నారు .ఇప్పటికే జిల్లాల వ్యాప్తంగా పర్యటించిన ఏఐసీసీ పరిశీలకులు.. కార్యకర్తల అభిప్రాయాలు తీసుకొని నివేదిక సిద్ధం చేశారు. ఒక్కో జిల్లా నుంచి వివిధ సామాజికవర్గాల నుంచి ముగ్గురు పేర్లతో నివేదికను ఏఐసీసీకి అందజేశారు. పరిశీలకులు అందజేసిన నివేదికపై ఇవాళ కీలక చర్చ జరుగనుంది. నవంబర్ మొదటి వారంలో డీసీసీల జాబితాను కాంగ్రెస్ అధిష్టానం విడుదల చేయనుంది.



## హైదరాబాద్‌లో భారీ వర్షం..

### రోడ్లపై నిలిచిన నీరు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: భాగ్యనగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి ఎండగా ఉన్నప్పటికీ అంతలోనే ఆకాశం మేఘావృతం అయ్యింది. ఉన్నట్టుండి వర్షం కురిసింది. నగరంలోని - మిగతా2లో

# గుడ్‌న్యూస్..

## త్వరలో భారీగా ఉద్యోగాల భర్తీ

### ఇందిరాగాంధీ ప్రతి మహిళకు గౌరవం: మంత్రి సీతక్క



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల నియామ కాన్ని చేపట్టబోతు న్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా ఎంచుకుందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఎన్నో సవాళ్లు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు చేరుకుంటున్నారని ఉద్ఘాటించారు. ఐసీడీఎస్ సేవలకు భారతదేశంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రాణం పోశారని నొక్కిచెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలని శనివారం మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. - మిగతా2లో

## ఉద్యోగుల జీతాల చెల్లింపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

-వివరాలు 2లో

# పెద్దపులి అలజడి

- పులి పాదముద్రల గుర్తింపు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా అడవుల్లో మళ్లీ పెద్ద పులి గర్జిస్తోంది. దీంతో పల్లెల్లో భయాందోళన మొదలైంది. నవంబరు నుంచి జనవరి వరకు పులులు జతకట్టే సమయం. ఆ సమయంలో వాటి సంచారం ఎక్కువగా ఉంటుంది. ఈసారి మాత్రం అక్టోబరులోనే పులుల సంచారం కనిపిస్తోంది. వారం వ్యవధిలోనే రెండు చోట్ల పశువులపై దాడులు చేశాయి. అటవీశాఖ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అటవీ సమీప గ్రామాల్లో డప్పు చాటింపుల ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. జిల్లాలో సాధారణంగా ఏటా నవంబరు నుంచి జనవరి వరకు పులి సంచారం ఎక్కువగా ఉంటుంది. పులులు జతకట్టే సమయం కావడంతో మహారాష్ట్ర నుంచి పులుల రాకపోకలు పెరుగుతుంటాయి. - మిగతా2లో



## చాదర్‌ఘాట్ కాల్పులపై స్పందించిన వీసీ సజ్జనార్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: చాదర్‌ఘాట్ విక్టోరియా గ్రౌండ్‌లో శనివారం మొబైల్ దొంగపై డీసీపీ చైతన్య కాల్పులు జరిపారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ఈ క్రమంలో సంఘటనా స్థలాన్ని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ పరిశీలించారు. ఇందుకు గల కారణాలను పోలీసు అధికారులని అడిగి సజ్జనార్ తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఆత్మరక్షణలో భాగంగా డీసీఎం-2లో

## ఆడబిడ్డలకు తులం బంగారంపై

# నిప్పులు చెరిగిన కవిత..




తెలంగాణ పత్రిక ప్రతినిధి :

రైతన్నలకి ఎకరాకి రూ.50వేల పరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడిస్తారంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం యంచ గ్రామంలో 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని కవిత ప్రారంభించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు నీట మునిగాయని ఆమె ఆరోపించారు. తెలంగాణలోని 9 గ్రామాల్లో ఐదు వేల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందన్న కవిత.. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి నీటిని విడుదల చేసి ఉంటే రైతులకు నష్టం జరిగేది కాదన్నారు. అధికారులు, మంత్రులు చేసిన పాపం రైతులకు శాపంగా మారిందని ఆమె వాపోయారు. రైతులకు యూరియా సైతం అందించలేని అసమర్థ ప్రభుత్వమిదని, బోనస్, మద్దతు ధర ఇవ్వకుండా రైతులను అడుగడుగునా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.'నిజామాబాద్ జిల్లా నా మెట్టినిల్లు... ఎంపీగా ఎమ్మెల్సీగా నాకు పట్టం కట్టి నా రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టిన జిల్లా. ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడానికి ఇక్కడి నుంచే 'జాగృతి జనం బాట' ను ప్రారంభించడం సముచితంగా భావించాను. అంతే ఉత్సాహంతో నన్ను స్వాగతించి అక్కున చేర్చుకున్న నిజామాబాద్ - మిగతా2లో

## తెలంగాణ మద్యం టెండర్లపై

# హైకోర్టులో విచారణ




తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ మద్యం టెండర్లపై దరఖాస్తును గడువు పెంచడం చట్ట విరుద్ధమంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టులో వేసిన పిటిషన్ పై శనివారం న్యాయమూర్తి ఎన్ తుకారంజీ విచారణ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. ఈనెల 18 నుంచి 23 వరకు రూ.5వేల దరఖాస్తులే వచ్చాయని.. గడువు పొడిగించడం ప్రభుత్వ విధానపరమైన అంశమని ఏఏజీ కోర్టుకు తెలిపారు. తెలంగాణలో మద్యం దుకాణాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారంతో ముగిసిన సంగతి తెలిసిందే. అయితే, రాష్ట్రంలో బీసీ బంద్, బ్యాంకుల బంద్‌లతో దరఖాస్తు చేసుకోలేకపోయామన్న ఫిర్యాదులతో ఎక్సైజ్ శాఖ మద్యం షాపుల దరఖాస్తుల గడవును ఈనెల 23 వరకు పొడిగించింది. తాజాగా, మరింత గడువు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం హై కోర్టును ఆశ్రయించింది.

## కోక్రార్ఝార్ ఎన్‌కౌంటర్‌లో

# కీలక మావోయిస్టు హతం



తెలంగాణ పత్రిక ప్రతినిధి: అసోం లోని కోక్రార్ఝార్ జిల్లాలో శనివారం ఉదయం ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక మావోయిస్టు మృతిచెందాడు. అతన్ని కోక్రార్ఝార్ నివాసి రోహిత్ ముర్ము గా గుర్తించారు. ఈనెల 23న కోక్రార్ఝార్ సమీపంలోని రైల్వే ట్రాక్‌ను ఐఈడీతో పేల్చేసిన ఘటనలో రోహిత్ ముర్ము కీలక నిందితుడని పోలీసులు తెలిపారు. గత ఏడాది జారాండ్‌లో ఇదే తరహా పేలుడు ఘటనలోనూ అతను నిందితుడని చెప్పారు. ఘటనా స్థలిలో ఒక పిస్తోలు, గ్రనేడ్, వోటర్ ఐడీ కార్డు, జారాండ్ సర్కార్ జారీ చేసిన ఆధార్ కార్డును స్వాధీనం చేసుకున్నారు. -మిగతా2లో



## నిలిచిన

### రో-కో..గెలిచిన భారత్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

కప్టెన్సీ పోయింది ఇక రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్నాడంటూ వస్తున్న విమర్శలకు టీమిండియా మాజీ సారథి రోహిత్ శర్మ తన బ్యాట్‌తో గట్టి సమాధానం చెప్పాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో, చివరి వన్డేలో అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. శతకం పూర్తి చేశాక హెల్మెట్ కూడా తీయకుండా, కేవలం బ్యాట్-2లో

## నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

# 8 మంది మృతి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నేపాల్‌లోని కర్నాలి ప్రావిన్స్‌లోని కొండపైకి 18 మంది ప్రయాణీకులతో వెళుతున్న జీపు అదుపుతప్పి 700 అడుగుల లోయలోకి పడిపోయింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. 10 మంది గాయాలపాలయ్యారని పోలీసులు శనివారం వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటన శుక్రవారం రాత్రి సంభవించింది.2లో



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో

# కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్పాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్ ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏం చేశారని నిలదీశారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి కేటీఆర్.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని విమర్శించారు కేటీఆర్. కాంగ్రెస్ నేతలు జాదు గాళ్లు అని దెప్పిపొడిచారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ మిగతా2లో



# కోక్రాఝార్ ఎన్‌కౌంటర్‌లో కీలక మావోయిస్టు హతం

-మొదటిపేజీ **తరువాయి:** రోహిత్ ముర్మ జాడను తెలుసుకునేందుకు జారా?ండ్ పోలీసు బృందం ఇటీవల అసోం వచ్చింది. స్థానిక అధికారుల సమన్వయంతో గాలింపు జరుపుతుండగా తాజా ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. జారాండ్‌లో రైల్వే ట్రాక్‌ను పేల్చివేసిన రోహిత్ వర్మ అక్కడి నుంచి పారిపోయి అసోంకు వచ్చినట్టు సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్‌పీ) పుష్పరాజ్ సింగ్ తెలిపారు. జారాండ్‌లో అతని పేరు రోహిత్ వర్మ అని, అసోంలో ఐపిల్ ముర్మగా అతను చెప్పుకునేవాడని అన్నారు. మావోయిస్టుతో సన్నిహిత సంబంధాలు కలిగి ప్రస్తుతం అచేతనంగా ఉన్న నేషనల్ సంతాల్ లిబరేషన్ ఆర్మీ (ఎన్ఎస్ఎల్ఏ)తో ముర్మకు సంబంధాలున్నట్టు విచారణలో తేలింది. ఎన్ఎస్ఎల్ఏ ఆయుధాలు విడిచి లొంగిపోగా, ముర్మ లొంగిపోయేందుకు ఇష్టపడలేదు. ఆ తర్వాత జారా?ండ్‌కు పారిపోయి చీలక గ్రూపును ఏర్పాటు చేసి దానికి కమాండర్ అయినట్టు తెలుస్తోంది. క్రమంగా మావోయిస్టుల గ్రూపులతో సంబంధాలు పెట్టుకుని తన నెట్‌వర్క్ విస్తరించాడని, 2015 నుంచి జారాండ్‌లో విచ్ఛిన్నకర కార్యకలాపాలకు పాల్పడుతూ వచ్చాడని తెలిసింది.

# నిలిచిన రో-కో..గెలిచిన భారత్

-మొదటిపేజీ **తరువాయి:** కెప్టెన్సీ పోయింది ఇక రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్నాడంటూ వస్తున్న విమర్శలకు టీమిండియా మాజీ సారథి రోహిత్ శర్మ తన బ్యాట్‌తో గట్టి సమాధానం చెప్పాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో, చివరి వన్డేలో అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. శతకం పూర్తి చేశాక హెల్మెట్ కూడా తీయకుండా, కేవలం బ్యాట్ పైకెత్తి సింపుల్ గా అభివాదం చేశాడు. రోహిత్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో టీమిండియా ఈ మ్యాచ్‌లో గెలుపు ముంగిట నిలిచింది. సిడ్నీ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో 238 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 38.3 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి విజయం అందుకుంది.. రోహిత్ శర్మ 125 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్సర్లతో 121 పరుగులు చేయగా, విరాట్ కోహ్లీ 81 బంతుల్లో 74 పరుగులతో క్రీజులో నిలిచి భారత్ కు విజయ తీరలకు చేర్చబారు. లక్ష్య ఛేదనలో శుభ్‌మన్ గిల్ (24) త్వరగానే ఔటైనా, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీతో కలిసి రోహిత్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో రోహిత్ తన వన్డే కెరీర్‌లో 33వ సెంచరీ పూర్తి చేసుకోగా, కోహ్లీ 75వ అర్ధశతకాన్ని నమోదు చేశాడు. అంతేకాకుండా, ఈ ఇన్నింగ్స్‌తో వన్డేల్లో శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కరను అధిగమించి అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా కోహ్లీ సరికొత్త రికార్డు సృష్టించాడు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు ఆసీస్ బ్యాటర్లు వరుసగా వికెట్లు కోల్పోయారు. రెన్‌షా (56) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో యువ పేసర్ హర్షిత్ రాణా 4 వికెట్లతో సత్తా చాటగా, వాషింగ్టన్ సుందర్ రెండు వికెట్లు పడగొట్టాడు. మొత్తం మీద, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ముందుండి నడిపించడంతో ఈ సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో భారత్ సునాయాస విజయం అందుకుంది.

# నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. 8 మంది మృతి

-మొదటిపేజీ **తరువాయి:** నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నేపాల్‌లోని కర్నాలి ప్రావిన్స్‌లోని కొండపైకి 18 మంది ప్రయాణీకులతో వెళుతున్న జీపు అదుపుతప్పి 700 అడుగుల లోయలోకి పడిపోయింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. 10 మంది గాయాలపాలయ్యారని పోలీసులు శనివారం వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటన శుక్రవారం రాత్రి సంభవించింది. ఖాట్మాండుకి పశ్చిమాన దాదాపు 500 కి.మీ దూరంలో ఉన్న రుకుజుమ్ వెస్ట్ జిల్లాలోని బాఫికోట్‌లోని ఝుర్మారే ప్రాంతంలో జరిగింది. జీపు మునికోట్‌లోని ఖలంగా నుండి అత్బిస్కోట్ మునిసిపాలిటీలోని సయాలిఖాది ప్రాంతం వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ అతివేగంతో నడపడం వల్లే జీపు అదుపుతప్పి లోయలోని పడిపోయినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణీకులు అక్కడిక్కడే మృతి చెందారు. ఒకరు గాయాలపాలై స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. చనిపోయిన వారందరూ 15-30 వయసు మధ్యగలవారే. ఈ ఘటనలో గాయాలపాలైన పదిమంది సల్లేలోని రుకుమ్స్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పోలీసులు తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్పాలి: కేటీఆర్

-మొదటిపేజీ **తరువాయి:** ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు మాజీ మంత్రి కేటీఆర్. అన్ని మతాల వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అవ్వా, తాతలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని అన్నారని.. ఇచ్చారా? అంటూ నిలదీశారు. మహిళలకు రూ.2500 ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గుడ్‌న్యూస్.. త్వరలో భారీగా ఉద్యోగాల భర్తీ

-మొదటిపేజీ **తరువాయి:** అనంతరం వారితో ముచ్చటించారు మంత్రి సీతక్క.ఈరోజు 181 మంది సూపర్‌వైజర్లుగా నియామక పత్రాలు అందుకున్నారని చెప్పుకొచ్చారు. వేల మందితో పోటీ పడి మీరు ఈ కొలువులు సాధించారని తెలిపారు. మీ నిరీక్షణలు ఫలించాయని అన్నారు. మీ ఉద్యోగ కలలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ప్రజల ఆశలు, అవసరాల మేరకు మీ వృత్తి ధర్మం ఉండాలని సూచించారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ ప్రతి మహిళకు గౌరవం, ప్రతి చిన్నారికి సంరక్షణ ఉండాలనే లక్ష్యంతో ఐసీడీఎస్ సేవలను, అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారని గుర్తుచేశారు. అంగన్వాడీ కేంద్రాలకు తెలంగాణలోనే మొదటిసారిగా ప్రారంభించారని వివరించారు. 1970లో మహబూబ్‌గర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అంగన్వాడీ సేవలను ప్రారంభించారని తెలిపారు. అక్కడ సక్సెస్ కావడంతో దేశవ్యాప్తంగా అంగన్వాడీ సేవలను ఇందిరా గాంధీ విస్తరించారని పేర్కొన్నారు మంత్రి సీతక్క

# ఉద్యోగుల జీతాల చెల్లింపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

-మొదటిపేజీ **తరువాయి:** కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల అక్టోబరు జీతాల చెల్లింపుపై తెలంగాణ ప్రభుత్వం శనివారం కీలక ఉత్తర్వులు విడుదల చేసింది. ఆధార్ లింక్ చేయని ఉద్యోగులకు జీతం చెల్లించొద్దని సర్కార్ నిర్ణయం తీసుకుంది. IFMIS పోర్టల్‌లో ఆధార్ వివరాలు అప్‌డేట్ చేయకపోతే అక్టోబరు జీతం కట్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని రేవంత్‌రెడ్డి సర్కార్ స్పష్టం చేసింది. అక్టోబరు 25వ తేదీ అర్ధరాత్రి లోపు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి అని తేల్చిచెప్పింది. ట్రెజరీ, వర్క్స్ అకౌంట్స్, పే అండ్ అకౌంట్స్, ప్రభుత్వ శాఖలు, యూనివర్సిటీలు, కార్పొరేషన్లు, సొసైటీలు అందరూ పాటించాలని కాంగ్రెస్ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఆధార్ లింక్ చేయని వారి అక్టోబరు జీతాలు నిలిపివేయాలని ఆదేశించింది. ఈ సర్క్యులర్‌పై ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా సంతకం చేశారు. ఈ ఆదేశాలని ఉల్లంఘిస్తే తీవ్రంగా వ్యవహరిస్తామని తెలంగాణ ప్రభుత్వం హెచ్చరించింది.

# హైదరాబాద్‌లో భారీ వర్షం.. రోడ్లపై నిలిచిన నీరు

-మొదటిపేజీ **తరువాయి:** భాగ్యనగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి ఎండగా ఉన్నప్పటికీ అంతలోనే ఆకాశం మేఘావృతం అయ్యింది. ఉన్నట్టుండి వర్షం కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. దీంతో రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయింది. మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, రాయదుర్గం, హాఫీజ్‌పేట్‌లో భారీ వర్షం పడింది. మియాపూర్, చందానగర్, బీహెచ్ఈఎల్, మదినగూడ, నిజాంపేట్, బాచుపల్లి, దుండిగల్, మల్లంపేట ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వర్షం కురిసింది. అలాగే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట, సోమాజిగూడ, నాంపల్లి, మాసబ్ ట్యాంక్, మెహదీపట్నం, టోలిచౌకిలోనూ కుండపోతగా వర్షం కురుస్తోంది. కూకట్‌పల్లి, మూసాపేట్, సనత్ నగర్, ఎర్రగడ్డ, ఎస్ఆర్ నగర్‌లో కూడా ఎడతెరపి లేకుండా వర్షం పడుతోంది. ఈదురుగాలుల తీవ్రతకు పలు ప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయి. మరోవైపు వర్షపు నీటితో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్న పరిస్థితి. ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శుక్రవారం కూడా హైదరాబాద్‌లో ఎలాంటి ఉరుములు, మెరుపులు లేకండానే పెద్ద ఎత్తున వర్షం కురిసింది. వర్షాలకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అలాగే నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వెహికిల్స్ నెమ్మదిగా కదలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# పెద్దపులి అలజడి

-మొదటిపేజీ **తరువాయి:** జిల్లాలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకుంటాయి. గతంలో ఇదే సీజన్‌లో పులులు దాడులు చేసిన ఘటనలు ఉన్నాయి. నాలుగైదు ఏళ్లుగా పశువులపై దాడులు పెరిగాయి. అదే సమయంలో పత్తి చేలల్లో పని చేస్తున్న వ్యవసాయ కూలీలపై కూడా పులులు దాడి చేశాయి. పులుల దాడిలో పలువురు మృతి చెందారు. గత ఏడాది నవంబరు 28న కాగజ్‌నగర్ మండలం లోని నజ్రూల్‌నగర్‌లో పత్తి ఏరుతున్న మోహర్లే లక్ష్మిపై పులి దాడి చేసి చంపింది. సిర్పూర్(టి) మండలంలోని దుబ్బగూడ గ్రామంలో పత్తి చేలలో ప త్తి ఏరుతున్న రైతు సురేష్ పై దాడి చేసి గాయపరి చింది.

-ఫ కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో..

కాగజ్‌నగర్ డివిజన్‌లో ఇటీవల రెండు చోట్ల పశువు లపై పులులు దాడులు చేశాయి. సిర్పూర్(టి) మండ లం చీలపెల్లిలో అక్టోబరు 3న ఎల్పుల తిరుపతికి చెందిన లేగదూడపై పులి దాడి చేయడంతో మృత్యు వాత పడింది. అక్టోబరు 10న నవేగాం గ్రామంలో శివరాంకు చెందిన ఎద్దుపై పులిదాడి చేసి చంపేసింది. ఈనెల 13న దహెగాం మండలం బిబ్రా అటవీ ప్రాంతంలో పులి పాద ముద్రలను అదికారులు గుర్తించారు. పులుల సంచారంపై అటవీ సమీప గ్రామ ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. కాగజ్‌నగర్ అటవీ డివిజన్‌లో పులుల సంచారం పెరి గిన నేపథ్యంలో అటవీ అధికారులు అప్రమత్తమయ్యా రు. పులి సంచారం ఏ ప్రాంతంలో ఉందన్న విషయాన్ని ట్రాక్ చేస్తున్నారు. పులి సంచారానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఇదే సమయంలో పులి వల్ల మనుషులకు, పశువులకు ఎలాంటి హానీ జరుగకుండా చర్యలు తీసుకుంటున్నా రు. సిర్పూర్(టి) మండలం మాకిడి, చిలపల్లి, కాగజ్‌నగర్‌లోని పెద్దరాస్‌పల్లి, సార్‌సాల, అనుకొద, దహెగాం మండలంలోని బీబ్రా, మురళీగూడ తదితర ప్రాంతాల్లో డప్పు చాటింపులు చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ప్రస్తుతం రైతులు పత్తి ఏరే సమయం కావడంతో రైతులు వ్యవసాయ కూలీలు చేలలోకి వెళ్ల తప్పని పరిస్థితి. పులుల సంచారం కూడా పెరుగుతుండడంతో రైతులు ఆందోళనకు గుర వుతున్నారు. పశువుల కాపరులు, రైతులు, వ్యవసాయ కూలీలు జాగ్రత్తగా ఉండాలని, అటవీ పరిసర ప్రాంత ప్రజలు రాత్రి వేళల్లో బయటకు రాకూడదని అధికారులు సూచిస్తున్నారు.

# ఆడబిడ్డలకు తులం బంగారంపై నిప్పులు చెరిగిన కవిత..

-మొదటిపేజీ **తరువాయి:** చేర్చుకున్న నిజామాబాద్ జిల్లా ఆడబిడ్డలకు, అన్నదమ్ములకు, ఘన స్వాగతం పలికిన యువతకు నిండు హృదయంతో కృతజ్ఞతలు తెలుపుతున్నాను'అని కవిత చెప్పుకొచ్చారు. అంతేకాదు, నిజామాబాద్ లో తన ఓటమికి కుట్ర జరిగిందని కూడా కవిత ఈ సందర్భంగా వెల్లడించారు. 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా తాను 33 జిల్లాలు, 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటనకు ఇక్కడి నుంచే బయలుదేరుతున్నట్లు కవిత ప్రకటించారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో మరో మారు పంట నష్టంపై సర్వే నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. 'ఎకరానికి రూ.50 వేల పరిహారం రైతులకు అందించాలి. వరద ముంపు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సందర్శించి నష్టాన్ని అంచనా వేయించాలి. రైతుల సమస్యలను రాజకీయంగా చూడకుండా.. ఆదుకునేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంత్రి తుమ్మల కృషి చేయాలి. ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడు ఇస్తారు?. రైతుల పక్షాన మాజీ ఎమ్మెల్యే షకీల్ పోరాటం చేయాలి' అని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తానని ఈ సందర్భంగా కవిత అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. కాగా, అవసరమైతే పార్టీ పెడతానంటూ కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారిన సంగతి తెలిసిందే.

# చాదర్‌ఘాట్ కాల్పులపై స్పందించిన వీసీ సజ్జనార్

-మొదటిపేజీ **తరువాయి:** ఆత్మరక్షణలో భాగంగా డీసీపీ కాల్పులు జరిపారని చెప్పుకొచ్చారు.ఈరోజు సాయంత్రం 5 గంటలకు చాదర్‌ఘాట్ విక్టోరియా ప్లేగ్రౌండ్ వద్ద ఈ ఘటన జరిగిందని వివరించారు. రౌడీ షీటర్, మొబైల్స్ స్నాచర్ ఇద్దరూ స్నాచింగ్ చేస్తుండగా డీసీపీ చైతన్య పట్టుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. రౌడీషీటర్ మహ్మద్ ఉమర్ అన్సారీపై 20కి పైగా కేసులు ఉన్నాయని వెల్లడించారు. ఉమర్‌పై కాలాపత్తర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ ఓపెన్ అయిందని పేర్కొన్నారు. నిందితుడిపై రెండు పీడీ యాక్ట్‌లు నమోదు అయ్యాయని.. రెండు సంవత్సరాలు మహ్మద్ ఉమర్ అన్సారీ జైల్లో కూడా ఉన్నారని తెలిపారు సజ్జనార్.దొంగను ఛేజ్ చేస్తూ పట్టుకునేందుకు డీసీపీ, తన సిబ్బందితో వచ్చారని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో డీసీపీ గన్‌మెన్‌పై దొంగ కత్తితో దాడి చేశాడని వెల్లడించారు. వెంటనే డీసీపీ చైతన్య అప్రమత్తమై రెండు రౌండ్లు దొంగపై కాల్పులు జరిపారని తెలిపారు. దొంగకు చేతిపై.. కడుపులో గాయాలయ్యాయని వివరించారు. దొంగని మలక్‌పేట యశోద ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. పరారీలో ఉన్న మరో దొంగ కోసం గాలిస్తున్నామని చెప్పుకొచ్చారు సజ్జనార్. ఈ ఘటనలో డీసీపీ చైతన్య స్వల్ప అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. గాయాలైన ఇద్దరు కానిస్టేబుళ్లు ఆస్పత్రిలో క్షేమంగా ఉన్నారని వెల్లడించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో సమగ్ర దర్యాప్తు చేస్తామని ఉద్ఘాటించారు. మహ్మద్ ఉమర్ అన్సారీపై ఉన్న కేసులు, నేరాలు, అతనికి సహకరిస్తున్న వారిని గుర్తిస్తామని పేర్కొన్నారు. రౌడీలు, స్నాచర్స్‌పై ఉక్కుపాదం మోపుతామని వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

# వైద్యంకు మూలం ఆయుర్వేదం

-సీనియర్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక



ఆరోగ్య సమస్యల పరిష్కారానికి భారతీయ ఆయుర్వేదం సంపూర్ణ పరిష్కారాలు సూచిస్తుందని, వైద్యంకు మూలం ఆయుర్వేదమని సీనియర్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య పేర్కొన్నారు. శనివారం ధన్వంతరి జయంతి ఉత్సవాల సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ, ఎంప్లాయ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఎమ్మెన్నార్ ఆసుపత్రి సహకారంతో విద్యానగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని జడ్జి సౌజన్య జ్యోతి ప్ర???వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఆయుర్వేద బ్రహ్మ ధన్వంతరి వారసత్వం కలిగిన నాయి బ్రాహ్మణుల సేవలు ప్రశంసనీయమైనవి" అన్నారు. బ్రిటిష్ పాలనలో ఆయుర్వేదం నిర్లక్ష్యం చేయబడిందని, కానీ నేటి స్వతంత్ర భారతదేశంలో దీని ప్రాముఖ్యత పెరిగి ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు అందుబాటులో ఉందని చెప్పారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, మధ్యవర్తిత్వం, లోకాధాలత్‌ల ద్వారా న్యాయ పరిరక్షణ అందిస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో మహిళలకు, సాధారణ రోగులకు, షుగర్, బీపీ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు దత్తాత్రి, అధ్యక్షులు మాణిక్ ప్రభు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి సుకుమార్, జిల్లా అధ్యక్షులు మామిళ్ల నాగభూషణం, యూత్ అధ్యక్షులు చరణ్, ఎంఎన్ఆర్ ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-పోచారంలో 60 లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక:

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలోగల సాయి దర్శన్ కాలనీలో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని మహదేవునిపురం



కాలనీలో యూజీడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన గ్రామాల పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, యూజీడీలు, పార్కులు వీధి దీపాల ఏర్పాటుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్లు మధుసూదన్ రెడ్డి, అజయ్ రెడ్డి, ముత్తంగి పిఎసిఎస్ చైర్మన్ బిక్షపతి, సీనియర్ నాయకులు బిక్షపతి, రామచందర్, రాజన్ సింగ్, రామచంద్రారెడ్డి, బండి శంకర్, అంతి రెడ్డి, జంగారెడ్డి, నారాయణరెడ్డి, నర్సింలు, శివా రెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, కాలనీల అధ్యక్షులు శంకర్ గౌడ్, వెంకట్రావు, సోమశేఖర్, రాజేందర్ సింగ్, హరి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# నాళాలు లేక రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

- స్థానికులు,వాహనదారుల తీవ్ర ఇబ్బందులు.
- సమస్యపై అధికారులు తక్షణమే స్పందించాలి.

హుజురాబాద్ అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట నిత్యం ప్రజల రాకపోకల తో రద్దీగా ఉండే శివాలయం సమీపంలోనీ ప్రధాన వీధిలో పరిస్థితి దయనీయంగా మారింది. ముఖ్యంగా, సరైన మురుగునీటి పారుదల వ్యవస్థ (నాలాలు) లేకపోవడంతో, వర్షపు నీరు రోడ్డుపైనే పెద్ద గుంతల రూపంలో నిలిచిపోయింది. దీని కారణంగా స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు



తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.సరైన పారుదల వ్యవస్థను ఏర్పాటు చేయడంలో జరుగుతున్న ఆలస్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి."ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి. మురుగు నీటిని



పారదోలడానికి కనీసం తాత్కాలిక ఏర్పాట్లు కూడా చేయలేదు. అధికారులు తక్షణమే స్పందించి, శాశ్వత ప్రాతిపదికన నాలాల వ్యవస్థను ఏర్పాటు చేయాలి," అని ప్రజలు డిమాండ్ చేశారు.

# నాగుల చవితి...నాగారాధన విశిష్టత..!!

-నాగారాధన వల్ల కలిగే సత్ఫలితాలు..!!

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 25:

నాగుల చవితి పర్వదినం సందర్భంగా ఆ పరమేశ్వరుడు,నాగేంద్రుడి అనుగ్రహంతో మీకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సకల శుభాలు కలగాలని మనసారా ఆకాంక్షిస్తూ నాగులచవితి శుభాకాంక్షలు తో నాగుల చవితి సందర్భంగా ప్రత్యేకంగా నాగారాధన తో చెవి,చర్మ సంబంధ వ్యాధులు పోతాయని,సంతానం కలుగుతుందని ఓ నమ్మకముంది కొన్ని వ్యాధుల నిర్మూలనలో సర్ప విషం విలువ తెలిసిందే. ఇంతటి సామాజిక ప్రయోజనం ఉన్నందువల్లనే ఒక ప్రాంతం, ఒక దేశమని కాకుండా నేటికీ చాలామంది సర్పారాధన చేస్తున్నారు. ప్రాణులన్నిటా పరమాత్మ ఉన్నాడని,ఏ ప్రాణి నీ అనవసరం గా భాదించకూడదని, దేనివల్ల జరగాల్సిన మేలు దానివల్ల జరుగుతూనే ఉంటుందని తెలియజెప్పే ఓ సందేశం తో సర్ప పూజ ఆచరణ లోకి వచ్చిందని పూర్వులు చెబుతారు.నాగ దేవతలను ఆరాధించే సంస్కృతీ ప్రపంచవ్యాప్తం గా పలు ప్రాంతాలలో ఉంది. అందరు జరుపుకోనేది ఒకే కారణానికి,కాని ఆచరించే విధానాలు వేరుగా ఉంటాయి.కొన్ని వేదమంత్రాల్లో సర్పమంత్రాలు ప్రత్యేకంగా ఉన్నాయి.గుళ్ళు గోపురాలు, విగ్రహాలు లేనప్పటి నుండి కూడా నాగ పూజలను ఆచరించే వారు ప్రకృతి తో పాటు గా నాగారాధన అనాదిగా వస్తున్న ఆచారం. మన తెలుగునాట ముఖ్యం గా శ్రావణ శుద్ధ చవితి, పంచమి నాడు, కార్తీక శుద్ధ చవితి, పంచమి నాడు ఈ నాగ పూజను విశేషంగా జరుపుతారు. నాగుల చవితి, పంచమి గురించి పురాణాలలో ఎన్నో కథలు ఉన్నాయి.గ్రీష్మ వర్ష ఋతువులలో సర్ప సాధారణం గా పాములు బయట సంచరించవు. శరదృతువులో ప్రకృతి ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది కాబట్టి పాములు బాగా స్పందించి సంచరిస్తూ ఉంటాయి. అందుకే ఈ కాలం లోనే నాగులను పూజించడం ఆచారం గా చెప్పబడింది. శ్రావణ మాసం లో వర్షాల వల్ల



పుట్టల నుంచి పాములు వెలుపలికి వచ్చి బాదిస్తాయి, కావున నాగ పూజ వర్షాకాలం లో ప్రాధాన్యత ను సంతరించుకుంది. వాసుకి, తక్షకుడు, ఐరావతుడు ధనుంజయుడు, కర్కోటకుడు, అనంతుడు, శేషుడు వీరిని సర్ప జాతికి మూల పురుషులుగా పురాణాల ద్వారా తెలుస్తుంది. వీటిలో వాసుకి, అనంత, శేష సత్వగుణ ప్రధానులు, ఐరావత ధనుంజయ, శంఖపాల రజోగుణ ప్రధానులు, తక్షక కర్కోటక తమోగుణ ప్రధానం గా గలవారు. ఆదివారం నాడు తక్షకజాతి ,సోమవారం నాడు శంఖపాల జాతి , మంగళవారం నాడు కర్కోటక జాతి, బుధవారం నాడు వాసుకి, గురువారం ఐరావత జాతి, శుక్రవారం ధనుంజయ జాతి, శనివారం శేష జాతి సర్పాలు విషపూరితమై సంచరిస్తాయి. ఆయా జాతి సర్పాలు కాటు వేసినప్పుడు ప్రాణులు జీవించడం కష్టతరమవుతుందని, మిగిలిన వారాలలో అన్య జాతి సర్పాల కాటువల్ల ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చని తెలుస్తోంది. మనిషి పుట్టుక కు ముందు,తర్వాత కలిగే జన్మల రహస్యాలను ఇముడ్చుకొని ఉంటుందని పూర్వుల మాట. గత జన్మ లో సర్పశాపం ఉంటే ఈ జన్మలో సంతాన హాని అనుభవిస్తారని పరాశర మహర్షి స్వయం గా తెలియజేసాడని పురాణాల ఆధారం గా తెలుస్తోంది. ఈ కారణంగానే కాల సర్పదోషం ప్రాప్తిస్తుంది. జాతకాన్ని పరిశీలించినట్లయితే, జాతకుని కుండలి లో రాహు కేతువుల మధ్య గ్రహాలు ఉండడాన్ని కాల సర్ప దోషం గా పరిగణిస్తారు. ఈ దోషం ఉన్న వారికి, జీవితం లో కొన్ని అనుకోని ఊహించలేని మార్పులు జరుగుతుంటాయి. దీని పరిహారినికి మనకున్న నివారణోపాయలలో నాగ ప్రతిష్ఠలు , నాగులచవితి , నాగ పంచమి రోజున చేసే పూజలు ప్రాధాన్యమైనవి. నాగుల చవితి నాడు ఉపవాసముండి పంచమి నాడు నాగ ప్రతిమకు శక్తి కొలది పంచామృతాలతో విధివిధానం గా మంత్రోపచారాలతో సుగంధభరిత పుష్పాలు, జాజి, సంపెంగ వంటి వాటితో పుట్టకు పాలు, చలిమిడి, వడపప్పు, నువ్వులతో చేసిన చిమ్మిలి, క్షీరాన్నం మొదలైనవి నైవేద్యం గా సమర్పించి నాగదేవతను భక్తిశ్రద్దలతో పూజిస్తే కాలసర్ప దోషాలు,రాహుగ్రహ దోషాలు,నాగ దోషాలు, సర్వ దోషాలు తొలగుతాయని శాస్త్ర వచనం, ముఖ్యం గా సంతానం కలగకపోవడం, ఆలస్య వివాహం, భార్యాభర్తలు విడిపోవడం, దాంపత్య సౌఖ్యం లేకపోవడం,చిన్నతనం లోనే వైధవ్యం ప్రాప్తించడం వంటి ప్రధాన సమస్యలన్నీ నాగ దోషాల వల్ల కలిగేవే. ఇటువంటి సమస్యలతో తీవ్రంగా బాధపడు తున్నవారు ఈ విధానాలని ఆచరించి సత్ఫలితాలని పొందవచ్చు.దోషం తీవ్రం గా ఉన్న జాతకులు మంగళవారం కాని, ఆదివారం నాడు కాని ఉపవాసముండి నాగ దేవతాలయం చుట్టూ లలితా సహస్రనామం చదువుతూ ప్రదక్షినచేయడం ద్వారా, శ్రీకాళహస్తి క్షేత్రాన్ని దర్శించి దుర్గా దేవి ని పూజించడం ద్వారా, నాగ సూక్తము చదవడం ద్వారా దోష నివారణ కలుగుతుంది. నాగ శిలలను గ్రామ సమీపం లో చెరువు, నది,రావి మారేడు చెట్ల కింద ప్రతిష్టిస్తారు. ముఖ్యం గా రామేశ్వరం వంటి పుణ్య క్షేత్రం లో ప్రతిష్టించడం సర్వ శుభప్రదం.శ్రీ రామ చంద్రుడు తనకు ఉన్న శుక్రవంక నష్టరేఖ, కాల సర్ప దోషాల నివారణ కోసం కల్పం లో చెప్పినట్లు రామేశ్వరం లో నాగ శిలలను ప్రతిష్టించాడని పురాణ ప్రతీతి.ప్రతిష్ఠ జరిగిన శిలల పై మారేడు, రావి దళాల నీడ, ఆకులు, వర్షపు నీరు ఎండిన ఆకులు పడినంత మాత్రాన అభిషేక ఫలం దక్కుతుందని పెద్దలు చెప్తారు..

# పశువులకు గాలికుంటు నివారణ టీకాల తప్పనిసరిగా వేయించాలి

-పశువులకు ఆధార్ చెవిపోగులను కూడా వేయించడం మంచిది..

-పశు సహాయకురాలు సంధ్య

-పశు వైద్య అధికారి గోవింద్ నాయక్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 25 :-

ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామంలో గల గేదెలు అలాగే గోజాతి పశువులలో గాలికుంటు నివారణ టికాలు వేయడంతో పాటు అలాగే పశు వులకు ఆధార్ చెవిపోగులను కూడా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు సహాయకురాలు



సంధ్యతో పాటు పశు వైద్య సిబ్బంది రమేష్,శేఖర్,శ్రీనివాస్,గంగయ్యతో పాటు పాడి రైతు జాకీర్ తో పాటు గ్రామస్తులుకూడా పాల్గొన్నారు.



## పోలీస్ అధికారులకు ఆన్లైన్ శిక్షణ.. కొత్త చట్టాలపై అవగాహన




తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 25:

వరంగల్ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఇన్స్పెక్టర్లు, ఎస్ఐల కోసం ఒక రోజు ఆన్లైన్ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. భారతీయ న్యాయ సంహిత-2023 వంటి కొత్త చట్టాల్లో చేర్చిన సెక్షన్లపై అధికారులకు అవగాహన కల్పించారు. శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ ఏసీపీ రమణబాబు ఈ తరగతులను ప్రారంభించారు.

## అమరవీరులను స్మరిస్తూ సైకిల్ ర్యాలీ పాల్గొనండి: వరంగల్ సీపీ

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 25:




శాంతి భద్రతల కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరిస్తూ ఈనెల 27న సీపీ కార్యాలయం నుంచి సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సన్ప్రైత్ సింగ్ తెలిపారు. యువతీ, యువకులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని అమరవీరులకు నివాళు లర్పించాలని ఆయన కోరారు.

## ఔరా ఇదేం వైద్యం.. ఎంజీఎంలో ఇద్దరికీ ఒకే సిలిండర్!

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 25:



వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి దుర్భర స్థితిలో ఉంది. ఇద్దరు పేషెంట్లు ఒకే బెడ్లో ఉండటమే కాకుండా.. ఒకే సిలిండర్ను ఇద్దరిద్దరికీ ఒకేసారి ఉపయోగిస్తున్నారు. పేషంట్లను తరలించేందుకు కేర్ టేకర్ లేకపోవడంతో కుటుంబ సభ్యులే ఇద్దరు చిన్నారులను ఆక్సిజన్ సిలిండర్తో తరలిస్తున్నారు. పిల్లల పరిస్థితి విషమంగా ఉండటంతో తల్లిదండ్రులే సిలిండర్ను తీసుకొని వైద్య పరీక్షలకు వెళ్తున్న వైనం నెలకొంది.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థి ఎంపిక



ముధోల్:25అక్టోబర్(తెలంగాణ పత్రిక):

రాష్ట్రస్థాయి అండర్ - 19 క్రికెట్ పోటీలకు ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి పవార్ శ్రీరామ్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కనక మహాలక్ష్మి శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీసీ మొదటి సంవత్సరం లో చదువుతున్న శ్రీరామ్ ఇటీవలే నిర్మల్ జిల్లా లో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి అండర్-19 క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.ఈనెల 28 తేదీన ఆదిలాబాద్ లోని ప్రియదర్శిని స్టేడియం లో రాష్ట్రస్థాయి క్రికెట్ అండర్ - 19 పోటీల్లో పాల్గొననున్నట్లు కోచ్ బీర సుదర్శన్ తెలిపారు. రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు కళాశాల నుండి ఎంపిక కావడం ఎంతో గర్వకారణంగా ఉందని, దీంతో విద్యార్థి శ్రీ రామ్ ను ప్రిన్సిపాల్, స్పోర్ట్స్ ఇంచార్జ్ రహమాన్,గంగాధర్, ప్రశాంత్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కార్తీక మాసంలో వన సమారాధనకు సిద్ధమైన విశ్వబ్రాహ్మణ సంఘం

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం ఈ రోజు సాయంత్రం సంఘ కార్యాలయం గాంధీ చౌక్లో జరిగింది. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే వన సమారాధన (వన భోజనాలు) కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. నవంబర్ 16న వన సమారాధనను నిర్వహించాలని తీర్మానం చేయగా, కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన ఏర్పాట్లు, పర్యవేక్షణ, బాధ్యతల పంపిణీ వంటి అంశాలపై సభ్యులు విపులంగా చర్చించారు. నగరంలోని అన్ని కుల బంధువులు, విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో వన సమారాధనను విజయవంతం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గౌరోజు వసంత బాబు, కార్యదర్శి దేశీరాజు వెంకటేశ్వరరావు, కోశాధికారి నందిగామ బ్రహ్మం, సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి గన్నోజు గోవిందమ్మ, సదానంద చారి, పాపా చారి, పమ్మి వెంకటేశ్వర చారి, బాణాల వీరబ్రహ్మ చారి తదితరులు పాల్గొన్నారు.

## చించాల,వడ్తల్ బీసీ జేఏసీ కార్యవర్గం ఎన్నిక



**ముధోల్:25అక్టోబర్(తెలంగాణ పత్రిక):**
మండలంలోని చించాల, వడ్తల్ బీసీ జేఏసీ కార్యవర్గాన్ని ముధోల్ మండల ఉపాధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చించాల, వడ్తల్ బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులుగా పీసర సాయినాథ్, సాయినాథ్ పటేల్, అధ్యక్షులుగా రఘువరన్,కార్పే రమేష్, ఉపాధ్యక్షులుగా గోనే సాయిలు, పీ.సాయి నాథ్,లక్ష్మణ్,లింగన్న, కోశాధికారిగా లచ్చారాం, నాగరాజు,ప్రధాన కార్యదర్శి బీ. సాయి నాథ్, క్షత్రి నరేష్,సహ కార్యదర్శిగా రాందాస్, నవీన్, సలహాదారు లుగా లక్ష్మణ్, భీమెంధర్, సాయినాథ్, వెంకటేష్, శీను సాయి ,భూమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు మాట్లాడుతూ బిసి జేఏసీ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బిసి హక్కు లు,ఉద్యమానికి పోరాటం చేస్తామని తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులను శాలువాతో సన్మానించి మిఠాయిలను తినిపించారు.

## పంచముఖ ఆలయంలో చోరీ అమీన్పూర్‌లో ఘటన




**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక:**
సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్‌గూడా గ్రామంలోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో చోరీ జరిగింది. రాత్రి రెండు గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించి ఆంజనేయ స్వామికి అలంకరించిన కేజీ వెండి కిరీటం, తులం బంగారం, హుండీలో ఉన్న సుమారు లక్ష రూపాయల నగదు అపహరించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శేషు తెలిపారు. చోరీ దృశ్యాలు ఆలయంలో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయినట్లు సమాచారం. ఘటనపై అమీన్పూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పగిల్ల నర్సమ్మ కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం

**-అండదజేసి గొప్ప మనసు చాటుకున్న డాక్టర్.రాజు నాయక్**



**యాచారం సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక):-**
పగిల్ల నర్సమ్మ కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచి డాక్టర్.రాజు నాయక్ తన గొప్ప మనసును చాటుకున్నారు.యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన పగిల్ల నర్సమ్మ అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ డా.రాజునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ నర్సమ్మ మరణం కుటుంబానికి తీరని లోటని తెలిపారు.నర్సమ్మ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గా రాజశేఖర్ రెడ్డి

**జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 మెదక్ జిల్లా**



మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐగా రాజశేఖర్ రెడ్డి ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు DCRB ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన మధుసూదన్ గౌడ్ కామారెడ్డి జిల్లాకు బదిలీ కావడంతో, ఆయన స్థానంలో టాస్క్ ఫోర్స్ సీఐగా విధులు నిర్వహించిన కృష్ణమూర్తి ని DCRB కి బదిలీ చేశారు.ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి , జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ని పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

## తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయండి

**-మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి జీవో నెంబర్ 51 ని సవరించాలి**
**-సీఐటీయూ డిమాండ్**
**-సీఐటీయూ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 25 :-**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ ఈ నెల 2025 అక్టోబర్ 24, 25 న మహబూబాద్ జిల్లా లో జరిగే గ్రామపంచాయతీ ఎంప్లాయిస్- వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న తెలిపారు. ఇచ్చోడ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్ ను వారు ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి వేతనాలు పెంచాలి అన్నారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత లేదని ఉద్యోగ






భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు అలాగే ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు . జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలన్నింటినీ కొనసాగించాలని వారు అన్నారు. చాలామంది గ్రామ పంచాయతీ వర్కర్స్ ఆరోగ్యానికి గురై చనిపోతు న్నారని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకా శాన్ని కల్పించాలన్నారు. మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 20,000 చెల్లించాలని, కార్మికుల ందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాన్ని కేటా యించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సిఐటియు అనుబంధ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మహాసభల విజయ వంతం కోసం ప్రతి ఒక్కరూ హార్థిక ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో గ్రామపంచాయతీ వర్కర్స్ ఇచ్చోడ మండల అధ్యక్ష,కార్యదర్శి సుంచు రవి, అంజయ్య మండల ఉపాధ్యక్షులు దుబ్బాక రామక్క ఆశన్న నాయకులు మమ్మద్, లక్ష్మణ్ , సాయబ్రావు, సూర్య వంశీ,మచ్చ నారాయణ, అదెల్ల, చిన్నక్క, గంగమ్మ ఎల్లమ్మ రాజేశ్వర్, గంగాధర్ తథితరులు పాల్గొన్నారు.

## జగద్గురు శృంగేరి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**-పటాన్చెరులో శివపార్వతుల కళ్యాణానికి విచ్చేయాలని వినతి**

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక:**
విజయ యాత్రలో భాగంగా హైదరాబాద్ నల్లకుంట శంకరమఠంలో గల శ్రీ శృంగేరి శంకర మఠానికి విచ్చేసిన జగద్గురు దక్షిణామ్నాయ శృంగేరి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ స్వామి వారిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఫల సమర్పణ చేసి పటాన్చెరు నియోజకవర్గ ప్రజలను ఆశీర్వదించాలని కోరారు. అతి త్వరలో



పటాన్చెరులో నిర్వహించబోయే శ్రీ శివపార్వతుల కళ్యాణం, విశేష గురువందన సభకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని స్వామివారికి విన్నవించారు. ఇందుకు సమ్మతించిన జగద్గురు పీఠాధిపతులు తప్పకుండా విచ్చేస్తామని తెలియజేశారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200 రూపాయగా దేవాలయాలు నిర్మించినట్లు స్వామి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం శంకరమఠం తరపున ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రత్యేక సన్మానం ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వామనభట్ల ప్రకాశ శర్మ, శృంగేరి పండితులు వ్యాసోజ్జల గోపీకృష్ణ శర్మ, సభాపతి చంద్రప్రకాశ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గోశాల నిర్మాణానికి భూమి పూజ చేసినబోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి







**తెలంగాణ పత్రిక బోధన్.అక్టోబర్ 25:**
కబ్జాకు గురైన ఎన్ ఎస్ఎఫ్ స్థలాలను రికవరీ చేయాలి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. బోధన్ మండలంలోని రాజీవ్ నగర్ తండాలో గోశాల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది ఇట్టి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారిచే చేయించారు. బోధనలో ఏక చక్రేశ్వర గోశాల గో సేవా అభ్యర్థన కొరకు గో సంరక్షణ అభ్యర్థన కొరకు రాజీవ్ నగర్ తండాలో గోశాల నిర్మాణానికి మరియు గో సంరక్షణార్థం కొరకు గో గ్రాసం సంబంధించి నాలుగు ఎకరాల భూమిని మరియు అదనంగా ఒక ఎకరం కేటాయించినట్లు సూచించారు అలాగే బోధన్ సంబంధించిన సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి అన్ని రకాల సహాయం ఉంటుందని మనమందరం కలిసి అండగా ఉంటామని ఎమ్మెల్యే మాట్లాడడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం విజయ పాల డైరీ పాలను వాడాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు చూపించారు ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు. నేపాల్ సింగ్ వినోద్ పట్వారిలు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కాలువతో సన్మానించడం జరిగింది. అలాగే తర్వాత తెగడపల్లి బద్దిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే సురేష్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యమని అన్నారు ఎమ్మెల్యే గారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి అంతిరెడ్డి బోధన్ పట్టణ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు పిసిసి డెలికేట్ గంగ శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి తాసిల్దార్ విట్టల్ ఏసీపీ శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు ఆయన వెంట ఉన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు 220కోట్లు వెంటనే విడుదల చేయాలి

**-విద్యారంగాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం-AIPSU**
**-విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం-AIPSU**

**తెలంగాణ పత్రిక బోధన్ అక్టోబర్. 25:**
నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణ కేంద్రం లో ఈరోజు.పి ఆర్ టి యు భవన్లో AIPSU విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా AIPSU రాష్ట్ర అధ్యక్షులు బోడ.అనిల్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫల మైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగ పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు విడుదల చెయ్యక పోవడం తొ విద్యార్థులు, విద్యార్థుల యొక్క తల్లిద ండ్రులు సైతం రోడ్డు ఎక్కే పరిస్థితికి తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 237




స్కూల్ లలో ,220 కొట్లు పెండింగ్ నిధులు మం జూరు చేయాలని అన్నారు.లేక పోతే భవిష్యత్తులో ప్రజా ప్రతి నిదుల ఇండ్ల ముట్టాడి చే యాల్సి ఉంటుందని అన్నారు. అదేవిధంగా నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నటు వంటి స్కాల ర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శిథి లావస్థలో ఉన్న సంక్షేమ హాస్టల్ లకు పక్క భవనా లు నిర్మించి, విద్యార్థులకు మెస్ ,కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, విద్యార్థినిలకు సానిటరీ నాప్కిన్స్ ప్రభుత్వమే ఉచితంగా అందిం చాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికి, విద్యా శాఖ మంత్రిని నియ మించకపోవడం సిగ్గుచేటుఅని అన్నారు. అసెంబ్లీలో విద్యారంగ సమ స్యల గురించి ఇప్పటివరకు చర్చించకపోవడం కాంగ్రె స్కు విద్యారంగం పట్ల చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర లేచి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో AIPSU జిల్లా అధ్యక్షులు సాయికుమార్, ఉపాధ్యక్షులు గోపాల్ సింగ్ ఠాగూర్, నాయకులు యశ్వంత్, సూర్య పాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలోని పిచ్చి మొక్కలను, చెత్త చెదారల తొలగింపు

**-యూవ నాయకుడు వేముల ప్రవీణ్**

**వెల్గటూర్ అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక )**
వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామంలో స్మశానవాటికలో గత రోజులుగా చెత్త చెదారం తో పాటు పిచ్చి మొక్కలు, చెట్లు పెరుగడం వలన ఊర్లో ఎవరన్నా చనిపోతే దహనసంస్కారాలకు చాలా ఇబ్బంది పడుతున్నారు. అది తెలుసుకున్న శాఖపూర్ యువ నాయకుడు వేముల ప్రవీణ్ వెంటనే స్మశానం చుట్టూ ప్రక్కల బ్లేడు ట్రాక్టర్ సహాయంతో



ముందు



తరువాత

పూర్తిగా చెత్తను, పిచ్చి మొక్కలను తొలిగించి గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేపించారు. ఇలా శుభ్రం చేసినందుకు గాను పలువురు గ్రామస్థులు అభినందించారు.

# సమన్వయం, ఏకాగ్రతతోనే సృజనాత్మకత

**-గీతం విద్యార్థులకు నృత్య వ్యక్తీకరణ, కదలికలపై ట్రిపుల్ ఐటీ ఆచార్యుడి శిక్షణ**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

హైదరాబాద్ ట్రిపుల్ ఐటీ అధ్యాపకుడు డా. జయచంద్రన్ సురేంద్రన్ మాట్లాడుతూ – "నృత్య సాధనలో సమన్వయం, ఏకాగ్రత, సృజనాత్మక ఆలోచనతో పాటు కదలికలపై విశ్లేషణాత్మక అవగాహన అవసరం" అని పేర్కొన్నారు. గీతం (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో 'కదలికల ఉద్యమం' పేరుతో రెండు



రోజుల నృత్య కార్యశాల నిర్వహించారు. కాళ్ల స్థానాలు, పాదాల కదలికల వైవిధ్యం, లయలో తార్కికత వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. నృత్య అక్షరాస్యతపై తన పరిశోధనలో భాగంగా డా. జయచంద్రన్, సాంప్రదాయ శైలుల సరిహద్దులను దాటి నృత్యాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలనే దిశగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. నృత్య కదలికల వెనుక ఉన్న గణిత, తార్కిక నమూనాలను గుర్తించడం ద్వారా సృజనాత్మకత పెరుగుతుందని ఆయన వివరించారు. విద్యార్థులు శారీరక కదలికలతో పాటు ఆలోచనాత్మక అవగాహనను కలిపిన మేధోపర కసరత్తులో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యశాలను డా. లలితా సింధూరి, పీ.బీ. వైష్ణవి సమన్వయం చేశారు. నృత్య సృష్టి, వివరణపై లోతైన అవగాహన కలిగించిన ఈ శిక్షణ విద్యార్థుల్లో స్వతంత్ర అభినయానికి ప్రేరణగా నిలిచింది.

# పోలీసులది ఒకటే కుటుంబం

**-నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 25, తెలంగాణ పత్రిక :

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరి0చుకొని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో" సైకిల్ బైక్ ర్యాలీ నిర్వహించారు.. నిజామాబాద్ పూలాంగ్ చౌరస్తా వద్ద నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఈ ర్యాలీని ప్రారంభించారు. పూలాంగ్ చౌరస్తా నుండి ప్రారంభమై దేవి రోడ్డు చౌరస్తా- కోర్టు చౌరస్తా – గ్లామర్ హెూటల్ చౌరస్తా – చెన్నైయ్ షాపింగ్ మాల్ చౌరస్తా- ఆర్.టి.సి బస్టాండ్ – ప్రభుత్వ హాస్పటల్- దేవిరోడ్డు చౌరస్తా -గాంధీ చౌక్ చౌరస్తా – నెహ్రూ పార్కు చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ ఎందరో పోలీస్ సిబ్బంది ప్రగతి అంతర్గత భద్రత కాపాడటానికి నక్సలైట్లు, మతపరమైన విభజన శక్తులు, ఇతర సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోంటూ నేరాల అరికట్టడం, మాదక ద్రవ్యాల అణచివేయడానికి, మహిళ భద్రతకు తమ ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. వీరి త్యాగాల వల్లనే ఈ రోజు దేశం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా నిజామాబాద్ కమిషనరేటు లో ప్రజల కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ఈ నేల చెరగని ముద్ర వేసిందని అన్నారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని, ఎక్కడ ఎలాంటి సంఘటన చోటు చేసుకున్న, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని




కోరారు. ఈ మేరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా పోలీసు కుటుంబాలను పరమర్శించినట్లు తెలిపారు. మన పోలీసులు ఒకటే కుటుంబం వారు వేసుకున్న యూనిఫాం అందరికీ గర్వకారణమని వారి త్యాగాల వల్ల నేడు మనం గర్వంగా బతుకుతున్నామని కొనియాడారు. ఈ దేశం కోసం న్యాయం కోసం ఎప్పటికీ తలవంచకుండా. పక్షపాతం లేకుండా, సేవ చేయడానికి మన హృదయలతో ప్రమాణం చేద్దామని పేర్కొన్నారు. అదే విధంగా ఈ నెల 29 న రక్తదాన శిబిరం ఏర్పాటుచేస్తామని, ఇందులో ప్రతీ ఒక్కరు పాల్గొన్నాలని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్ ) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ ) రామ్ చందర్ రావ్, నిజామాబాద్, ట్రాఫిక్ ఎ.సి.పిలు రాజా వెంకట్ రెడ్డి, మస్తాన్ అలీ, సి.ఐలు, రిజర్వు ఇన్స్ పెక్టర్లు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఆర్మూడ్ రిజర్వు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది . ఎన్.సి.పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వేలాది మందికి నాణ్యమైన ఆహారం అందిస్తున్న అక్షయపాత్ర కృషి ప్రశంసనీయం







**– మంత్రి దామోదర్ రాజనర్సింహ**

సంగారెడ్డి అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిసంగారెడ్డి జిల్లా కంది మండలం లో హరే కృష్ణ మూవ్మెంట్ అద్వర్యం లో ఎంతో ప్రతిష్ఠాకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ నిర్మాణం లో భాగంగా నిర్వహించిన మహా నరసింహా హెూమము , గర్భాలయ యంత్ర స్థాపన పూజ కార్యక్రమము లో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ... ఎంతో ప్రతిష్ఠాకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ లో శ్రీ శ్రీ రాధా కృష్ణ విగ్రహాలను ప్రతిష్టించి సనాతన ధర్మ మహెూన్నత సంస్కృతిక వారసత్వాన్ని , విలువలను ప్రాచుర్యం లోకి తేవటానికి అద్భుత అధ్యాత్మిక సంస్కృత కేంద్రంగా నిలుస్తుందని మంత్రి వెల్లడించారు . ఈ సందర్భంగా అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆద్వర్యం లో 3 కొత్త ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ వాహనాలను జెండా ఊపి మంత్రి దామోదర్ రాజనర్సింహా , టీజీ ఐఐసి ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి గారితో కలసి ప్రారంభించారు . అనంతరం అక్షయ పాత్ర ఫౌండేషన్ నిర్వహిస్తున్న అతిపెద్ద కిచెన్ ను పరిశీలించారు . ఆధునిక వంట గదులను , స్నాక్స్ ,ఆటోమేటిక్ కూరగాయల వాషింగ్ , కటింగ్ మెషిన్ లను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన యువ భారత్ శక్తి ఫౌండేషన్

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

వేంసూరు మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన జుంజునూరి వెంకటేశ్వరరావు ఇటీవల కరెంటు షాక్ కారణంగా తీవ్ర గాయాలతో హైదరాబాదులోని సోమాజిగూడ యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు ఆర్థిక ఇబ్బందుల్లో చికిత్స కొనసాగించలేకపోతున్న విషయం తెలుసుకున్న యువ భారత్ శక్తి ఫౌండేషన్ సభ్యులు దాతల సహకారంతో రూ.1,00,000/- ఆర్థిక సహాయం అందించారు ఈ మొత్తాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే



గౌరవ జారె ఆదినారాయణ స్వయంగా తమ చేతుల మీదుగా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఒకరికి ఒకరు అండగా నిలబడే భావన మనందరిలో పెరగాలన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు ప్రేరణ కావాలన్నారు ఆపదలో ఉన్న జుంజునూరి వెంకటేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన దాతలకు మరియు ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపిన యువ భారత్ శక్తి ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో యువ భారత్ శక్తి ఫౌండేషన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను వేగవంతం చేయాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సూచన

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జిహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ విభాగం డీఈ కృష్ణవేణి, ఈఈ సురేష్ కుమార్, ఏఈ శివకుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ శ్రీనివాస్, హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్బీ ఏఈ అరుణ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఎంజీ రోడ్డు %-% మున్నూరు కాపు



ఫంక్షన్ హాల్ నుండి నేషనల్ హైవే వరకు రూ.1.40 కోట్ల అంచనా వ్యయంతో జరుగుతున్న కొత్త సీసీ రోడ్డు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పనుల కారణంగా నూతన మార్కెట్ రోడ్, ఇంద్రేశం రోడ్లలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని గమనించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే రానున్న ఛత్ పూజ వేడుకల నేపథ్యంలో పటాన్చెరులోని శాంతినగర్, శ్రీరామ్ నగర్, బాలాజీ నగర్, ఆల్విన్ కాలనీ, బండ్లగూడ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఛత్ ఘాట్ల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. పూజల సమయంలో జిహెచ్ఎంసి సిబ్బంది పూర్తిస్థాయిలో విధుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## భవిష్యత్తు భారత కమ్యూనిస్టు పార్టీదే : యు.శివప్రసాద్

కూకట్పల్లి అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీపీఐ కార్యదర్శిగా ఎన్నికైన గుజ్జుల ఈశ్వరయ్యను విజయవాడలోని పార్టీ కార్యాలయంలో శనివారం కేపీహెచ్బీ కాలనీకి చెందిన కూకట్పల్లి సీపీఐ పార్టీ ఇంచార్జ్ యు.శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ, రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో పార్టీకి చెందిన కనీసం ఐదు మంది ఎమ్మెల్యేలను గెలిపించేలా బాధ్యత




తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర రాజకీయాల్లో భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీలు క్రియాశీలకంగా మారతాయని, సీపీఐ పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేసేది సిపిఐ పార్టేనని ఈ సందర్భంగా శివప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## తొగర్రాయి శ్రీ సంతాన నాగేంద్ర స్వామి ఆలయంలో పూజలతో భక్తుల సందడి.

**-శివాలయం అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మ**



కోదాడ : అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక)

కార్తిక చతుర్థి రోజున పుట్టల వద్ద దైవాంజలులు శనివారం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయంలో నాగుల చవితి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మ మాట్లాడుతూ. గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సంతాన నాగేంద్ర స్వామిని దర్శించుకోవటానికి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం శు భదాయకమన్నారు. ఎంతో విశిష్టత కలిగిన శ్రీ సంతాన నాగేంద్ర స్వామి వారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ శివాలయం అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మ, నందుల లక్ష్మీ నరసింహ శాస్త్రి, విష్ణువర్ధన చారి మరియు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో కొనసాగుతున్న పోలీస్ అమరవీరుల వారోత్సవాలు...

**-విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి...**




తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 25

కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో అమరవీరుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సిఐ నాగార్జున కల్వకుర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో ప్రతిరోజు జరిగే సేవల గురించి, పోలీసుల విధుల గురించి, సీసీటీవీ,100 డయల్, ఉమెన్ సేఫ్టీ, చట్టాలపై అవగాహన, పోలీస్ వైర్లెస్ కమ్యూనికేషన్, షి టీమ్స్ గురించి అవగాహన కల్పించడంతోపాటు,పోలీస్ స్టేషన్ లో జరిగే రోజువారి పోలీస్ విధుల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎస్సైలు మాధవరెడ్డి, రాజశేఖర్, ఏఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య మరియు పోలీస్ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు, 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు,



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

**-మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి**
**-పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి**



**శివంపేట/తెలంగాణ పత్రిక25:**
శివంపేట మండలంలోని కొంతన్ పల్లి, ఉసిరిక పల్లి, రత్నాపూర్, సీతారాం తండా, అల్లిపూర్ మరియు పిల్లుట్ల, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి గారు మరియు శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభోత్సవం చేయడం తదితరులు పాల్గొన్నారు జరిగింది ఈ కార్యక్రమంలో పాక్స్ సీఈఓ మధు యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మామిడి నవీన్ గుప్తా, పాక్స్ డైరెక్టర్ అంజిరెడ్డి, పెంట గౌడ్, ఏవో వందన, నాయకులు, పెద్ద ఎత్తున రైతులు వివిధ గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చాలు.....



**రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక.**
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మండల రెవెన్యూ కార్యాలయం ముందున్న రోడ్డంతా చినుకు పడితే వరద పారి బురదమయం అయిపోయి అటువైపుగా వెళ్లే పాదాచారులు వరదలో నుండి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. వర్షపు నీటిని డ్రైనేజీకి మళ్లించినట్లయితే నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు ఇబ్బంది ఉండదని స్థానికులు తెలిపారు. మండల వనరుల కేంద్ర కార్యాలయము నుండి రెవెన్యూ కార్యాలయం వరకు ముందు ఉన్న రోడ్డు నీటితో నిండిపోవడంతో అటువైపుగా వెళ్లే పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే అధికారులు స్పందించి నీరు నిల్వ కాకుండా వర్షపు నీటిని తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్ లో కమల దళానిదే విజయం

## అల్లూరి రామరాజు



**కూకట్‌పల్లి అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కమల దళానిదే విజయమని బీజేపీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు అన్నారు. ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి ఎల్.దీపక్ రెడ్డికి మద్దతుగా ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని శాస్త్రినగర్, బూత్ నెంబర్ 371 తదితర ప్రాంతాల్లో రాష్ట్ర నాయకులు వీరమల్ల కేశవరావు, జిల్లా కార్యదర్శి మనిభూషన్ చారి, రామ్ రెడ్డి తదితరులతో కలసి శనివారం రామరాజు ఇంటింటికి వెళ్లి పార్టీ కరపత్రాలను అందజేసి బీజేపీ అభ్యర్థికి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అనంతరం అల్లూరి రామరాజు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీని నియోజకవర్గం ప్రజలు బాగా ఆదరిస్తున్నారని చెప్పారు. పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డి మంచి మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో బీజేపీ అనుకూల పవనాలు బలంగా వీస్తున్నాయని చెప్పారు. వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను అన్నివిధాలా మోసగించి దగా చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఉపఎన్నికలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన బీజేపీ నాయకులు, భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికలకు హక్కులు, చట్టాలపై అవగాహన పోలీసుల ప్రత్యేక కార్యక్రమాలు

**(తెలంగాణ పత్రిక అక్టోబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**
బాలికలు తమ హక్కులు, చట్టాలు, రక్షణ పద్ధతులపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొంది ంచుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్ ఆదేశాల మేరకు, జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైరా ఎస్సై రామారావు నేతృత్వంలో వైరా మండలం ముసలిమడుగులోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో, మధిర ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో మధిరలోని బిసి బాలికల హాస్టల్‌లో, కారేపల్లి ఎస్సై గోపి కారేపల్లి మండలంలోని టీఎస్ మోడల్ స్కూల్‌లో, రూరల్ పోలీస్ అధికారులు తమ పరిధిలోని కెజిబివి పాఠశాలలో, అలాగే చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలోని రెసిడెన్షియల్






స్కూల్‌లో విద్యార్థినులతో చట్టాలపై అవగాహన సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో బాల్యవివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టం, మరియు సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై విద్యార్థినులకు విపులంగా వివరించారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ "బాలికలు చైతన్యవంతులై ఉంటేనే లైంగిక వేధింపుల నుంచి రక్షణ పొందగలరు. ఎవరి ప్రవర్తన అసభ్యకరంగా ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలి, చట్టం తమకు రక్షణగా ఉంటుంది" అని సూచించారు. అలాగే విద్యార్థినులు తమ భద్రత కోసం డయల్ 100, షీ టీమ్స్, సైబర్ హెల్ప్‌లైన్ 1930 వంటి సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## తెలుగు మాతృశ్రీ సేవా అవార్డుకు జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ ఎంపిక

**-సంచలనాత్మక కథనాలకు కేరాఫ్...**
**-వెల్లువెత్తుతున్న అభినందనలు...**
**(తెలంగాణ పత్రిక అక్టోబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**
ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ జాతీయ కవి సమ్మేళనం తెలుగు మాతృశ్రీ సేవా అవార్డుకి ఎంపికయ్యారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు.



ఈవిధంగా సమాజానికి సేవచేస్తూ, సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి ఈ నెల అక్టోబర్ 26 ఆదివారం రోజున ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయం బస్ డిపో రోడ్డులో జరిగే జాతీయ కవి సమ్మేళనం కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యు.వి.రత్నం, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆయనకు ప్రధానం చేస్తున్నారు.

## కార్తీక సోమవారం భక్తులకు ఉసిరికాయ భోజనం మహా ప్రసాదం

**-ప్రతి సోమవారం 2500 మంది భక్తులకు అన్న ప్రసాదం వితరణ.**
**హుజురాబాద్ అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక)**
జమ్మికుంట అత్యంత పవిత్రంగా భావించే కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా, సోమవారం రోజు శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో (బొమ్మల గుడి) అన్నపూర్ణ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో కార్తీక మాసం పొడవునా ప్రతి సోమవారం భక్తులకు ప్రత్యేకంగా సాయంత్రం చుక్కలు చూసినాక 'కార్తీక ఉసిరిక భోజనాలు' అందించే కార్యక్రమం ఘనంగా ప్రారంభం కావడం జరుగుతుంది. ఈ సందర్భంగా వేద పండితులు వేణు అయ్యగార్లచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా అన్నపూర్ణ సేవా సంస్థ వారు ఒక ప్రకటన ద్వారా.."కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద



భోజనం చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక బలం లభిస్తుంది. ఈ నెల రోజుల పాటు ప్రతి




సోమవారం ఉసిరికాయ భోజనాలను భక్తులకు ఉచితంగా అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని" అని అన్నపూర్ణ సేవా సంస్థ వారు తెలిపారు.

## లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం నిజాంపేట్ బీజేపీ శ్రేణుల ప్రచారం

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25:**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం కోసం నిజాంపేట బీజేపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ పరిధిలోని వివిధ కాలనీల్లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుసుకొని పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని



కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట బీజేపీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, బిల్డర్స్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గుప్తా, సెక్రటరీ సతీష్ కృష్ణ, ఐటీ సెల్ కన్వీనర్ కిషన్, సర్వీస్ సెల్ కన్వీనర్ ఈశ్వరరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ రాష్ట్ర మహాసభలకు విరాళాలు ఇవ్వండి

**-సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ .**
**శివంపేట/తెలంగాణ పత్రిక 25**
శివ్వంపేట మండలంలోని శభాష్ పల్లి గ్రామంలో ఇంటింటికి సీఐటీయూ. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు జయప్రదం చేయడం కోసం కార్మికులు, ప్రజలు విరాళాలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్ పిలుపునిచ్చారు. మెదక్ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 7,8,9 మహాసభలు నిర్వహిస్తున్నామని, మహాసభలా నిర్వహణ కోసం శనివారం శివ్వంపేట మండలం శభాష్ పల్లి గ్రామంలో ఇంటింటికి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం



కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సీఐటీయూ అన్నారు. తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు మెదక్ జిల్లాలో తొలి సారిగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో సంఘటిత, అసంగటిత రంగ కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. స్కీమ్ వర్కర్లతో ప్రభుత్వాలు వెట్టిచకిరి చేయిస్తున్నాయని అన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికుల శ్రమను యాజమాన్యలు దోచుకుంటున్నాయని అన్నారు. ఆటో, హామాలి, భవన నిర్మాణ కార్మికులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. ఈ మహాసభలలో కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు, ప్రజలు విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తూప్రాన్ డివిజన్ కార్యదర్శి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అహ్మద్ బి.ఎడ్ కళాశాలలో ఘనంగా స్వాగత కార్యక్రమం

**భిక్నూర్,25(తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**
బిక్నూర్ మండల కేంద్రంలోని అహమ్మద్ బి.ఎడ్ కళాశాలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఛాత్రోపాధ్యాయులు ప్రథమ సంవత్సర ఛాత్రో ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నృత్య ప్రదర్శనలు,మిమిక్రీ,పాటలు, మరియు జోక్స్ మొదలైన పలు ఆనంద కార్యక్రమాలను



ప్రదర్శించడం జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ యం. డి హనీఫ్ పాషా మాట్లాడుతూ ప్రతి ఛాత్రోపాధ్యాయురాళ్లకు సహ పాఠ్య కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆసం కల్పన, అర్చన, సంధ్య, ఛాత్రోపాధ్యాయులుమరియు బోధనేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# శ్రీ నాగులమ్మ ఆలయం లో నాగుల చవితి శోభ

-భక్తి శ్రద్ధలతో నాగులమ్మ పుట్ట కు పాలు పోసి పూజలు చేసిన మహిళలు

-చుట్టుపక్కల గ్రామల నుండి పెద్ద సంఖ్యలో ఆలయానికి పోటెత్తిన భక్తులు

మంగపేట,అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక)

మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధి లో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామం లో వెలిసిన శ్రీ నాగులమ్మ ఆలయం లో శనివారం నాగులచవితి వేడుకలు ఘనం గా జరిగాయి.నాగుల చవితి పండగ ను పురస్కరించుకుని భక్తులు తెల్లవారుజామునుండే ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంగణం లో ఉన్న శ్రీ నాగులమ్మ పుట్టకు



,కంకనాగుల పుట్టకు ప్రత్యేక పూజలు చేసి పాలు,పండ్లు, గ్రుడ్లు,రకరకాల పిండి వంటల నైవేద్యం గా సమర్పించారు.అనంతరం శ్రీ నాగులమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# ఫ్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

-పాక్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి..

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 25 ( తెలంగాణ పత్రిక)

వీణవంక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గంగారం,ఎల్బాక, మామిడాలపల్లి, బొంతుపల్లి, గన్ముకుల, కోర్కల్, రెడ్డిపెల్లి, బేతిగల్ గ్రామాలలో ఫ్యాక్స్ చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ... రైతు సోదరులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ మద్దతు క్వింటాలుకు ధర ఏ గ్రేడ్ కు రూ 2389, బి గ్రేడ్ కు రూ 2369 లను చెల్లిస్తుందని, సన్న రకాలకు 500 రూపాయల బోనస్ కూడా



లభిస్తుందని, ప్రాథమిక సహకార సంఘం రైతు సోదరుల సహకారంతో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, సొసైటీ తరఫున రైతులకు ఇబ్బంది కలగకుండా వర్షాభావ పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని, వరి ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేయాలని సెంటర్ నిర్వాహకులు అప్రమత్తంగా ఉంటూ, రైతులకు సహాయకారిగా



మెలగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్లు రాంపల్లి రాములు, మధుసూదన్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ సతీష్ గౌడ్, శామ్సంన్,ఫ్యాక్స్ సీఈవో ప్రకాష్ రెడ్డి, ఎల్బాక మాజీ ఉపసర్పంచ్ ఊట్ల దేవయ్య,సిఐటియు జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఇంటి కళ నెరవేర్చిన ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి

కామారెడ్డి,అక్టోబర్ 25 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామానికి చెందిన కమ్మరి లక్ష్మి , కమ్మరి రాజేశ్వరి వికలాంగురాలైన వారికి అండగా ప్రముఖ వ్యాపార వేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి తన సొంత డబ్బులతో గృహాన్ని నిర్మించి వారి చేతుల మీదుగా శనివారం రోజున ఓపెనింగ్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. వారికి ఆసరాగా నిలబడి పేదింటి ఇంటి నిర్మాణం చేపట్టి కట్టించి వారి చేతుల మీదుగా ప్రారం భోత్స వం చేసినందుకు గ్రామస్తులు కుటుంబ సభ్యు లు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. పి ఏ సి ఎస్



వ్యవసాయ కమిటీ చైర్మన్ పన్యాల నాగ రాజు రెడ్డి ఇంటికి వెళ్లి తమ కుమారుడు వివాహానికి అందరూ హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ పన్యల నాగరాజు రెడ్డి, తాటిపల్లి శ్రీకాంత్,అబ్రబోయిన స్వామి, సీతారాం మధు, ఇంద్రసేనారెడ్డి రవీందర్ రెడ్డి, గాజులపల్లి శేఖర్ బాపురెడ్డి రాజు సంజీవరెడ్డి పిన్నం నాగేంద్ర వర్మ,పున్న లక్ష్మణ్, సిద్ధారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతి తోట గోవిందమ్మ

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్ సారధినగర్, తారకరామా ఆటోనగర్, గణేష్ నగర్ ప్రాంతాల పలు అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు శనివారం కార్పొరేషన్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోట గోవిందమ్మ మాట్లాడుతూ "డివిజన్ పరిధిలో బైపాస్ రోడ్డు విస్తరణ, తారకరామా ఆటోనగర్ ఆధునీకరణ, గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్,




జిమ్, పార్క్ ఏర్పాటు, దానవాయిగూడెం పార్క్‌ను పునరుద్ధరించడం, గణేష్ నగర్ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, రోడ్డు విస్తరణ వంటి అభివృద్ధి పనులు అవసరమని ప్రజలు పదేపదే కోరుతున్నారు" అని తెలిపారు.ఇప్పటికే ఈ అంశాలపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మెమోరాండం సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని ఆమె పేర్కొన్నారు. ప్రజల అవసరాల దృష్ట్యా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట రామారావు, వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, లింగారెడ్డి, నిరంజన్, రవీందర్, మహేష్, రమణ, తోకల ప్రభాకర్, సత్యం, నవీన్, నరసింహారావు, వెంకన్న, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విధి కుక్కల దాడులపై అధికారులకు వినతి పత్రం

రాయికల్ అక్టోబర్ 25(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కుక్కలా దాడులపై చర్యల కోరుతు వివిధ ప్రజా సంఘల నాయకులు పురపాలక సంఘం అధికారులు ,మరియు రాయికల్ పశు సంవర్ధక శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు . విధి కుక్కల పునరుత్పత్తి నివారణకు విజ్ఞప్తి జంతు జనన నిర్మూలన చట్టం 2001 చట్టం అనుసరించి విధి కుక్కల నివారణ కు చర్యలు చేపట్టాలని విధి కుక్కల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోవడంతో పాటు ప్రజల పై కుక్కలు దాడులు చేస్తున్నాయి. అనేక సార్లు వీటి దాడులలో చిన్నారులు సైతం బలవుతున్నారు. తరుచుగా పలు కాలనిలో వీధికుక్కలు దాడుల ద్వార



రోజు రోజు కు బాధితులు పెరుగుతున్నారు. ఇట్టి సమస్య పై అనేక సార్లు అధికారులకు విన్నపించిన స్పందన లేక పోవడం దారుణం. జంతువు వాధ నిషేధం అన్నప్పుడు వాటి ద్వార ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆసుపత్రి పాలవుతున్నా. మనుషుల మానవ హక్కుల రక్షణ కు ఇవి ఆటకంగా మారాయి.



దీనిపై వెంటానే స్పందించి వీధికుక్కలు నివారణ కు పునరుత్పత్తి కాకుండ నివారించవలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కుర్మ మల్లారెడ్డి, సామల సతీష్, బొద్దుల శివ కుమార్, గొనె మహేష్ ,మాచర్ల మారుతి,చందా రమేష్ ,సింగని వరుణ్ చింతకుంట సాయికుమార్ ,వీరబత్తిని శ్రీధర్ , బూర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

మామడ మండల్ రిపోర్టర్ అక్టోబర్ 25( తెలంగాణ పత్రిక):

నిర్మల్ జిల్లా మామడ మండలం లోని బండల్ ఖానాపూర్ గ్రామానికి చెందిన పంబ ముత్యం స్వప్న గార్ల రెండవ కుమార్తె అయిన అక్షయ తన తల్లి తండ్రి చిన్నప్పటి నుండి వ్యవసాయం చేస్తూ కష్టాన్ని చూసి గవర్నమెంట్ స్కూల్లో చదివి రైతు కుటుంబానికి చెందిన అక్షయ ఇటీవలే విడుదలైన ఎంబిబిఎస్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ మహబూబాబాద్ లో సీటు సాధించింది అదేవిధంగా ఈ గ్రామంలో మొట్ట మొదటి సారిగా ఎంబిబిఎస్ సీటు సాధించిన అక్షయ ను గ్రామస్తులు సంతోషం తో ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినికి గ్రామ అంబేద్కర్ యూత్ సభ్యులు విడిసి పెద్దలు శనివారం రోజున అక్షయ కు తన తల్లి తండ్రి కి సాల్వతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుమలేష్ ముత్యం శ్రీను ముత్యం సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండలో పెన్షన్లు పంపిణీ పరిశీలించిన మాజీ జెడ్పిటిసి



కామారెడ్డి, అక్టోబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని దుబ్బ బంగ్లాలో శనివారం పెన్షన్ పంపిణీ ప్రక్రియను మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ పరిశీలించారు. ఏడుగురు సిబ్బందితో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. దోమకొండలో 3258 పింఛన్లు వివిధ గ్రామాలలో 7245 మండలం మొత్తం కలిపి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పోస్ట్ మాస్తార్ సురేష్ కు, గడి కోట సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెన్షన్ ప్రక్రియను కొనసాగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలి




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25:

కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాల నిర్లక్ష్యం పై సిపిఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సుచిత్ర ఆర్‌టిఏ కార్యాలయంలో ఉమా మహేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. అనంతరం సుచిత్రలో గల ఆర్‌టిఏ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో రవాణా అధికారి రఘునందన్ గౌడ్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కర్నూలు ఘటన ఎంతో బాధాకరమని, ఆ ప్రమాదానికి ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాల నిర్లక్ష్యమే కారణమని పేర్కొన్నారు. అధికారులు ఇలాంటి ట్రావెల్స్ పై నిరంతరం తనిఖీలు నిర్వహించి, నకిలీ రిజిస్ట్రేషన్, నకిలీ లైసెన్స్ కలిగిన డ్రైవర్లపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఇతర రాష్ట్రాల అనుమతులతో స్థానికంగా నడిచే ట్రావెల్స్ బస్సులపై కూడా నిఘా ఉంచాలని సూచించారు. రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ పై నిఘా కొనసాగించి, అవకతవకలు లేకుండా కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్, నాయకులు కిష్టయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

# 100 కోట్లు విలువ చేసే స్థలంలో పేదల కోసం ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం గొప్ప విషయం.

-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక:

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని గండిపేట మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ శనివారం నాడు శంకుస్థాపనలు చేశారు. మంచిరేవులలో నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ సభలో పాల్గొని సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 కోట్లు విలువ చేసే స్థలంలో పేదల కోసం ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఇతర నియోజకవర్గాల కన్నా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందినదని ఎటువంటి సమస్యలు లేకుండా అధికారులందరూ కూడ సహకరించి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంకా జరగాల్సిన కొన్ని పనులు ఉన్నాయని అధికారులు సహకరించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నటుడు ప్రకాష్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలసిన రమేష్

కూకట్‌పల్లి అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక)



విలక్షణమైన పాత్రలతో నటుడు ప్రకాష్ రాజ్ అభిమానులను అలరిస్తునారని భాగ్ అమీర్ కు చెందిన సోషల్ మీడియా వారియర్ రమేష్ అన్నారు. నటుడు ప్రకాష్ రాజ్ ను నగరంలో మర్యాదపూర్వకంగా కలసిన అనంతరం రమేష్ మాట్లాడుతూ, ప్రకాష్ రాజ్ అద్భుతమైన తన నటనతో పాత్రలకు ప్రాణం పోస్తూ విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. ఎన్నోఏళ్లుగా బహుభాషాల్లో అభిమానులను అలరిస్తున్నారని కితాబిచ్చారు. కళామతల్లి ఆశీస్సులతో ప్రకాష్ రాజ్ మరిన్ని విభిన్న పాత్రలతో బహుభాషాల్లో అభిమానులను అలరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## దాసరి ప్రశాంత్ జన్మదిన వేడుకలు



ఓదెల.అక్టోబర్ 25

దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి . తనయుడు దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దాసరి ప్రశాంత్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,మాజీ సర్పంచ్ గుండేటి మధుయాదవ్, బినవేణి పర్శరాములు,యువ నాయకులు గడ్డం అజయ్, పిట్టల అరుణ్,గడ్డం శ్యామ్,పూసల సుమన్,గుండేటి అరవింద్,అంబాల కుమార్, సూత్రాల శ్రావణ్,చెరుకు సాగర్,గ్యారవేణి మహేష్, మెరుగు మణికంఠ,పూసల శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బ్లాక్ స్థాయి క్రీడ పోటీలు



తెలంగాణ పత్రిక సెప్టెంబర్25 ధర్మారం

కేంద్ర యూత్ మరియు క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ మై భారత్ మరియు యువ తరంగ్ యూత్ ఆధ్వర్యంలో ధర్మారం మండలం నంది మేడారం బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్ రావు, మండల వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజుకుమార్, యువ తరంగ్ యూత్ అధ్యక్షుడు బండవరం సుమన్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. వాలీబాల్ లో కమ్మరి ఖాన్ పేట, కబడ్డిలో బంజేరుపల్లి జట్లు విజేతలు గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆర్గనైజర్ రేషవేణి మహేష్, యువ తరంగ్ యూత్ ప్రతినిధులు బొమ్మగాని సతీష్, జుర్రు సతీష్, గుమ్ముల సతీష్ పాల్గొన్నారు.



## తెలంగాణ రజక వృతి దారుల సంఘం రజకుల హక్కులపై నిరంతరం పోరాటం చేసే సంఘం

-టి.ఆర్.వి.ఎస్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య

పాలకుర్తి/తొర్రూర్,(తెలంగాణ పత్రిక) ప్రతినిధి

రజకుల హక్కులపై నిరంతరం పోరాటం చేసే సంఘం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం (టి ఆర్ వి ఎస్) ఏర్పడి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం స్థానిక గెస్ట్ హౌస్ లో కేక్ కటింగ్ ఏర్పాటునూ టిఆర్విఎస్ పట్టణ అధ్యక్షుడు చింతల మధు, మండల అధ్యక్షులు నిమ్మల సోమయ్య అధ్యక్షతన ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య మండల నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది.



అనంతరం సారయ్య మాట్లాడుతూ, టి ఆర్ వి ఎస్ అనేది రజకుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి రజకుల హక్కుల సాధనలో ముందుండి పోరాడుతుందని, రాష్ట్రంలో నలుమూలలో రజకులపై జరిగే దాడులు, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మొదలైన సమస్యలను నివారించడంలో ముందుండి పోరాడే సంఘం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ రజక వృత్తిదారుల సంఘమే అని అన్నారు.అంతేకాకుండా 50 ఏళ్లు పైబడిన రజక వృత్తిదారులకు పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని, రజక వృత్తిదారుల యొక్క ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ బిల్లుల బకాయిలను విడుదల చేయాలని మరియు రజకులకు ప్రత్యేక రక్షణ హక్కు చట్టాన్ని తీసుకురావడం మొదలైన సమస్యలపై తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం తొర్రూర్ మండలం కార్యదర్శి పొడకండి శేఖర్, పట్టణ కార్యదర్శి చింతల రాజు, నాయకులు మచ్చ యాకయ్య, లొంక శ్రీకాంత్, మడిపెద్ది కార్తీక్, సట్ల చంటి, పైండ్ల వినయ్, పైండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 30 న రాష్ట్ర వ్యాప్త ఇంజనీరింగ్, ప్రొఫెషనల్, డిగ్రీ, పీజీ,విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయండి

-పేద విద్యార్థుల జీవితాలతో చేలగటమాడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 25

ఈనెల 30వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఇంజనీరింగ్, ప్రొఫెషనల్, డిగ్రీ, పీజీ, విద్య సంస్థలు యూనివర్సిటీలు బంద్ ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నారు గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి



డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను ఫీజు రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీలు బందుకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు ఈ బందులో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు

# ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తత తప్పనిసరి

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

-పలు మోసపూరితమైన ఏపీకె ఫైల్స్ వాట్సాప్ నందు చక్కర్లు.

-సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే 1930 కి సంప్రదించాలి.

-ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది .

-ప్రజలకు అప్రమత్తత నే ప్రధాన అస్త్రం.

-నకిలీ అప్లికేషన్ల ద్వారా డాటా చోరీ, సైబర్ క్రైమ్ జరిగే ఆస్కారం.

-సైబర్ క్రైమ్ నందు వీఐపీల ఫేక్ ప్రొఫైల్స్ తో మోసం, జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రెండ్ చలామణిలో ఉన్న నేరాలు.

-ఈవారం 29 ఫిర్యాదుల స్వీకరణ.

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 25:-

ఆధునిక భారతదేశంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన వేల దానితోపాటు ప్రజలను మోసగించే సైబర్ నేరాలు ఎన్నో రకాలుగా జరుగుతూ ప్రజల ఆర్థిక నష్టాలకు కారణమవుతున్న సందర్భంగా ప్రజలకు అప్రమత్తతో వ్యవహరించడం తప్పనిసరిగా ఉంటుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఐపిఎస్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అవగాహనతో అప్రమత్తలతో వ్యవహరించాలని తెలియజేశారు. గతవారం జిల్లా పోలీసు సైబర్ కార్యాలయానికి 29 ఫిర్యాదులు అందాయని అందులో ముఖ్యంగా కలిసి వ్యాపారం చేద్దామని, మహిళతో స్నేహం చేస్తూ, అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయంటూ మోసం చేయడం, సోషల్ మీడియా నందు ఆఫర్ల పేరుతో తక్కువ రేటుకి దుస్తులు అందజేస్తామని మోసం జరుగుతుందని, వాటిపట్ల అప్రమత్తతో వ్యవహరించాలని వాటిని నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరాలు జరిగిన ఎడల వెంటనే 1930 కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదులను



నమోదు చేయాలని సూచించారు. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే గ్రహించి గంటలోపు ఫిర్యాదు చేసిన యెడల జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించిన వారి అకౌంట్లో డబ్బులను ఆపి ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతివారం జిల్లా సైబర్ క్రైమ్ బృందం చే గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల పై చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ వారియర్ను ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువతను నిరుద్యోగ అవకాశాల పేరుతో సైబర్ క్రైమ్ బాధితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశ చూపి వారి ద్వారా డబ్బులను లూటీ చేయడం జరుగుతుందని దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా నందు నకిలీ అప్లికేషన్లు ఏపీకె ఫైల్స్ వాట్సాప్ గ్రూపుల నందు తిరుగుతున్న సందర్భంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో ఆర్టిఏ ఈ చలాన్ పేరుతో, వివిధ పేర్లతో ఏపీకె ఫైల్ తిరుగుతున్న సందర్భంలో జిల్లా ప్రజలందరికీ అవగాహన కలిగి ఉండాలని వివరాలను వెల్లడించారు. ఏపీకే ఫైల్స్ ద్వారా డాటా చోరీ, సైబర్ క్రైమ్ జరిగే అవకాశాలు ఉన్నంత వాటిని ఇన్స్టాల్ చేయకుండా ఉండాలని సూచించారు.

**జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు.**

-ఆదిలాబాద్ ఒకటో పట్టణానికి చెందిన వ్యక్తి, హైదరాబాద్ చెందిన మహిళతో వ్యాపారం చేస్తుందని నమ్మి, ప్రమాదంలో ఉన్నానని మహిళ తెలపగా 1, 23,000 రూపాయలను పంపగా మహిళ మోసం చేయడం జరిగింది.

-ఆదిలాబాద్ ఒకటో పట్టణానికి చెందిన వ్యక్తితో మీకు పార్సల్ వచ్చింది, చిరునామా తప్పుగా ఉంది, మీకు పంపించబడిన లింకు ద్వారా పది రూపాయలు పంపాలని తెలిపి క్రెడిట్ కార్డు ద్వారా 46 వేల రూపాయలను తిరస్కరించడం జరిగింది.

- నేరేడుగొండ మండలానికి చెందిన వ్యక్తికి అమెరికాలో ఉద్యోగం ఇప్పిస్తానని ఒక వ్యక్తి నమ్మబలికి హైదరాబాద్ కి వచ్చినప్పుడు కలుస్తానని ముంబై విమానాశ్రయంలో చిక్కుకున్నానని నమ్మబలికి 55000 అడగగా బాధితుడు 20వేలను పంపి తిరిగి సంప్రదించాలని చూడగా మోసపోయాడని గ్రహించి సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.

-జైనథ్ మండలానికి చెందిన వ్యక్తి వద్ద ఫేస్బుక్ నందు స్టాక్ మార్కెట్ నందు ఇన్వెస్ట్ చేయాలని తాను చెప్పిన అప్లికేషన్ ద్వారా స్టాక్స్ ను ఖరీదు చేయాలని చూడగా మూడు లక్షల అరవై వేల రూపాయలను అప్లికేషన్లు వేయగా తిరిగి డబ్బులను తీసుకోవడానికి వీలుకాలేదని గ్రహించి సైబర్ క్రైమ్ సంప్రదించడం జరిగింది.

-ఆన్లైన్ నందు కస్టమర్ కేర్ అని నమ్మబలికి వైద్యులను సంప్రదించాలని నమ్మబలికి ఇద్దరు బాధితులు క్రెడిట్ కార్డు ద్వారా దాదాపు లక్ష 25 వేల రూపాయలను మోసపోవడం జరిగింది.

-జిల్లా లో ప్రముఖుల ముఖ చిత్రాలతో ఫేక్ సోషల్ మీడియా అకౌంట్లను తయారుచేసి మోసం చేసే ప్రయత్నం చేయవచ్చని వాటివల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కేటీఆర్ కు తన కూతురి వివాహ పత్రిక అందజేసిన బండ రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ రమేష్ తన కూతురి వివాహానికి రావాలంటూ శనివారం రోజున స్థానిక శాసనసభ్యులు మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు ను నంది నగర్ లోని తన నివాసంలో నాప్కాబ్ చైర్మన్



కొండూరి రవీందర్ రావు తో కలిసి వివాహ పత్రిక అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామిగౌడ్ నాయకులు రాజారాం శేఖర్ గౌడ్, హనుమంతరావు నర్సింలు దేవయ్య తదితరులు ఉన్నారు.

# నేడే తొలి రాష్ట్రపతి జయంతి

-కవి,లెక్చరర్ శేషారావు వైద్య

కామారెడ్డి ,అక్టోబర్ 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అధికారమంటే సేవ చేయడమే కానీ ఆధిపత్యం ప్రదర్శించడం కాదుభారతతొలిరాష్ట్రపతిరాజ్యాం గ పరిషత్ అధ్యక్షుడు అయిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారి జన్మదినం. స్వాతంత్ర్య భారత దేశ చరిత్రలో ఆయన పేరు స్వచ్ఛత, సేవాభావం వినయా నికి ప్రాతికగా నిలు స్తుంది. 1884లో బీహార్ లో జన్మించి న రాజేంద్రప్రసాద్ విద్యావంతుడు, న్యాయవాది, ఆలోచనపరుడు. కలకత్తా విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలోఉన్న త విద్యను పూర్తి చేసి న్యాయ వాద వృత్తి ని ప్రారంభించారు. కానీ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ నుంచి పిలుపు అందు కున్న క్షణం నుండి ఆయన జీవిత దశ మారిపోయింది. చంపార న్సత్యాగ్రహం,సహాయనిరాకర ణ ఉద్యమం ఉప్పు



సత్యాగ్ర హం వంటి ఉద్యమా ల్లో పాల్గొని విశిష్ట సేవలు అం దించారు. భారత రాజ్యాంగం రూపొందించుకున్న తర్వాత 1950 సంవత్సరంలో దేశపు తొలి రాష్ట్రపతిగా ఎన్నికయ్యా రు. పదవిలోఉన్నప్పటికిగాందే య విలువలను ఆచరణలో కొనసాగించారు. సరళ జీవనం పారదర్శక వైఖరి దేశ సేవ పట్ల అంకితభావంఆయనవ్యక్తిత్వా నికి మూల సూత్రాలు. రెండు పర్యాయాలు రాష్ట్రపతిగా సేవ లు అందించి ప్రజల మన్ననల ను పొందిన అరుదైన నాయ కుడు. 1954లో ఆయనకు భారతదేశ అత్యున్నత గౌరవం భారతరత్న ప్రధానం చేయ బడింది.ఆయన చూపిన నిజా యితీ,నిస్వార్థ సేవ మార్గం నేటి ప్రజా ప్రతినిధులకు మార్గ దర్శకంగా నిలుస్తుంది.రాజేంద్ర ప్రసాద్ గారి జీవితం మన నేర్చే విషయం ఒకటి"అధికారమంటే సేవ చేయడమే", ఆధిపత్యం ప్రదర్శించడం కాదు. ఈ దేశం ఆయన చేసినసేవలకుఎల్లప్పు డూ రుణపడిఉంటుంది.ఘనం గా నివాళులు కూడా ఇస్తుంది.

# జమ్మూ కాశ్మీర్ విలీన దినోత్సవం భారత ఐక్యతకు ప్రతీక!

-కవిశేషారావు వైద్య

కామారెడ్డి, అక్టోబర్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారత చరిత్రలో అక్టోబర్ 26 ఒక చారిత్రక దినం .1947 లో మహారాజా హరి సింగ్ భారత దేశం లో విలీన పత్రం పై సంత కం చేశారు.దీనితో అది భారత్

భూభాగంలోకివచ్చింది.అయితేఅన్నిసంస్థనాధీశాలు,ం ాజవాడాలు విలీనమైన జమ్మూ కాశ్మీర్ మాత్రం స్వాసంత్ర్యం గాఉండాలనికోరుకుంది.పాకిస్తాన్ కాశ్మీర్ పై దాడి చేయడం తో పరిస్థితి విషమించింది. 1965, 1971,1999 ,2025 ఫహల్గాందాడులుచేస్తుంది .కాశ్మీర్పైఅసత్యఆరోపణలు,ఐక్య రాజ్యసమితిజోక్యంచేసుకోవా లని,పాకిస్తాన్ పాలకులు భారత్ వ్యతిరేకత లేనిదిమను గడసాగించలేరు.దశాబ్దాల నుండిప్రేరిపిత ఉగ్రవాదం ప్రోత్సహిస్తూనేఉంది..మహారాజా హరిసింగ్ పాకిస్తాన్ దాడు





లనుండిరక్షణకొరినారు.పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వం "ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెషన్ విలీన పత్రం పై సంతకం చేశారు.భారత దేశ సైన్యం శ్రీనగర్ చేరి పాకిస్తానీ దళాలను వెనక్కి నెట్టి వేసింది అప్పుడు భారత దేశ అవిభా జ్య భాగంగా మారింది. దశబ్దా ల తర్వాత 2019 భారతప్రభు త్వం 370 ని ఆర్టికల్రద్దుచేయ డం ,దానికి ఉన్న ప్రత్యేకహోదా పోయింది.లాడక్ మరియు జమ్మూకాశ్మీర్ గా వీడదీశారు లాడక్ ను కేంద్రపాలిత ప్రాం తంగా చేశారు. స్వదేశం లోనే దీన్ని వ్యతిరేకించే వారు ఉన్నా రు.మెజారిటీ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు.రాజకేయ పార్టీలు తమ ప్రయోజనాల కోసం రెండు మతాలు కోణం లోచూస్తున్నారు.పాకిస్తాన్ దాడుల వల్ల కాశ్మీర్ పండితు లుతమఉనికినికోల్పోయారు.భిన్నత్వంలో ఏకత్వమే భారత బలం.దేశ సమగ్రత కంటే ఏది గొప్పదికాదు.రాజకీయకోణంలో గాయాన్ని పూర్తిగా తుడిచి వేసి పాకిస్తాన్ ఎప్పుడు గెలు వదు. పక్కలో బల్లెం లదాడు లుచేస్తూనేఉంటుంది.సామాన్య ప్రజలు ఎప్పుడు సమైక్యత వైపు మాత్రమే నిలబడ్డారు.జై హింద్ జై భారత్

# వంగాల స్వామి గౌడ్ రెండవ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కుటుంబ సభ్యులు

-మా తండ్రి గారి అడుగుజాడల్లోనే నడుస్తాము కుటుంబ సభ్యులు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 25.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నెమలి కాల్వ గ్రామంలో కీర్తిశేషులు వంగాల స్వామి గౌడ్ రెండవ వర్ధంతిని ఘనంగా వంగాల కుటుంబ సభ్యులు కలసి నిర్వహించినారు. సమాధి పైన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మీడియాతో మాట్లాడుతూ వంగాల స్వామి గౌడ్ బీసీలలో గొప్ప మహోన్నత వ్యక్తి అని బీసీల కోసం ఆ రోజుల్లోనే చాలా పోరాటం చేసిన



వ్యక్తి అని బీసీల నాయకత్వం కోసం తపించిన మహానుభావులు ఆయనకు రాజకీయ అనుభవం చాలా ఉండేదని వంగాల కుటుంబ సభ్యులలో మంచి స్వభావం గల వ్యక్తి అని మంచి క్రమశిక్షణ గల వ్యక్తి అని ఆ రోజులలోనే అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనే నాయకులు అని ఆయన చేసిన సేవలు ను గుర్తు చేసినారు. ఆయన కుమారులు మాట్లాడుతూ మా తండ్రిగారు అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనేవారని మేము ఆయన అడుగుజాడల్లో నడుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఒంగాల వెంకన్న గౌడ్ వాసుదేవ్ గౌడ్ రోహిత్ గౌడ్ మాజీ సర్పంచ్ బిక్షపతి గౌడ్ మరియు బంధుమిత్రులు వంగాల కుటుంబ సభ్యులు గ్రామ నాయకులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో ఆయన అభిమానులు పాల్గొన్నారు.

# ఆటవిక రజాకర్ రాజ్యానికి కాంగ్రెస్ సర్కారు అండ

-రాష్ట్రంలో గోవధ నిషేదచట్టాన్ని అమలుచేయాలి..

-గోహంతకుడు ఇబ్రహిం దిష్టిబొమ్మ దగ్ధం..

పెద్దపల్లి జిల్లా,ఆర్.సి.అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక)

గోరక్షకుడు సోనూసింగుపై ముష్కర ఎంఐఎం నాయకుడు తుపాకీతో కాల్పులు జరపడం రాష్ట్రంలో ఆటవిక పరిపాలన సాగుతుందనడానికి నిదర్శనమని విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ నాయకులు విమర్శించారు. రాష్ట్రశాఖ పిలుపుమేరకు శనివారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని జెండా చౌరస్తావద్ద గోహంతకుడు ఇబ్రహీం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం విహెచ్పి జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం,బజరంగదళ్ నగర



సంయోజక్ మణిదీప్, మాతృ శక్తి జిల్లా సంయోజిక తారాభాయ్ మాట్లాడుతూ, గోహత్యానిషేధ చట్టాన్ని అమలు చేయవ లసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేష్టలుడిగి, గోహం తకులకు కొమ్ము కాస్తున్నదని ఆరోపించారు. నింది తులను కఠినంగా శిక్షించవలసిన పోలీసులు ప్రమాదకర పరిస్థితిలో అత్యవసర చికిత్స పొందుతున్న సోనూసింగుపై అబద్ధపు ఆరోపణలు చేసి,కేసును తప్పుదోవ పట్టించేవిధంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. అవసరమైతే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి దుండగులకు కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.రౌడీ షీటర్ల వద్ద అక్రమంగా ఉన్న ఆయుధాలను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని అన్నారు. నిరసనలో బజరంగదళ్ జిల్లా సహ సంయోజక్ భూతగడ్డ రాజ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సహకార్యదర్శి మురళి, సత్సంగ్ ప్రముఖ బొమ్మకంటి రవి, నవీన్,చందు,రాకేష్,సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన ఉప్పల్ డివిజన్ వాసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

హనుమాన్ ఆలయం ఉప్పల్ భాగాయత్ వెనుక మంజూరైన ఎస్ టి పి ప్లాంట్ స్థానాన్ని మార్చమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కలవడం జరిగింది.ఈ సందర్భగా వారు ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ భాగయత్‌లోని హనుమాన్ ఆలయం సమీపంలో హైదరాబాద్‌లోని హెచ్ఎండబ్ల్యూఎస్ - ఎస్ బి మంజూరు చేసిన మురుగునీటి శుద్ధి కర్మాగారం ( ఎస్ టి పి ) నిర్మాణంపై నాలుగు కాలనీలు 1. కూర్మా నగర్ 2. ఉప్పల్ హిల్స్ 3. లక్ష్మీ నరసింహ నగర్ 4. సమదాన్ సొసైటీ నివాసితులు తీవ్రమైన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ అలాగే ఈ నాలుగు కాలనీలకు ఈ ప్రదేశం దగ్గరగా ఉంది, ఇక్కడ 1997 నుండి దాదాపు 2,000 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ నివాస మండలంలో ఎస్ టి పి ఏర్పాటు వల్ల దుర్వాసన వస్తుందని, బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుందని, గాలి మరియు పర్యావరణ కాలుష్యం సంభవిస్తుందని తద్వారా నివాసితుల ఆరోగ్యం శ్రేయస్సుపై ప్రభావం చూపుతుందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు పైన పేర్కొన్న



విషయాలను దృష్టిలో ఉంచుకుని, ప్రతిపాదిత ఎస్ టీ పీ స్థానాన్ని పునఃపరిశీలించి ని కోరారు.

# పేదవాడికి అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వ

-జిల్లా నాయకులు బందారు నరసింహారెడ్డి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 25.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండమండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, విలేకరులతో మాట్లాడుతూ. అనుక్షణం పేదవాడి గురించి ఆలోచన చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకులు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క పని కూడా పేద వాడి గురించి ఆలోచన చేయలేదు ప్రతి నిమిషం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సహచర మంత్రులు ఎమ్మెల్యేలు పేదవాడికి ఎలా మేలు జరుగుతుందని ఆలోచన చేసుకుంటూ ముందుకు వెళుతుంది ఇంతవరకు చరిత్రలో పేదవాడి గురించి 200 యూనిట్ వరకు కరెంటు ఫ్రీ, ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం, పంపిణీ, 500 కే గ్యాస్ సిలిండర్, రైతులకు ఒకేదా పా రెండు లక్షల రుణమాఫీ, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల ఆర్థిక సాయం చేస్తుంది ఇప్పుడు స్థానిక గత ఎలక్షన్లలో బీసీలకు 42% రిజర్వేషన్ గురించి అలుపెరుగని పోరాటం చేస్తుంది గత పాలకులు ఇంతవరకు బీసీల గురించి గానీ పేదవాడి గురించి గానీ ఆలోచన చేయలేదు, గత బిజెపి ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న ఒక్కనాడు కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గురించి ఈనాడు ఆలోచన చేయలేదు ఇప్పటికైనా నిజం తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వ న్ని విమర్శించడం మానుకోవాలి,

## ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం.

-మండల పశువైద్యులు డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో...



పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 25.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని కొల్లూరు సుంకిని గ్రామాలలో పశువులకు లేగ దూడలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ....... గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతపై పలు సూచనలు సలహాలను రైతులకు తెలియజేశారు. వ్యాధి నిరోధక టీకాలు పశువులకు వేయించడంతో పశువులు ఎలాంటి రోగాలు రాకుండా పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యులు డాక్టర్ సురేష్ కుమార్ సిబ్బంది సుదీర్ గౌడ్ అటెండర్లు సతీష్ భూమేష్ గోపాల మిత్రులు నాగేష్ సాయిలు రియాజ్ పసుమిత్ర రాజేష్ సుంకిని కొల్లూరు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతపై పలు సూచనలు సలహాలను రైతులకు తెలియజేశారు. వ్యాధి నిరోధక టీకాలు పశువులకు వేయించడంతో పశువులు ఎలాంటి రోగాలు రాకుండా పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యులు డాక్టర్ సురేష్ కుమార్ సిబ్బంది సుదీర్ గౌడ్ అటెండర్లు సతీష్ భూమేష్ గోపాల మిత్రులు నాగేష్ సాయిలు రియాజ్ పసుమిత్ర రాజేష్ సుంకిని కొల్లూరు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులు ఇబ్బంది పడకుండా చూడాలి

-బీఆర్ఎస్ మండల నాయకులు

ముస్తాబాద్ అక్టోబర్ 25( తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు,పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి రైతులు వడ్లను పండించి కొనుగోలు సెంటర్లకు తీసుకు వచ్చిన తర్వాత ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం ద్వారా వరి ధాన్యము తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కాబట్టి ప్రభుత్వము వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని కోరారు.రైతులకు కొనుగోలు సెంటర్లలో పరదాలు (తార్పాల్) అందించాలని అలాగే గతంలో హామీలు ఇచ్చిన విధంగా వడ్లకు బోనస్ ఇచ్చి గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో-ఆప్షన్ సర్వర్ పాషా,సీనియర్ నాయకులు దబ్బెడ రాజు పాల్గొన్నారు.

## నాగులచవితి సందర్భంగా అన్నదానం



మఠంపల్లి, అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం బక్కమంతులగూడెం గ్రామంలో నాగులచవితి సందర్భంగా ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి అన్నదాన కార్యక్రమానికి వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వందలాది మంది తరలివచ్చారు. ఈకార్యక్రమంలో బోల్లేపల్లి అంజిగౌడ్, వల్లపుదాస్ శ్రీనివాస్ గౌడ్, వల్లపుదాస్ నరసింహగౌడ్, గుణగంటి నరసింహగౌడ్, గుణగంటి వీరాస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలతో కూడిన ఆహారం భుజించాలి

-అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ



దేవరుప్పుల, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):

గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని భుజించాలని సీతారాంపురం అంగన్వాడీ టీచర్ అన్నపూర్ణ కోరారు. శనివారం మండలంలోని సీతారాంపురం అంగన్వాడి కేంద్రంలో గర్భిణిలు, బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం జాగ్రత్తల గురించి వివరించారు. పిల్లల ప్రి స్కూల్ కార్యక్రమలు ,పిల్లల అభివృద్ధి కాడ్స్ తల్లులకు చూపించారు. ఈ సందర్భంగా పిల్లలకు, ఆటపాటలతో అలరించారు. అనంతపురం టీచర్ అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూలుకు దీటుగా అంగన్వాడీలో పిల్లలకు విద్యాబోధన అందిస్తున్నామన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల అభివృద్ధి జరుగుతుందని తల్లులు సంతోష పడ్డారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పెండెం సువర్ణ, య్యాకమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల ప్రజాబాట.

- ఏ ఈ మధుసూదన్ రెడ్డి.

సదాశివపేట, అక్టోబర్ 25,(తెలంగాణ పత్రిక )



శనివారం నాడు సదాశివపేట పట్టణంలోని 8వ వార్డులోని హనుమాన్ నగర్, శక్తి నగర్ లో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు.

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ప్రక్కల పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ సందర్భంగా ఏ ఈ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వారానికి మూడు రోజులు ప్రతివీధిని విద్యుత్ అధికారులు పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రతి మంగళ గురు శనివారాలలో ప్రజా బాట కార్యక్రమం ఉంటుందన్నారు. సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను మొదటగా పర్యటించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యను తొలగించి ప్రజలకు ఇబ్బంది కాకుండా చేస్తామన్నారు. ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్, హరీష్, దావూద్, ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన యాదవ బిడ్డ...



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ పరిధిలోని కొత్తపల్లి కి చెందిన బబ్బురి అక్షిత ఢిల్లీ డీపేన్స్ అకాడమీ లో శిక్షణ పొందుతూ,ఈనెల 23 నుండి 25వ తేదీలలో సరూర్ నగర్, రంగారెడ్డి జిల్లా లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి బబ్బూరి ఆక్షిత -52కేజీ ల బాలికల విభాగంలో టైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించి,జాతీయ క్రీడలకు అర్హత సాధించిన బబ్బూరి అక్షితను పలువురు నాయకులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. కోచ్ బావు సంపత్ కు టైక్వాండో క్రీడాకారిణి బబ్బూరి అక్షిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఐటిడిఏ కొత్త భవన నిర్మాణం స్థల పరిశీలన

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం (ములుగు) అక్టోబర్25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఐటిడిఏ కొత్త భవన నిర్మాణం శంకుస్థాపన కొరకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా తో కలిసి ఐటిడిఏ కొత్త భవన నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొమురం భీమ్ స్పోర్ట్స్ స్టేడియం వద్ద అనువైన స్థలం ను గుర్తించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటిడిఏ భవనం శిథిలావస్థ లో ఉన్నందున నూతన భవనం నిర్మాణం కొరకు గాను రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.

ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని సందర్శించిన



జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరు నాగారం లోని ఐటిడిఏ గిరిజన భవనంలో శంకర నేత్రాలయ హైదరాబాద్, సంజోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. శిబిరం లో చికిత్స చేయించు కోవడానికి దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారి వివరాలు తెలుసుకున్నారు. కంటి పరీక్ష కేంద్రం వద్ద వైద్యులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో కంటి శస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. తన సొంత ఊరి కోసం హీరో సంజోష్ చేస్తున్న సేవ కార్యక్రమాలను కలెక్టర్ సంజోష్ ను అభినందించారు. ప్రతి ఒక్కరు సంజోష్ చేస్తున్న సేవ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు కంటి చూపు పొర చికిత్స పరీక్షల కోసం 590 మంది పరీక్షలు చేయించుకున్నారని, వారిలో 110 మంది శస్త్ర చికిత్సకు అర్హులు అయ్యారని సంజోష్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సినీ నటుడు సంజోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, తహసిల్దార్జగదీశ్వర్,నిర్వాహకులు సంజోష్, ఉపేంద్ర రాచుపల్లి, తదితరులు పాల్గొన్నారు.

# కంకర తేలి కయ్యులుగా మారిన రహదారి

-ప్రమాదాలకు గురవుతున్న వాహనాలు
-ముంద్రాయి మందపల్లి బీటీ రోడ్డు దుస్థితి
-వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లడానికి రైతులకు తిప్పలు

నంగునూరు, అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం ముంద్రాయి నుండి సిద్ధిపేట అర్బన్ మండలం మందపల్లి వరకు ఉన్న బీటీ రోడ్డు పూర్తిగా కంకర తేలి తేలిపోయింది. వాహనాల రాకపోకలతో రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతలు పెద్ద పెద్ద కయ్యులుగా మారాయి. దీంతో ఈ రహదారి వెంట వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు, ప్రయాణీకులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండస్ట్రియల్ పార్క్, డీఎక్స్ఎన్ ఫ్యాక్టరీ ముందు నుంచి ముంద్రాయి వరకు ఈ రహదారిపై ప్రతిరోజూ వందలాది వాహనాలు వెళుతుంటాయి. వాహనాల రాకపోకల వల్ల కంకర తేలి పోవడంతో గుంతలు ఏర్పడి, కయ్యులుగా మారాయి. ఈ కయ్యల వల్ల తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ రహదారి వెంట ముంద్రాయి, మందపల్లి, మిట్టపల్లి గ్రామాల రైతుల వ్యవసాయ క్షేత్రాలు ఉన్నాయి. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లడానికి ఈ రహదారియే మార్గం. రహదారిపై ఏర్పడిన కయ్యల వల్ల రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లడానికి నానా తిప్పలు పడుతున్నారు. దీనికి తోడు డీఎక్స్ఎన్ ఫ్యాక్టరీ, ఇండస్ట్రియల్ పార్క్ కు వెళ్ళే ఉద్యోగుల



వాహనాలతో ఈ రహదారి ప్రతి రోజు రద్దీగా ఉంటుంది. రహదారిపై ఏర్పడిన కయ్యల వల్ల వాహనాలు జారీ ప్రమాదాలకు గురవుతున్నారు. తరచూ వాహనాలు ఈ గుంతల్లో ప్రయాణించడం వల్ల చెడి పోతున్నాయి.

**రహదారిని బాగు చేయండి**

**- పాతూరి వెంకట రెడ్డి, వినియోగదారుల అసోసియేషన్ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు.**



ముంద్రాయి, మందపల్లి రహదారి కంకర తేలి కయ్యలు ఏర్పడడంతో రైతులు, డీఎక్స్ఎన్ ఫ్యాక్టరీ ఉద్యోగులు, ఇండస్ట్రియల్ పార్కు ఉద్యోగులు, ఆయా గ్రామల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వినియోగదారుల అసోసియేషన్ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు పాతూరి వెంకటరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రహదారిని మరమ్మతు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని, పంచాయతీ రాజ్ అధికారులను కోరారు. ప్రజల ప్రాణాలు రక్షించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# నేత్ర దానంతో అంధత్వ నిర్మూలన

నంగునూరు, అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక):

నేత్ర దానం కొరకై ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావడం ద్వారా అంధత్వాన్ని నివారించ వచ్చునని అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తుల రాంరెడ్డి పిలుపునిచ్చారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, అంక్షాపూర్ గ్రామస్తులకు శనివారం ఆధ్య కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకూ పరీక్షలు చేశారు. కంటి వైద్య నిపుణులు బాలకిషన్, మాధవి కంటి పరీక్షలు చేసి ఉచితంగా కంటి అద్దాలతో పాటు మందులు అందించారు. కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని సిద్ధిపేటలోని ఆధ్య ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్సలు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ



నేత్ర దానంపై అపోహల వల్ల నేత్ర దానం చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని చెప్పారు. పుట్టిన ప్రతి వ్యక్తి మరణించక తప్పదని, మరణించిన అయిదు గంటల లోపు మరణించిన వారి నేత్రాలను సేకరించి భద్రపరిస్తే మరో ఇద్దరు అంధులకు చూపు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆధ్య కంటి ఆసుపత్రి వారు పేద ప్రజలకు తమ వైద్య సహాయాన్ని అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కంటి వైద్య నిపుణులు బాలకిషన్ మాట్లాడుతూ మానవ శరీరంలో అన్ని అవయవాల కన్నా కళ్ళు చాలా ముఖ్యమైనవని చెప్పారు. కళ్ళను చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. కంటి సమస్యలు ఎదురైనప్పుడు వైద్యున్ని సంప్రదించాలని తెలిపారు. కళ్ళను చల్లని నీటితో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. మెత్తటి పొడి వస్త్రంతో నెమ్మదిగా తుడుచుకోవాలని చెప్పారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు కంటి అద్దాలను గాని, హెల్మెట్ గాని తప్పకుండా ధరించి దుమ్ము, ధూళి నుండి కళ్లను కాపాడుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా కంటి వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఒగులం రాజిరెడ్డి, నారాయణ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

-తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్కు ఫిర్యాదు
-దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన కలెక్టర్ సి.నారాయణరెడ్డి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):-

శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మోలుగు శ్రీనివాస్ శనివారం కలెక్టర్కు కలిసి ఫిర్యాదు చేశారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఉన్న శ్రీ చైతన్య స్కూల్ ని తక్షణమే సీజ్ చేయాలని గత నెలలో జిల్లా విద్యాధికారి సుశీంద్రావు ఉత్తర్వులు జారీ చేసిన నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చానని శ్రీనివాస్ తెలిపారు.ఏదైనా చిన్న ప్రమాదం జరిగిన వందల



సంఖ్యలో పిల్లలు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని అట్టి స్కూల్ ని సందర్శించి పిల్లల ప్రాణాలని కాపాడాలని శ్రీనివాస్ ఫిర్యాదులో తెలిపారు.బెంగుళూరు బస్సు ఘటనని ఉదాహరణగా చేసుకొని తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ని విజ్ఞప్తి చేశానని తెలిపారు.మండల ఎంఈఓ హీర్యానాయక్ స్థానిక శ్రీ చైతన్య


BHOOMULA PARIRAKSHANA SAMITHI TELANGANA

పాఠశాలపై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు పలు అనుమానాలకు తావిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఈ పాఠశాలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కూడా డిమాండ్ చేస్తున్నారు.

# కోతులతో రైతులకు నష్టం.. ధాన్యపు రాశులపై గుంపులుగా కోతులు

**నంగునూరు, అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):**

కోతులతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. సాగు మొదలుకుని పంట చేతికొచ్చి వరకు కోతులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట చేతికి వచ్చిన తరువాత ధాన్యాన్ని కల్లాల్లో అరబెట్టడం సమస్యగా మారింది. చివరకు ధాన్యం విక్రయించే కొనుగోలు కేంద్రాలనూ వదలడం లేదు. పంట సాగు చేసినప్పటి నుండి పంటలపై దాడి చేసి కోతులు పంటలకు నష్టం కల్గిస్తున్నాయి. పంటలకు నష్టం కల్గించే కోతులను వెళ్లగొట్టేందుకు ప్రయత్నించిన రైతులపై దాడికి దిగుతున్నాయి. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో సంవత్సరం కిందట వ్యవసాయ క్షేత్రంలో పంటలను ధ్వంసం చేస్తున్న కోతులను ఆదిలించేందుకు ప్రయత్నించిన రైతు కత్తుల రాం భూపాల్ రెడ్డి అనే రైతుపై కోతులు దాడి చేయడంతో అతని నడుము విరిగి ఆరు నెలల పాటు మంచానికే పరిమితం అయ్యాడు. వైద్యానికి లక్షల రూపాయలు ఖర్చయ్యాయి. ఇప్పటికీ అతను కఠిన పనులు చేయలేక పోతున్నాడు. కోతుల బాధ భరించ లేక మెట్ట పంటలను సాగు చేయడం లేదు. కోతుల బెడద నుండి పంటలను కాపాడుకోవడానికి వ్యవసాయ క్షేత్రాల్లోని పెద్ద వృక్షాలను నరికి వేస్తున్నారు. రైతులకు ప్రతి ఏటా వేసవిలో ఆదాయాన్ని ఇచ్చే చింత చెట్లు వేల సంఖ్యలో కనుమరుగయ్యాయి. వ్యవసాయ క్షేత్రాలలో చెట్లు





కొట్టివేయడంతో కోతులు గుంపులు గుంపులుగా నివాస ప్రాంతాల్లోకి, రహదారుల పైకి వస్తున్నాయి. గ్రామాలు ఇళ్లపైకి ఎక్కి పెంకులు పీకేస్తున్నాయి. గ్రామాల్లో దీంతో ఇల్లు ధ్వంసం అయి వానాకాలంలో ఇళ్ళు కురుస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడుతున్నాయి. పక్షం రోజుల కిందట ధూల్మిట్టలో వృద్ధుడిపై కోతులు దాడి చేసి గాయపరిచాయి. చుట్టూ పక్కల వారు కట్టెలతో కోతులను అందించడంతో వృద్ధుడికి ప్రాణాపాయం తప్పింది. రహదారుల పై గుంపులుగా చేరే కోతులు వాహనదారులకు ఇబ్బంది కల్గిస్తున్నాయి. గత సంవత్సరం చేర్యాల వేచరేణి వద్ద ద్విచక్ర వాహనంపై పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయుడు కోతుల గుంపు రహదారి పైకి రావడంతో జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. వానాకాలంలో ఎక్కడ చూసినా గతంలో మొక్కజొన్న పంట సాగయ్యేది. దీని విస్తీర్ణం అధికంగా ఉండేది. మొక్కజొన్న చేన్లను సాగు చేసినప్పటి నుంచి కోతకు వచ్చే వరకు కోతులు పంటపై దాడి చేసి ధ్వంసం చేస్తున్నాయి. దీంతో వ్యవసాయ క్షేత్రాలలో ఇప్పుడు పత్తి పంట సాగు చేస్తున్నారు. కోతుల బెడదను దృష్టిలో పెట్టుకుని రైతులు చాలా చోట్ల మొక్కజొన్న సాగుకు స్వస్తి చెప్పారు. వరి పంటను కూడా కోతులు వదలడం లేదు. మిగిలిన పంటలతో పోలిస్తే వరి పైరును తక్కువ ధ్వంసం చేసినప్పటికీ, పంట నూర్పిడి చేసిన తరువాత కల్లాలపై కోతులు మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయి. చివరకు ధాన్యం కొనుగోలు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కోతులు గుంపులు, గుంపులుగా చేరుతున్నాయి. వడ్ల రాశులపై కోతుల గుంపులుగా దండెత్తి ధాన్యాన్ని తింటున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన రైతులపై దాడి చేస్తుండటంతో మహిళలు, చిన్నారులు భయపడుతున్నారు. కోతుల బెడద నుంచి కాపాడాలని, మార్కెట్ సిబ్బంది తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# గోపా నూతన కార్యవర్గంలో దమ్మపేటకు సముచిత స్థానం

**-డివిజనల్ అధ్యక్షుడిగా డాక్టర్ కట్టా శివాజీ**

**తెలంగాణ పత్రిక దమ్మపేట(అక్టోబర్ 25):**

సత్తుపల్లి పట్టణంలో సత్యవతి కంటి ఆసుపత్రి లో శుక్రవారం రాత్రి 7 గంటలకు గౌడ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) డివిజనల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి, వి.యం బంజరు, దమ్మపేట, వేంసూరు మండలాల నుంచి వచ్చిన గౌడ సంఘీయులు పాల్గొని డివిజనల్ గోపా అధ్యక్షుడిగా సత్తుపల్లి ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ కట్టా శివాజీని ఏకగ్రీవంగా ఎన్నుకొని సన్మానించారు. తదనంతరం 18 మందితో కూడిన కార్యవర్గం ఎన్నుకున్నారు. కమిటీలో సత్తుపల్లి కి చెందిన చిల్లపల్లి చక్రవర్తి, చింతలపాటి శ్రీనివాసరావు, మల్లెల అనిల్, వంగా వెంకటేశ్వరరావు, కందిమళ్ళ నాగప్రసాద్, రాజులపాటి మోహనరావు, రేఖల విజయ్ కుమార్, కంటే కిషోర్, చీపు మధు, వి ఎం బంజర్ కి చెందిన వంగా చంద్రశేఖరరావు, వేంసూరు కి చెందిన నాయుడు వెంకటేశ్వరరావు, దమ్మపేట కి చెందిన పానుగంటి లక్ష్మణ్ గౌడ్, నాగుపల్లి కి



చెందిన నాయుడు రాధాకృష్ణ, నాయుడు సతీష్, చీపు బాలకృష్ణ, బి.గంగారం కి చెందిన పొట్లపల్లి వెంకటరత్నం, బేతుపల్లి కి చెందిన చీపు సత్యనారాయణ సభ్యులుగా ఉన్నారు. వీరితో సమావేశ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బజ్జూరి వెంకటేశ్వరరావు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా గోపా కమిటీ మరియు సభ్యులు మాట్లాడుతూ గోపా ద్వారా సేవా కార్యక్రమాలు చేసి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండడానికి ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు అందించాలని, గ్రామ గ్రామాన సభ్యత్వాలు నమోదు చేయాలని, గోపా తరపున విద్యకి ఇబ్బంది పడుతున్న వారికి సహాయ సహకారాలు అందించడానికి ప్రతి ఒక్క సభ్యుడి సహయ సహకారాలు అందించడంలో ముందు ఉండాలి అని పలువురు తెలియజేశారు. అధ్యక్షుడిగా ఎన్నుకున్న కట్టా శివాజీ మాట్లాడుతూ తక్కువ సమయం ఉండటం వలన సమావేశానికి చాలామందిని ఆహ్వానించడంలో జాప్యం జరిగింది అని, తదుపరి సమావేశానికి సభ్యుల సంఖ్య పెరిగే విధంగా చేస్తాను అన్నారు, గోపా ను అభివృద్ధి, సభ్యులను ఐక్యతగా ఉంచడానికి కృషి చేస్తాను అన్నారు, ఈ అవకాశం ఇచ్చిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. గోపా తరపున చేయబోయే ప్రతి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ సమావేశానికి గోపా సభ్యులు కందిమళ్ళ మధు, ఆర్. విజయ్ కుమార్, మధుసూదన్, కిషోర్, చల్లారి సత్యనారాయణ, మారగాని నాగేశ్వరరావు, మేక శ్రీనివాసరావు, పానుగంటి వేణు, పులిచర్ల రామకృష్ణ, మరీదు కోటేశ్వరరావు, కందుల శ్రీనివాసరావు, వంగా హరినాథ్, శేషగిరిరావు, పర్సా రామేశ్వరరావు, చిలుకబత్తుల లక్ష్మణరావు, రాజులపాటి నాగ చెన్న కేశవులు, టి.వేణుగోపాల్, వంగా వెంకట్రావ్, కె.శివరామకృష్ణ, నారగాని వెంకట్, కొనకళ్ళ శ్రీనివాసరావు, చీపు మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

# సిజే పై దాడిని నిరసిస్తూ నవంబర్ 1 న ఛలో హైదరాబాద్

**- దళితుల ఆత్మగౌరవ భారీ ర్యాలీ కి భారీగా తరలిరండి**

**-భద్రాది కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్, ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ**

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్, గవాయ్ మీద జరిగిన దాడిని నిరసిస్తూ ఈ నెల 1 న హైదరాబాద్ లో జరగబోయే దళితుల ఆత్మగౌరవ భారీ ర్యాలీని విజయవంతం చేయడానికి తెలంగాణ నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని భద్రాది కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్,ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ పిలుపునిచ్చారు భద్రాది కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి బీహెచ్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్, అన్ని అనుబంధ సంఘాల సమావేశానికి ఎమ్మార్పీఎస్, జిల్లా నాయకులు దాసరి సారధి మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ములకలపల్లి రవి మాదిగ మాట్లాడుతూ, భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ %దీ=% బి.ఆర్ గవాయ్,మీద జరిగిన దాడి దేశంలో దళితుల హృదయాలను తీవ్రంగా గాయపరిచిందని అన్నారు. గవాయ్, దళితుడు కావడం వల్లనే దళిత వ్యతిరేకులు ఈ దాడికి పాల్పడ్డారని అన్నారు. చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారి స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు.దేశంలో దళిత వ్యతిరేకులు,రాజ్యాంగ వ్యతిరేక శక్తులకు దళితులు ఉన్నత స్థానంలో ఉండడం గిట్టడం లేదని అన్నారు.అందుకే అహంపురితంగా ఈ దాడులకు పాల్పడ్డారని అన్నారు. చీఫ్ జస్టిస్, మీద జరిగిన దాడి దళితుల మీద , ప్రజాస్వామ్యం మీద , రాజ్యాంగ స్పూర్తి మీద జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు.ఇది దళితుల ఆత్మగౌరవం మీద జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు.అందువల్ల ఈ దాడిని నిరసిస్తూ పెద్ద ఎత్తున జాతీయ స్థాయిలో ఉద్యమాలకు సిద్ధమవుతున్నామని అన్నారు. అందులో భాగంగా నవంబర్ నెల 1న ఛలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ,,భారీ ర్యాలీ, చేపడుతున్నామని తెలిపారు. ఈ ర్యాలీ విజయవంతం చేయడానికి సిద్దిపేట జిల్లా ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున దళితులు పీడితులు ప్రజాస్వామిక వాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త కొత్తపల్లి సోమయ్య మాదిగ, దెపంగి రమణయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు, నల్లగట్ల వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్, యిసంపల్లి కృష్ణ మాదిగ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు,



చెంగల గురునాథం మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు, కొలికి పోవు కాంతారావు మాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, చిట్యాల రజిత మాదిగ, మాదిగ మహిళ రాష్ట్ర నాయకురాలు, మేకల లత మాదిగ మహాజన మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, చాపల మడుగు వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మెస్పి సీనియర్ నాయకులు, పిడాల వెంకటేశ్వర్లు మాదిగ, వంగూరి రామ్మూర్తి మాదిగ, గంగపురి శీను మాదిగ, రావులపల్లి ఈశ్వరయ్య మాదిగ, నల్లగట్ల తిరపయ్య మాదిగ, గుండె సుహాసిని మాదిగ, మాదిగ మహిళ సమాఖ్య మండల అధ్యక్షురాలు, కొప్పుల నాగమణి, కొచ్చర్ల కుమారి, వేల్పుల సూర్యవాణి, మంద నవీన, తెల్లం సమ్మక్క మహాజన మహిళ జిల్లా నాయకురాలు, తదితర నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా స్వామివారికి అభిషేకం

**-ప్రత్యేక పూజారి నిర్వాహకులు ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో**

**శివంపేట/తెలంగాణ పత్రిక 25**



ఈ రోజు కార్తీక శనివారము పురస్కరించుకొని దేవస్థానమునకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలు, చందనములు పెట్టించి సత్యనారాయణ స్వామి వ్రతములు చేసుకున్నారు ఈ సందర్భంగా కార్తీకమాసము గురించి ప్రభాకర్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు నాగిరెడ్డిగూడెం వాస్తవ్యులు అన్నప్రసాదమునకు 10క్వింటాళ్ల బియ్యము, 50%ఎస్త్ర% పప్పులు కిరాణా సామాగ్రి, కూరగాయలు సమర్పించినారు మరియు కార్తీక మాసములో నిత్యాన్నప్రసాదమునకు శ్రీ రాజు యాదవ్ రవీందర్ ఒగ్గు శంకర్ సహకరించి నిత్యాన్న ప్రసాదమును ఒకోక్కరు 15500/- రూ ల చొప్పున చెల్లించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో సారా శ్రీనివాస్ ప్రత్యేక పూజారులు దత్తు శర్మ శ్రీ వాత్సవ్ శర్మ హర్ష శర్మ రాము శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజూరా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల క్షేత్ర సందర్శన

**లోకేశ్వరం అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):**




మండలంలోని రాజూరా ప్రాథమిక పాఠశాలకు చెందిన 4,5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు క్షేత్ర పరిశీలనలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను సందర్శించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న పనులు, పరిపాలనా విధానాన్ని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల నిర్వహణ, సిబ్బంది పనితీరు,బాలకార్మిక నిర్మూలన, బాలల హక్కులు, బాల్యవివాహాల నిర్మూలన తదితర వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ మాట్లాడుతూ క్షేత్ర సందర్శన ద్వారా విద్యార్థులు చాలా విషయాలు తెలుసుకోవటం జరిగిందని విద్యార్థి దశ నుంచే మనకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ప్రతీ సమస్యకు పరిష్కారం కనుగొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల్లోని అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రాన్ని వినియోగంలో తీసుకురావాలి



**వాంకిడి,అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండల కేంద్రంలోని శికేవవనగర్‌లో గిరిజన గ్రామాల ప్రజలకు మరియు మండల కేంద్రంలోని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు సమగ్ర గిరిజన అభివృద్ధి శాఖ ఉట్నూర్ ఆధ్వర్యంలో ఆరోగ్య ఉప కేంద్ర భవనం నిర్మించారు. అయితే ఆ భవనం ఇప్పటివరకు రోగులకు సేవలు అందించడం లేదు. గత కొన్ని ఏళ్లుగా ఆరోగ్య ఉప కేంద్రానికి తాళం వేసి మూసివేసి ఉంచారు. దీంతో స్థానిక ప్రజలు వైద్య సేవల కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి లేక దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. గిరిజన గ్రామాలకు మరియు పట్టణ ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ఈ భవనం వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. ఆరోగ్య కేంద్రం ప్రారంభమైతే వందలాది మంది ప్రజలకు సౌకర్యం కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఇకనైనా జిల్లా సంభందిత అధికారులు చర్యలు తీసుకొని ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించి సేవలు ప్రారంభించాలని మండల వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మొక్కజొన్న విత్తనోత్పత్తి పంట వేసే రైతులకు అవగాహన

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 25:**



శనివారం నాడు సహాయ వ్యవసాయ సంచాలకులు, వైరా ,కరుణ శ్రీ ఏనుకూరు మండలంలో తుతకలింగన్నపేట రైతు వేదిక నందు మొక్కజొన్న విత్తనోత్పత్తి పంట వేసే రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా ఏజెంట్ వద్ద నుండి అగ్రిమెంట్ బాండ్ తీసుకోవాలని నవంబర్ చివరివారం కల్లా విత్తనం విత్తుకోవాలని చెప్పడం జరిగింది . ప్రత్తి రైతులు తమ పంటను సిసిఐ కొనుగోలు కేంద్రం వద్ద మాత్రమే అమ్ముకోవాలని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని కపాస్ కిసాన్ ఆప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని ఆరోజు మాత్రమే పత్తి అమ్ముకోవడానికి సిసిఐ కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్ళగలరు అని రైతులకు వివరించడం జరిగింది. ఏనుకూరు మండలంలోని పలు ఎరువుల మరియు పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారి భవ్య శ్రీ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తల్లాడ లో రహదారుల సమస్యను పరిష్కరించాలి సి.పి.ఎం ...



తల్లాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 25

తల్లాడలో మండల కేంద్రంలో రహదారులు డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తల్లాడ మండల కేంద్రం నుండి అటు భద్రాచలం మణుగూరు చత్తీస్గడ్ ఒరిస్సా మరియు ఇటు సత్తుపల్లి రాజమండ్రి విశాఖపట్నం ప్రాంతాలకు వెళ్ళు వాహనాలకు ప్రధాన కూడలిగా ఉన్న తల్లాడ లో రోడ్ల పరిస్థితి అతి దారుణంగా ఉందని రోడ్లపై ఉన్న గుంటలు పక్కనే ఉన్న డ్రైనేజీ సమస్య మరియు తల్లాడ కు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ కానిస్టేబుల్స్ ఏర్పాటు చేయాలని అంతే కాకుండా రోడ్లపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మండల నాయకులు నల్లమోతు మోహన్ రావు షేక్ మస్తాన్ సత్తెనపల్లి నరేష్ మన్నేపల్లి రామారావు పులి వెంకట నరసయ్య చల్ల నాగేశ్వరావు మన్నేపల్లి అర్జున్ రావు కర్లకంఠ శ్రీను నారికొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, "షో"లు పంపిణీ...

-కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్...




తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 25

వంగూరు మండలం ఉప్పలపాడు గ్రామంలో కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ చరణ్ సహకారంతో ఉప్పలపాడు ప్రాథమిక పాఠశాలలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కంకణాల నర్సిరెడ్డి,పాలాది శివకృష్ణ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ గౌడ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,నాయకులు మంద రాజేందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి, రాజు,కొమ్ము శ్రీనివాస యాదవ్, ఎల్లికల్ బాలయ్య,గ్రామస్తులు మరియు నర్సిరెడ్డి, శివకృష్ణ ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ లో అన్నదాన కార్యకమాన్ని నిర్వహించారు.

## జియో కోఆర్డినేటర్ రామకృష్ణ రెడ్డితో సంగారెడ్డి జిల్లా ఎస్పీ భేటీ

సంగారెడ్డి అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి జిల్లా ఎస్పీ ని రిలయన్స్ జియో జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి శనివారం కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ మీ మాట్లాడుతూ, మారుమ్మూల ప్రాంతాలకు జియో సేవలు విస్తరించడం సామాన్యులకు మొబైల్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు, జియో సేవలు విస్తరించడం పై మరికొన్ని ప్రాంతాల్లో జియో సేవలు రావడంలేదని అలాంటప్పుడు వాటిని వెంటనే పరిష్కార మార్గంలోనికి తీసుకొని పరిష్కరించాలని రామకృష్ణారెడ్డికి తెలిపారు. జియో సేవలు విస్తరించడం పై ఎస్పీ ప్రశంసలు కురిపించారు. అన్నిటిలోకెల్లా జియో నెట్వర్క్ అందుబాటులోకి ఉంటుందని లేని ఎడల అక్కడక్కడ మారుమూల గ్రామాల్లో విస్తరించే విధంగా పనులు చేయాలని జిల్లా ఎస్పీ కోరారు.

# నమ్ముకున్న వారిని నట్టేట ముంచకండి

-డ్రగ్స్ నిర్మూలన,చేడు వ్యసనాల పై అవగాహన కల్పించిన, డీ ఎస్ పి, వంగా రవీందర్ రెడ్డి.

మణుగూరు అక్టోబర్ 25,తెలంగాణ పత్రిక.





మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్ధాలపై అవగాహనలో భాగంగా, "చైతన్యం" డ్రగ్స్ పై యుద్ధ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేపట్టారు. దీనిలో భాగంగా మణుగూరు సబ్ డివిజన్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై శనివారం అవగాహన కార్యక్రమాలు డి ఎస్ పి, రవీందర్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కాలేజీ విద్యార్థిని విద్యార్థులచే మణుగూరు పూల కొట్టు సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి డి.ఎస్.పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం తో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మిమ్మల్ని నమ్ముకున్న భార్యా పిల్లలు నాన్న జాబు చేస్తున్నాడని, అన్ని మనకు చేస్తాడని ప్రతి ఒక్కరూ ఆశలు పెంచుకుంటారు.అదేవిధంగా నాన్న సంపాద´నతో ఉన్నత చదువులు చదువుకొన వచ్చని కూడా కలలు కంటుంటారు.అలాంటి కుటుంబ సభ్యుల ఆశలు అడియాశలు కాకుండా ఉండాలంటే మాదక ద్రవ్యాలు సేవించ కూడదు.అలాగే అలవాటు చేసుకోవడం కూడా నేరమే అని అన్నారు. డ్రగ్స్ తీసుకున్న వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుందో రోజు మీరు చూస్తూనే ఉంటుంటా రు. ప్రతిరోజు కొందరినైనా మదకద్రవ్యాలకు అలవాటుపడ్డవారు, ఆరోగ్యం పాడై తీవ్ర మానసిక వ్తేదనక గురవుతున్న వారిని మీరు చూరీస్తూనే ఉంటారు.మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన కార్మికులు, రోజు కూలి చేసే వారు అదే విధంగా , యువకులు సర్వస్వం కోల్పోయి మైండ్ పనిచేయక రోడ్లమీద పిచ్చోలై తిరు గుతున్న వారిని కూడా మనం నిత్యం చూస్తూనే ఉంటాం అని%శ్రీ% గుర్తు చేశారు.ఈ వ్యసనాలు మనిషిపై తీవ్ర ప్రభావం తో నేరాల కు కూడా పాల్పడి కటకటాల పాలైన వారు ఉన్నారని పేర్కొ న్నారు. అవగాహన అనంతరం మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండడం కోసం ప్రతి ఒక్కరితోని ప్రతిజ్ఞ చేయించారు.

# సిపిఐ శత జయంతి ముగింపు వేడుకలు

-విజయ వంతం చేయండి,

-దుర్గ్యాల సుధాకర్ సిపిఐ పట్టణ కార్యదర్శి).

మణుగూరు అక్టోబర్ 25, తెలంగాణ పత్రిక.





సిపిఐ శత జయంతి ముగింపు వేడుకలు ఖమ్మం లో డిసెంబర్ 26 న జరగనున్నాయని, 5 లక్షల మంది తో జరుగు సిపిఐ బహిరంగ సభ ను జయ ప్రదం చేయాలని కోరుతూ సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ నాయకత్వం లో శనివారం ఉదయం మున్సిపాలిటీ పరిధిలో శివలింగాపురం గ్రామంలో ప్రచార కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కరపత్రాలు ఇంటింటికి పంచుతూ ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ మాట్లాడుతూ,వంద సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిన పార్టీ సీపీఐ అని అన్నారు.అదే విధంగా తెలంగాణ సాయుధ పోరాటం,నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దన్నారు.దున్నేవానికే భూమి నినాదం తో దొరల గడిలను బద్దలు కొట్టి ,పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐ దన్నారు.అధికారం లేకున్నా,పేద ప్రజల పక్షాన నిలబడి వారికోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నది,కమ్యూనిస్టు పార్టీ అన్నారు. డిసెంబర్ 26వ ఖమ్మం నగరం లో జరుగు బారి బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలోఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యకులు రాయల భిక్షం, కార్యవర్గ సభ్యులు ఆధర్ల రాములు, బోసెట్టి సంపత్,లు పాల్గొన్నారు.

# నాసిరకం పనులు, రోడ్ల పై గుంతలు వద్ద సెల్ఫీలతో బి. ఆర్.ఎస్ నిరసన

తెలంగాణ పత్రిక/దమ్మపేట(అక్టోబర్ 25):



దమ్మపేట మండల కేంద్రంలో శనివారం మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం దమ్మపేట జయలక్ష్మి టాకీస్ వద్ద చిన్నపాటి తాకిడికి పడిపోయిన సెంట్రల్ లైటింగ్ స్థంభాన్ని పరిశీలించి అదే మార్గంలో ఉన్న గుంతల వద్ద సెల్ఫీ నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డా రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో సుభిక్షంగా ఉన్న గ్రామాలు నేడు అవినీతిలో కూరుకు పోయాయని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వస్తాయా ఎప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పుతామా అని గ్రామాల్లో ప్రజలు సిద్ధంగా ఉన్నారని. దమ్మపేట మండల కేంద్రాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే ఒక మంచి ఆలోచనతో ఆ నాటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్ళి 5 కోట్ల రూపాయల తో సెంట్రల్ లైటింగ్ పనులు మంజూరు చేయించి పనులను 2023లో ప్రారంభించారని. కానీ ఈ అసమర్థ ప్రభుత్వం నాసి రకపు పనులు చేస్తూ ప్రజా ధనాన్ని వృధా చేస్తుందని. అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు అవుతున్నా ఇంకా గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై పడి ఏడవడమే సరిపోతుందని. వర్షాకాలంలో సహజంగా తారు రోడ్లపై గుంతలు పడతాయని వాటి పూడ్చాల్సిన బాధ్యత ప్రభుత్వనిధైన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ స్థానికంగా ఉండే ప్రజలను ప్రయాణీకులను ఇబ్బంది పెట్టడం సరికాదని. వెంటనే సెంట్రల్ లైటింగ్ పనులను అధికారులు పర్యవేక్షిస్తూ, ప్రజా ధనాన్ని వృధా అవకుండా కాపాడాలని అలాగే గుంతలు పడ్డ రోడ్లపై మరమ్మతులు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జున రావు, నియోజకవర్గ నాయకులు సోయం విరభద్రం, మండల నాయకులు అంకత ఉమ మహేశ్వరావు, జలగం వాసు, ఉప సర్పంచ్ దారా యుగుందర్, నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు, తుమ్మల లక్ష్మనరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, యూత్ మండల అధ్యక్షులు మండవ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు దేవరపల్లి అజయ్ కుమార్, కాసిని శ్రీను, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరావు, రెడ్డిమళ్ళ నాగయ్య, అబ్దుల్ జిన్న, పాకనాటి శ్రీనివాసరావు, మద్దెల పుల్లారావు, పాస్యం ప్రసాద్, బీసీ మండల నాయకులు తాళ్ల వెంకటేశ్వరావు, శ్రీరాముల చక్రదరావు, మొగిలి కృష్ణ, గాజుబోయిన శ్రీనివాసరావు (ఆటో యూనియన్ కార్యదర్శి), మహేష్,కో ఆప్షన్ ఎంపీటీసీ బుడే, వాడపల్లి నాని, కొలికపోగు నాగరాజు, కొండా సాయి, గుర్రెపటి చిన్ని, శేషాద్రి, కొయ్యల రాజు, గాజుబోయిన రాంబాబు, అడపా కృష్ణయ్య, బేక్కం వెంకటేశ్వరావు, రూప రాంబాబు, రొయ్యల శ్రీను, నునవత్ రాంబాబు, నందికుల చిన బాబు, ఆడబెల్లి సుబ్బారావు, కొల్లి శేఖర్, మడిపల్లి పోలరావు, బత్తుల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ లో ఘనంగా పోషణ మహోత్సవ కార్యక్రమం

-సిడిపిఓ సౌభాగ్య ఆధ్వర్యంలో...

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 25.



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ కళ్యాణ మండపంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు.ఈ పోషణ మాసం కార్యక్రమానికి బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ జుక్కల్ నియోజకవర్గంలోని అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లు టీచర్లు హాజరైనారు. ఈ కార్యక్రమం సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...... ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమైన పౌష్టికాహారం గురించి ప్రతి ఇంటిలో అవగాహన కల్పించడమే పోషణ మాసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఒక కుటుంబం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకం అని అన్నారు.మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహార ప్రాముఖ్యత ఎంతగానో ఉంటుందన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణపై అంగన్వాడీ సిబ్బంది అవగాహన కల్పించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావి తరాల పిల్లలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యంగా జన్మిస్తారన్నారు. అప్పుడు భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జంగం గంగాధర్ ఎజాజ్ ఖాన్ శ్రీధర్ బాన్సువాడ జుక్కల్ నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు అంగన్వాడి సూపర్వైజర్లు టీచర్లు బాలింతలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
ఆదివారం,
అక్టోబర్ 26 2025
కరీంనగర్



# అర్హులైన ప్రతి వికలాంగులకు యూడిఐడి కార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలి

**-సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులకు ఆదేశాలు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక)

శనివారం ఆమె అన్ని జిల్లాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లతో యూడిఐడి కార్డుల మంజూరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో మాట్లాడుతూ, వికలాంగుల ధృవీకరణ కోసం చేపట్టే శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాల్సిందిగా సూచించారు. శిబిరాలు నిర్వహించే ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు, వికలాంగులకు తగిన సౌకర్యాల ఏర్పాటుకు జిల్లా వారీగా రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులను సమర్థంగా వినియోగించి వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అర్హులైన ప్రతి వికలాంగునికి ధ్రువీకరణ పత్రం



అందేలా చర్యలు తీసుకోవాలని, దీని ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వారికి సులభంగా అందుతాయని వివరించారు. జిల్లాల వారీగా జరుగుతున్న శిబిరాల వివరాలు, హాజరైన వికలాంగుల సంఖ్య తదితర అంశాలపై అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు శిబిరాలను స్వయంగా పర్యవేక్షించాలని, స్లాట్ బుక్ చేసుకున్న ప్రతి వికలాంగునికి శిబిర వివరాలు ముందస్తుగా తెలియజేయాలని ఆదేశించారు. ఇందుకోసం స్వయం సహాయక సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో వికలాంగుల ధ్రువీకరణ శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలకు సుమారు 12 శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 960 యూడిఐడి కార్డులు అర్హులకు అందజేసినట్లు తెలిపారు. దశలవారీగా అర్హులైన ప్రతి వికలాంగునికి కార్డులు అందించే చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. వికలాంగులందరూ శిబిరాలకు హాజరయ్యేలా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రామీణాభివృద్ధి సంస్థ, సంక్షేమ శాఖ, వైద్య శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నదే కాంగ్రెస్ ప్రభుత్వం-ఓడితల ప్రణవ్

**-ఐకెపి కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన ఓడితల ప్రణవ్**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( అక్టోబర్ 25)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో, ఉప్పల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఖరీఫ్ పంట కొనుగోలు కేంద్రాలను హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ చేతుల మీదిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓడితల ప్రణవ్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను ధాన్యాన్ని తేమ శాతన్ని, మట్టి లేకుండా చూసుకోవాలని కనీసపు మద్దతు ధర ఏ గ్రేడ్ కు 2389 బి గ్రేడ్ గాను 2369 ప్రకటించడం జరిగిందని అంతేకాకుండా వరి ధాన్యం సన్న రకానికి 500 రూపాయలు బోనస్ గా ప్రభుత్వం ఇస్తుందని,రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం రైతులను



ఆదుకునేందుకు కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచిస్తూ రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు రుణపడి ఉండాలని కోరనైనది .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ ,గట్టు శ్రీధర్, జనగాని శివకృష్ణ, ఓరుసు తిరుపతి, ఆకినపల్లి బిక్షపతి, చకిలం దయాకర్, మిల్కూరి శ్రీనివాస్, నిగ్గుల లింగయ్య, యాకూబ్ పాషా,



కిన్నెర కృష్ణమూర్తి కాంగ్రెస్ నాయకులు బాలసాని రమేష్, పుల్లూరు శ్రీనివాసరావు, బొల్లం రాజిరెడ్డి, తడక శ్రీకాంత్, డా,,మౌటం కుమారస్వామి, మాట్ల రమేష్ ,పోడేటి బిక్షపతి, చెరిపల్లి రామచంద్రం పుల్ల శోభన్, దూడ శ్రీకాంత్, పోరండ్ల రమేష్ పల్లె సమ్మిరెడ్డి అనిల్ మారేపల్లి మహేష్ ,పాక చంద్రమౌళి, మొండెద్దుల నాగరాజు శనిగరపు రమేష్ ,మాట్ల రాజేష్ మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య మార్కెట్ మరియు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

తల్లాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 25

వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో తల్లాడ మండలం రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు వల్ల వరి పత్తి పంటలు తీవ్రంగా నష్టపోయి రైతు ఆరుగాలం శ్రమించి పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలు వల్ల తీవ్ర నిరాశతో నిస్రులతో ఉన్న రైతును నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని, అంతేకాకుండా భూభారతి వల్ల చిన్న సన్నకారు రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటదని చెప్పుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు మండల కార్యాలయాల్లో భూభారతి అమలు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం గానీ



ప్రభుత్వ అధికారులు కానీ ముందుకు వచ్చే పరిస్థితి కనపడటం లేదు. దీనివల్ల చిన్నారి రైతులు చాలా నష్టపోతున్నారని ఈ భూభారతి సైట్ను వెంటనే మార్పులు చేర్పులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, మిర్చి రైతులకు కూడా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఇంకా నష్టపోయే పరిస్థితులలో ఇటు వాతావరణం కానీ అటు ప్రభుత్వ నిర్ణయాలు కానీ అంతే ఉండటంతో రైతాంగం మొత్తం కూడా ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితులలో ఉన్నారు, రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటది అంటారు ఈరోజు రైతు పరిస్థితి బాలేదు అదే విధంగా రైతు కూలీ పరిస్థితి మరీ దీనంగా ఉంది వెంటనే ప్రభుత్వం నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను రైతు కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తల్లాడ మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మండల నాయకులు నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య చల్ల నాగేశ్వరావు కళ్యాణ కృష్ణయ్య షేక్ మస్తాన్ సత్తెనపల్లి నరేష్ పులి వెంకట నరసయ్య మన్నేపల్లి రామారావు మన్నేపల్లి అర్జున్ రావు, కర్లకంఠ శ్రీను నారికొండ రవి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్

**- రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం 200 కోట్ల రూపాయలతో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను నెలకొల్పుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయమును సందర్శించి విద్యార్థులతో సంభాషించి గురుకులంలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి వారికి అదనంగా కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించిన విద్యాలయ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు విద్యాశాఖను ముఖ్యమంత్రి వద్దనే ఉంచుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా రాష్ట్ర మంత్రిగా గురుకుల విద్యాసంస్థలో చదువుకుంటున్న విద్యార్థులకు అందిస్తున్న విద్యా మరియు భోజన, వసతి సౌకర్యాలను



విద్యార్థులకు కరచాలనం చేస్తున్న మంత్రి లక్ష్మణ్...

నేరుగా తెలుసుకోవడానికి వచ్చానని అన్నారు. ఈ గురుకులంలో బట్టలు ఆరవేయడానికి ప్లాట్ ఫామ్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు ఇతర రిపేర్ల కోసం 15 లక్షలు మొత్తం 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా రాష్ట్రంలో ఒక్కొక్కటి 200 కోట్లతో 25 ఎకరాల సువిశాల స్థలంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని అందులో %ాషిర,ఎషి%, మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య భోజన వసతి కల్పిస్తామని అన్నారు. గురుకుల విద్యాలయాల్లో చదివే విద్యార్థులు ఐఐటీ, ఐఐఎం లాంటి గొప్ప విద్యా సంస్థలలో ప్రవేశం పొందుతున్నారని అందుకు గురుకుల విద్యాసంస్థల అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. గురుకుల విద్యా సంస్థలలో బడ్జెట్ పరంగా సమస్యలు రాకుండా చూస్తామని టీచింగ్ మరియు నాన్ స్టిచ్చింగ్ స్టాఫ్ సాలరీకి ఇలాంటి సమస్య రాకుండా చర్యలు చేపడతామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆలోచనలతో డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగేందుకు పౌష్టికాహారంతో కూడిన మెనూ నిర్ణయించి అన్ని గురుకులాల్లో సంక్షేమ హాస్టల్లో మెనూ ఖచ్చితంగా అమలు చేసి భోజనం పరంగా విద్యార్థులు ఇబ్బంది రాకుండా అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో చురుగ్గా పనిచేస్తూ ప్రతిరోజు గురుకులాలు , సంక్షేమ హాస్టల్లను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రభుత్వ లక్ష్యం మేరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా చూస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ సమాచారం అందిస్తే వెంటనే అవసరమైన సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కే.హేమావతి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలంటే మంచి విద్య ముఖమని అన్నారు. ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా లోని అన్ని గురుకులాలను తనిఖీ తనిఖీ చేసి విద్యార్థులకు విద్య, భోజన, వసతి పరంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని, విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే మానసికంగా దూరంగా ఉంటారని శారీరకంగా, మానసికంగా ఎదగాలంటే క్రమశిక్షణ పాటిస్తూ తప్పక వ్యాయామం చేయాలనీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆర్ సి ఓ, డిసిఓ నరసింహచారి, విద్యాలయ ప్రిన్సిపాల్ లక్ష్మాంజలి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 25



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ కు మద్దతుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తోపాటు కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పలు కాలనీలలో ప్రచారం నిర్వహించారు. పలు వార్డులలో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రవికాంత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుస్తకాల రాహుల్, తాండ్ర సుదర్శన్ సంతు యాదవ్, మార్చాల జంగయ్య గౌడ్, దున్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూర్ లో నాగుల పంచమి వేడుకలు



ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 25:

ఏనుకూరు మండలంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి.నాగుల పంచమి అనేది హిందూ సంప్రదాయంలో ఎంతో ప్రాముఖ్యం కలిగిన పండుగ. ప్రతి ఏడాది శ్రావణ మాసం శుద్ధ పంచమి రోజున దీనిని జరుపుకుంటారు. ఈ రోజు నాగ దేవతలు పూజించడం. నాగుల పంచమి రోజున పుట్టల దగ్గర లేదా ఇంటిలో నాగ దేవత చిత్రాన్ని లేదా పాముల విగ్రహాలను ప్రతిష్ఠించి పూజిస్తారు.సాధారణంగా దాహానికి, ఆరోగ్యానికి, సంతానానికి, జీవితంలో మంగళానికి నాగార్చన చేయడం విశ్వాసం.నాగ పంచమి రోజున నాగ దేవతలను పూజిస్తే సర్ప దోషాలు, నాగ దోషాలు తొలగిపోతాయని నమ్మకం ఉంది.పూజ విధానంశ్రావణ శుక్ల పంచమి ఉదయం స్నానం చేసి వ్రతాన్ని ఆచరిస్తారు.పాము విగ్రహాన్ని , వెండి, చెక్క, మట్టి వంటి పదార్థాలతో తయారుచేసిన నాగ ప్రతిమను ప్రతిష్ఠించి పూజిస్తారు.పూజ సమయంలో పాలు, చలిమిడి, వడపప్పు, అరటి, కోడి గుడ్లు (ప్రాంతీయ అలవాట్ల ప్రకారం) నైవేద్యంగా అర్పిస్తారు.పూజ ముగిసిన తర్వాత నాగ పంచమి కథను వినడం,అలా నాగుల పంచమి వేడుకలు గ్రామ ప్రజలు జరుపుకున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్...

లోకేశ్వరం అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):



ఇటీవల మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు రామాన్వార్ నారాయణ(మాజీ సర్పంచ్ కపిల్ గారి బావ) గుండెపోటు సంభవించి హఠాన్మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ శనివారం లోకేశ్వరంలోని బాధిత కుటుంబ సభ్యుల నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కుంటాల మండల మాజీ ఎంపీపీ భోజారం పటేల్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు శంకర్ చంద్రే, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి,పిఏసియస్ చైర్మెన్ రత్నాకర్, మాజీ ఎంపీపీలు నారాయణ్ రెడ్డి,రాంచందర్, షఫీ,సుధీర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం లో నేడు లియో క్లబ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం : లియో క్లబ్ ఆఫ్ ఖమ్మం స్థాపించి యాభై వసంతాలు (1975-2025 ) పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 26 ఆదివారం సాయంత్రం ఖమ్మం లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ చైర్ పర్సన్ కుంచకర్ర నగేష్ తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ హాజరు అవుతున్నారని , ప్రత్యేక ఆహ్వానితులుగా ఖమ్మం కార్పొరేటర్ కమర్తపు మురళి , ప్రోగ్రామ్ అడ్వైజర్ వెంపటి లక్ష్మి నారాయణ%ఎ%, ఆర్గనైజ్ కమిటీ బాధ్యులు సి. హెచ్. రాధాకృష్ణ , కొల్లి సత్యనారాయణ , ఏ శంకర్ రావు , కే కిరణ్ తదితరులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు .

## పోచారంలోని సదానంద ఆశ్రమ వార్షికోత్సవం ఘనంగా జరిగాయి



సంగారెడ్డి అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పోచారం గ్రామంలోని సదానంద ఆశ్రమ వార్షికోత్సవం శనివారం వైభవంగా జరిగినది. శ్రీ శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ యొక్క కార్యక్రమానికి మండలాలలోని వివిధ ప్రజలు ఘనంగా హాజరయ్యారు. అలాగే ఈ సందర్భంగా రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఉన్నటువంటి భక్తులు బారులు తీరారు. ఇలాంటి అప్పుడు వార్షికోత్సవం వైభవంగా జరగడం విశేషమని జ్యోతిర్వాస్తు వ్యవస్థాపకులు తెలపడం జరిగినది. సిద్ధాంతి గారి ఆధ్వర్యంలో జరిగినటువంటి పోచారం గ్రామంలో మాధవనంద సరస్వతి స్వామి ప్రత్యేక పూజలను అశేష ప్రజానీకం ఆదరించడం ఎంతో గర్వకారణం అని ఆయన తెలిపారు. ఆ యొక్క శివుడు కృప వల్ల అందరికీ మేలు జరగాలని అలాంటప్పుడు అందరూ సంతోషాలతో ఉండాలని ఆయన ఆశీర్వదించారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

మామడ మండల్ రిపోర్టర్ అక్టోబర్ 25( తెలంగాణ పత్రిక)





నిర్మల్ జిల్లా మామడ మండలం లోని బండల్ ఖానాపూర్ గ్రామానికి చెందిన పంబ ముత్యం స్వప్న గార్ల రెండవ కుమార్తె అయిన అక్షిత తన తల్లి తండ్రి చిన్నప్పటి నుండి వ్యవసాయం చేస్తూ కష్టాన్ని చూసి గవర్నమెంట్ స్కూల్లో చదివి రైతు కుటుంబానికి చెందిన అక్షిత ఇటీవలే విడుదలైన ఎంబిబిఎస్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ మహబూబాబాద్ లో సీటు సాధించింది అదేవిధంగా గ్రామంలో మొట్ట మొదటి సారిగా ఎంబిబిఎస్ సీటు సాధించిన అక్షిత ను గ్రామస్తులు సంతోషం తో ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినికి గ్రామ లోని అంబేద్కర్ యూత్ సభ్యులు విడిసి పెద్దలు శనివారం రోజున అక్షిత కు తన తల్లి తండ్రి కి సాల్వతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుమలేష్ ముత్యం శ్రీను ముత్యం సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలించే వ్యక్తి అరెస్ట్




పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

ఒడిశా రాష్ట్రం నుండి అక్రమంగా గంజాయి తెచ్చిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లా వాసి సంతోష్ మధుకర్ చవాన్ (34) అనే వ్యక్తి తన సంచిలో 10 కిలోల ఎండు గంజాయిని బట్టల మధ్య దాచుకుని ముత్తంగి గ్రామ శివారులోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్ 3 వద్ద సర్వీస్ రోడ్ పక్కన కూర్చున్నాడు. నమ్మదగిన సమాచారంతో ఎస్ఐ ఎన్.రాజు తన సిబ్బందితో అక్కడ మాటువేసి, సంతోష్‌ను పట్టుకున్నారు. విచారణలో అతను ఒడిశాలోని ఖుర్దా గ్రామానికి చెందిన సురేష్ బేహర అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు విక్రయించాలనే ఉద్దేశంతో తెచ్చినట్లు తెలిపాడు. పోలీసులు అతని వద్ద నుండి 10 కిలోల గంజాయి మరియు ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ ఎం.డి. ఆసిఫ్ అలీ కేసు నమోదు చేసి, విచారణ అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# పెబ్బేరులో ఘనంగా 73 అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వాముల మాలధారణ

పెబ్బేరు, అక్టోబర్ 25 (తెలంగాణపత్రిక):

శబరిమల అయ్యప్ప స్వామి అనుగ్రహం కోసం కార్తీక మాస పర్వదినం సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం మాలధారణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 73 అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వాములు మాలధారణ చేయగా, మొత్తం 213 అయ్యప్ప భక్తులు స్వాములు దీక్ష స్వీకరించారు. అయ్యప్ప దీక్షకు వసతులు, ఏర్పాట్లు ఆలయ కమిటీ సభ్యులు సక్రమంగా చేశారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు కార్తీక మాసం నుంచి మకరజ్యోతి జనవరి 14వ తేదీ వరకు దేవాలయంలో నిత్య అన్నదానం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ లలితా త్రిపురసుందరి దేవి అమ్మవారికి నైవేద్యం



సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు వైనమోని మహేష్ స్వామి-సరిత దంపతులు



అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు మరియు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. వారిలో శ్రీనివాసులు స్వామి, ఈశ్వర్ స్వామి, శ్రీనివాస్ గౌడ్ స్వామి, శ్రీరాముడు స్వామి, హనుమంత్ రెడ్డి స్వామి, వీర బొజ్జ స్వామి, మధు స్వామి, కె. పరశురాముడు స్వామి, వెంకటరాములు స్వామి, ఎల్లారెడ్డి స్వామి, తిరుపతి స్వామి తదితరులు ఉన్నారు.

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

-స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై సీఈఓ నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా



మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ




ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సలీం, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప శిల్పకళా నైపుణ్యం అద్భుతం: త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

రామప్పలోని ప్రతి ఒక్క శిల్పం ఆనాడు నిర్మించిన కాకతీయుల కళ నైపుణ్యానికి అద్దం పడుతుందని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ పేర్కొన్నారు. వరంగల్ లో ఉన్న పర్యాటక క్షేత్రాలను వీక్షించడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ దంపతులు హన్మకొండ, నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు . ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ఆర్డి శ్రీ సి. ప్రభాకర్ పుష్ప గుచ్ఛముతో ఆహ్వానం పలికారు . అనంతరం ములుగు జిల్లాలోని వెంకటపురంలోని పాలంపేట గ్రామములోని రామప్ప దేవాలయాన్ని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సందర్శించారు . ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే



శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు . చైర్మన్ హేమంత్ వర్మ మాట్లాడుతూ రామప్ప శిల్పాలలో కళాత్మక వైభవం ఉట్టిపడుతున్నట్లు నిర్మించారని అన్నారు . యునెస్కో గౌరవం దక్కిన రామప్ప రాతిపై చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందని పేర్కొన్నారు . చరిత్ర భవిష్యత్ తరాలకు ఎన్నో అంశాలను తెలియజేస్తుందని చెప్పారు. జీవకళ ఉన్న



శిల్పకళాకృతులకు మరో రూపమే రామప్ప అని కితాబు నిచ్చారు. ఎంతో ఘన చరిత్ర గల రామప్పను సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం లక్నవరం సస్పెన్షన్ వంతెన పై విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డి .ఈ ఆపరేషన్ ములుగు పులుసం నాగేశ్వర్ రావు, ఏడిఈ వేణు గోపాల్ , విజిలెన్స్ ఎస్ఐ పురుషోత్తం, ఏ.ఈ రమేష్, కిషోర్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# పేదరికంలో ఎదిగిన విద్యాకుసుమం

-తల్లితండ్రుల సహకారంతో ముందుకు సాగుతున్న నిహారిక

-ముగ్గురు కుమార్తెలు సైతం విద్యలో ముందంజ

-సాగర్ సిమెంట్స్ఆర్థిక సహకారం

-తన తండ్రి సహకారం మరువలేనిది

మఠంపల్లి, అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక)

చదువులరాణి తల్లితండ్రుల సహకారంతో ఆచిన్నారి పదవతరగతిలో పాఠశాల ప్రథమస్థానంలోనిలిచి అందరి మన్ననలు పొంది శనివారం మఠంపల్లి సాగర్ సిమెంట్స్ వారు అవిద్యార్థిని ఉన్నత



చదువులకోసం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన పీక్కిలి వెంకటరామారావు, కుమారిల మూడవ కుమార్తె నిహారిక తన స్వంత గ్రామమైన చౌటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జరిగిన పరీక్షలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రస్తుతం నాగార్జున సిమెంట్స్ కళాశాల లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతూ ఉంది. ఈసందర్భంగా బాలిక తండ్రి పీక్కిలి వెంకట రామారావు మాట్లాడుతూ తనకు ముగ్గురు కుమార్తెలు అందరూ చదువులో దిట్టలని తన చిన్న కుమార్తె నిహారికను ఎంతో కష్టపడి చదివిస్తున్నానని నాశాయశక్తుల కష్టపడి చదివి స్తనని నాజీవిత లక్ష్యం అని సాగర్ సిమెంట్స్ వారికి ధన్యవాదములు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

-మాజి పార్లమెంట్ సభ్యులు సోయంబాపు రావు

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 25 :-

స్థానిక సంస్థల ఎన్నికలకు బోథ్ మండల పరిధిలోని కార్యకర్తలందరినీ సిద్ధం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రసీనియర్ నేత, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు పిలుపునిచ్చారు ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా తాజా రాజకీయ పరిణామాలపై, డిసిసి ఎంపిక, స్థానిక సంస్థల్లో పార్టీ పరిస్థితి పై సమాలోచనలు



జరిపారు బోథ్, సోనాల తనకు రెండు కండ్లని ఉమ్మడి మండలంలోని పార్టీ కార్యకర్తలందరికీ కాపాడుకుంటానని నుంచి హామీ ఇచ్చారురాష్ట్ర ప్రభుత్వం దండారి చెక్కులు తొందరగా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, ఆదివాసి గ్రామంలో పొలం బాట ద్వారా వ్యవసాయానికి దారులు వేయలని తెలిపారు నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆత్రం సుశీల మాజీ ఎంపీ గారికి శాలువతో సన్మానించి తనకండగా కాంగ్రెస్ పార్టీ నిలబాడలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ అప్ప తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తి దారుల మోతె సొసైటీ లో అక్రమాలు

**-అందినకాడికి దండు కుంటున్న చైర్మన్**

**-ప్రశ్నించిన డైరెక్టర్ పై కేసు నమోదు**

మోతె అక్టోబర్ 25 శనివారం

రైతు ఉత్పత్తి దారుల సొసైటీ మోతె లో అక్రమాలు జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది పలువురు రైతులు తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా సొసైటీ ఆదాయం దండు కుంటున్న చైర్మన్ బొక్క ఉపేందర్ రెడ్డి ని నిలదీసిన డైరెక్టర్ పై కేసు నమోదు చేయడం తో రైతు ఉత్పత్తి దారుల సొసైటీ లో జరిగిన అవినీతి భాగోతం బట్టబయలైందని సొసైటీ సభ్యులు ఆరోపించారు గడిసిన సంవత్సరం క్రితం మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలకు చెందిన సుమారు 300 మందితో రైతుల తో ఉత్పత్తి దారుల సొసైటీ ని ఏర్పాటు చేసుకొని 10 మంది తో ఆఫీస్ బేరర్లు ఎన్నుకొని సొసైటీ ని నడిపిస్తున్నప్పటికి గడిచిన సంవత్సరం లో పెట్టిన పెట్టుబడి వచ్చిన ఆధాయం లోని అయిన ఖర్చులు వివరాలు చెప్పాలని చైర్మన్ ను నిలదియగా కమిటీ లో మీరు లేరంటు బుకాయిస్తూ మీకు దిక్కున్న చోట చెప్పుకొమ్మని అడిగిన వారిపై అధికారం అండతో అక్రమ కేసులు



పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం రైతులందరి భాగస్వామ్యం తో ఏర్పాటు చేసిన సొసైటీ లో ఒక్కరి పెత్తన్నం తో సుమారు గా 9లక్షల 50వేలకు పైగా లెక్కలు చెప్పకుండా ధర్జాగా సొసైటీ సొమ్మును దోచుకోవడం జరుగుతుందని పలువురు రైతులు చర్చించుకుంటున్నారు డైరెక్టర్లు లెక్కలు చెప్పాలని కోరిన పట్టించుకోవడం లేదని సంస్థ అధికారులు స్పందించి మోతె రైతు ఉత్పత్తి దారుల సొసైటీ రైతులు రైరెక్టర్లు మాకు న్యాయం చేయాలని వేడుకొంటున్నారు.

**అండెం నారాయణ సొసైటీ డైరెక్టర్**

వివరణ సొసైటీ లో రైతులందరి భాగస్వామ్యం తో





పెట్టుబడి పెట్టి సొసైటీ నడిపించడం జరుగుతుంది చైర్మన్ ఉపేందర్ రెడ్డి గడిచిన సంవత్సరం కాలం నుండి జరిగిన లావ దేవీలు ఎలాంటి లెక్కలు చూపించడం లేదని ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాము సొసైటీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి వివరణ సంస్థ ప్రారంభించిన నాటి నుండి ఏ ఒక్క సభ్యులు కానీ డైరెక్టర్ కానీ ఒక్క రూపాయి ఇవ్వలేదని సుమారు 3వందల మంది సభ్యులకు సభ్యత్వం నమోదుకు ఒక్కొక్కరికి 2వేల చొప్పున 6లక్షల రూపాయలు ఖర్చు చేసి సొసైటీ ని నిలబెట్టటం జరిగింది

# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

**-చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి**

జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 మెదక్

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు.ఇందులో కేటగిరి A లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు



కాబడిన వారు, కేటగిరీ C లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ D లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి A జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి C, క్యాటగిరి D లలోని ఓటర్లను కేటగిరి A కు మ్యాపింగ్



చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని ఆయన మాట్లాడుతూ....స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా... దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ వీసీ లో అదనపు కలెక్టర్ నగేష్ లోమ్, ఆర్డీ వో లు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ లు, కలెక్టరెట్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు

# కళాకారులను ప్రభుత్వం గుర్తించాలి....

**-సకల కళ డైరెక్టర్ కాత్లే శ్రీధర్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 25 :-

అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా గుడిహత్నూర్ మండలం తోషం గ్రామానికి చెందిన కళాకారులు మేశ్రమ భగవాన్ దాస్ రాములును ఘనంగా శాలువతో సత్కరించారు..... ఈ సందర్భంగా ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ.... ఆదివాసి బిర్ధ్ గోండు జాతికి చెందిన కిక్రీ వాయిద్యాకరులు మేశ్రం భగవాన్ దాస్ మరియు సెద్మకి రాములు తమ చిననటి నుండి కిక్రి వాయిద్యాన్ని నేర్చుకొని అదే వృత్తిగా కొనసాగుతూ కొన్ని ఏళ్ల నుండి జీవనాన్ని సాగిస్తున్నారు... కానీ ఇంతవరకు ప్రభుత్వ నుండి ఎలాంటి లబ్ది



తీసుకోలేదు. మరి కొంతమంది కళాకారులు పెప్రే కలికోం వంటి వాయిద్యాలు వాయించి శ్వాస కిడ్నీ సంబంధిత వ్యాధుల ద్వారా చనిపోయారు ప్రస్తుత కాలానికి వచ్చేసరికి కిక్రి వాయిద్యం కనుమరుగు అయ్యే దిశగా ఉంది కావున కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను ఒకటే వేడుకుంటున్నాము ఇలాంటి మట్టి కళారూపాలను గుర్తించి కళాకారులను ప్రోత్సహించే విధంగా 50 ఏళ్లకు పైబడిన కళాకారులకు 5000 వేల రూపాయల పెన్షన్ మరియు ఇందిరమ్మ ఇల్లు వంటి సదుపాయాలను వారికి కలిగిస్తే ఇలాంటి కళా మరింత ముందుకు వస్తుందనే మనోధైర్యంతో ముందుకు సాగి ఇలాంటి కళా నైపుణ్యాలను మరింత పెంచుకొని భావితరాలకు అందించే దిశగా వీరంతా ఉంటారని అన్నారు.... కార్యక్రమంలో.... తోసం పటేల్ మెస్రం. భగవాన్ దాస్ గంగుబాయి సేద్మకి రాములు బిర్ధ్ గోండు సంఘం గౌరవ అధ్యక్షుడు పెందుర్ ఆనంద్ రావు మాజీ సర్పంచ్ కుమ్రా శంభు సత్యమ్మ రుక్మిణి బాయి యువ నాయకులు గేడం సీతారాం కళాకారుడు నరేష్ చంద్రకాంత్ గణేష్ రమేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...

# సంగారెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు, షాది ముబారక్ చెక్కులను పంపిణీ







**-చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ పంపిణీ చేశారు**

**-టీజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి.**

**-సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.**

సంగారెడ్డి అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి పట్టణం లోని పీఎస్ఆర్ గార్డెన్ లో శనివారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, సీఎంఆర్ చెక్కులు అలాగే షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పెండింగ్లో ఉన్న ఈ తొందరగా అయ్యేలా చూడాలని మంత్రి గారికి విన్నవించారు. ఎప్పటికప్పుడు చెక్కులను అందజేస్తే రైతులకు గాని వ్యవసాయదారులకు అందరికీ ఉపయోగపడతాయని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న 11మంది పైన కేసు నమోదు.



న్యాల్ కల్ మండలం పత్రిక ప్రతినిధి తెలంగాణ పత్రిక అక్టోబర్ 25,

నమ్మదగిన సమాచారం మేరకు న్యాల్ కల్ మండలం, రాజోల ల గ్రామంలోని జర్నప్ప వ్యవసాయ క్షేత్రంలో చెరుకు తోటలో జూదం ఆడుతున్న 11 మంది జూదరులను నేడు అర్ధరాత్రి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై సుజిత్ తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన 11 మంది వ్యక్తులు జూదం ఆడుతుండగా వారి వద్ద నుండి రూ:1,80,000 నగదుతో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.

## యువకుల బైక్ స్టాంట్స్ తో వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం.

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పట్టణంలో కొంతమంది యువకులు బైకుల పై స్టెంట్స్ వేస్తూ రోడ్డుపై తోటి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించారు. శుక్రవారం నాడు రాత్రి ద్విచక్ర వాహనాలపై యువకులు స్టాంట్స్ వేస్తూ తోటి ప్రయాణికులను భయాందోళనకు గురి చేశారు. జాతీయ రహదారిపై అతివేగంగా ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఇబ్బందికరంగా యువకులు బైకులపై స్టాండ్స్ వేస్తూ కేరింతలు కొడుతూ ప్రమాదాలు జరిగే విధంగా ప్రవర్తించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. చిన్న చిన్న దానికి పెద్ద చలాన్లు విధిస్తూ వాహనదారులకు ఇబ్బంది పెడుతున్న పోలీసులు ఇలాంటి గంజాయి బ్యాచ్ కి బుద్ధి చెప్పాలని వాహనదారులు కోరారు.పోలీసులు వెంటనే ఇటువంటి కీచకులపై చర్యలు తీసుకొని కటకటాల్లోకి నెట్టాలని కోరారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జినుకల కృష్ణ యాదవ్



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 25.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామములో ఇటీవల కళ్ళెం బిక్షం భార్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు జినుకల కృష్ణ ,5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో,అరూర్ బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొడతాల నాగరాజు,మర్రి వెంకటేష, జక్కిడి శ్రీనివాస్, బాసని శ్రీనివాస్, బత్తిని నాగేష్,బండ నరేష్,జినుకల సాలయ్య, పోలేపాక మధు ,ఓరుగంటి మధు,యాటా చైతన్య మరియు పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు యూత్,సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అనవసరంగా 100కి డయల్ చేస్తే కఠిన చర్యలు



జహీరాబాద్ నియోజకవర్గం పత్రిక ప్రతినిధి,తెలంగాణ పత్రిక అక్టోబర్ 25,

శుక్రవారం రోజు రాత్రి లచ్చు నాయక్ తండ కు సంబంధించిన మోహన్ సింగ్ తండ్రి నారాయణ, వయసు 38 సంవత్సరాలు, కులము లంబాడ, అను వ్యక్తి తాగిన మత్తులో చాలా సార్లు 100 నెంబర్ కు కాల్ చేసి న్యూసెన్స్ చేయడంతో ఆతనిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ఈరోజు గౌరవ తహసిల్దార్ మరియు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జహీరాబాద్ గారి ముందు ప్రొడ్యూస్ చేసి బై%శీ%డోవర్ చేసి మరల ఈ విదంగా చేసినచో 6 నెలల జైలు లేదా 5 లక్షల రూపాయలు జరిమానా విడించడం జరుగుతుందని తెల్పి 6 నెలల కాలానికి సత్ప్రవర్తన కొరకు బాండ్ తీసుకొవడం జరిగింది. ఈ విధంగా అనవసరంగా 100 నెంబర్ కు కాల్ చేసినచో చట్ట రీత్యా తగు చర్య తీసుకోబడునని తెలియజేయడం జరిగింది.యం. కాశీనాథ్ ఎస్.ఐ జహీరాబాద్ రూరల్

## శ్రీ కోదండ రామాలయంలోని కొలువైన దేవతామూర్తులు

-ఈనెల 26 నుండి 28 వరకు శ్రీ రామ యజ్ఞ మహోత్సవాలు



నేరేడుచర్ల : అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల లోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో కార్తీకమాసం సందర్భంగా శ్రీ రామ యజ్ఞ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ శనివారం తెలిపారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఈనెల 26న ఆదివారం దాతల సహకారంతో ఏర్పాటుచేసిన స్వామివారి నూతన ఉత్సవ విగ్రహాలు రామ దండం ఉదయం7-00 గంటలకు పాత రామాలయం నుండి గుడి ఆవరణలోకిఊరేగింపు గా తీసుకొని రావడం,రామదండానికి అభిషేకం,స్వామివారికి నూతన వెండి యజ్ఞోపవీతం,ఆంజనేయ స్వామికి మకర తోరణం కిరీటం గధ సమర్పణ రెండవ రోజు 27 న సోమవారం రామదండానికి అభిషేకం రాముల వారి నూతన ఉత్సవ విగ్రహాలకి గులాబీ పూలతో అష్టోత్తర పూజ,మూడవ రోజు 28న మంగళవారం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచన ఆంజనేయ స్వామి కి పంచామృత అభిషేకాలు అరటికాయలతో అలంకారం అనంతరంశ్రీరామ యజ్ఞం ,గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో ఉండాలని రామరక్షా మన మీద ఉండాలని రామదండానికి విశేష అభిషేకాలు హెూమం అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోదండ రాముడి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నర్సంపేట/దుగ్గొండి అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక



చలపర్తి గ్రామానికి చెందిన ఉల్లేరావు కర్రె సారయ్య ముస్కు చిన్న సారయ్య గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందగా మృతుల కుటుంబ సభ్యులను పరమార్శించి రెండు కుటుంబాలకు చెరో 75 కిలోల బియ్యం బిఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్వర్యంలో అందించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో చలపర్తి బిఆర్ ఎస్ గ్రామ పార్టి ముఖ్యనాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు పాల్గొనడం జరిగింది,ఈ యొక్క ఆర్థిక సహాయానికి సహకరించిన చలపర్తి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరికీ మన యొక్క పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం పార్టీ కార్యకర్తలకు ఎలాంటి అపద వచ్చిన ఇలాగే ముందుకు వచ్చి తమ వంతు సహాయం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం...

## ఏడుళ్ల బయ్యారంలో రాష్ట్ర, జాతీయ స్థాయి అండర్-17 కబడ్డీ పోటీలు ఏర్పాట్ల పరిశీలన



పినపాక, అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక)

నవంబర్ 8, 9, 10 తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడుళ్ల బయ్యారంలో జరగనున్న రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పాఠశాలల అండర్-17 బాలబాలికల కబడ్డీ పోటీల ఏర్పాట్లను జిల్లా పాఠశాల క్రీడల కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు క్రీడా మైదానం, వసతులు, పాల్గొనే విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, పామర్తి శ్రీనివాస్, సాగర్, పి.అనిల్ కుమార్, ఆదినారాయణ, వరలక్ష్మి, రాములమ్మ, పినపాక విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య, రాష్ట్ర-జాతీయ క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరన్న, కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పినపాక మండల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గ్రామీణ నిరుద్యోగయువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం..

మఠంపల్లి, అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక)

గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా హుజూర్ నగర్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. తాము తలపెట్టిన జాబ్ మేళా విజయవంతమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని భావించామని, అందుకే హుజూర్నగర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో ఈ జాబ్ మేళాను నిర్వహించినట్లు చెప్పారు. శనివారం అయన సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించలేదని, తెలంగాణలోనే ఇది అతి పెద్ద జాబ్ మేళా అని అన్నారు. దీనివల్ల హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలు,ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని, కంపెనీలు అక్కడికక్కడే ఉద్యోగాలలో నియమిస్తూ ఆఫర్ లెటర్లు కూడా ఇచ్చాయని తెలిపారు. నీళ్ల ,నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై తెలంగాణ వచ్చిందని, దానిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల



కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ,అందులో భాగంగా ఇప్పటివరకు ప్రభుత్వ రంగంలో 75 వేల ఉద్యోగాలు కల్పించామని, ప్రైవేట్ సెక్టార్లో సైతం పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ జాబ్ మేలాను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే మెగా జాబ్ మేళాలో సుమారు 275 కంపెనీలు పాల్గొని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, ముఖ్యంగా డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ, సింగరేణి కాలరీస్ సహకారంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఐటి, సర్వీస్ సెక్టార్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, ఫార్మా, సిమెంట్ తదితర కంపెనీలన్నీ హుజూర్నగర్ కు వచ్చి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నాటికి జాబ్ మేళాకు 40,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రెండు రోజులపాటు జాబ్ మేళా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి



నిర్ణయం మేరకు నిర్ణయించడం జరిగిందని అందుకు తగ్గట్టుగానే అభ్యర్థులకు భోజన ,వసతి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అభ్యర్థులందరూ ప్రశాంతంగా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని అన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్రెడ్డి ,సింగరేణి కాలరీస్ సంస్థ హెచ్ఆర్ మేనేజర్ చంద్ర మాట్లాడారు . మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎస్పీలు, అదనపు కలెక్టర్ సీతారామ రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంత్రి ఆయా కంపెనీల ద్వారా ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్ లను అందజేశారు.

## గో రక్షక్ ప్రశాంత్ దాడి ఖండిస్తూ హిందూ జగృతి

- సుభాష్ చౌరస్తాలో నిరసన
-పశు సంరక్షణ చట్టం ఉల్లంఘనకు శిక్ష తప్పదు
-ప్రశాంత్ పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే ఎన్కౌంటర్ చేయాలి
-పెబ్బేరు హిందు టైగర్ పెబ్బేరు పట్టణం

వనపర్తి జిల్లా అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):

గో రక్షక ప్రశాంతపై జరిగిన దాడిని ఖండిస్తూ వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో హిందూ జాగృతం సభ్యులు అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హిందూ కార్యకర్తలు మాట్లాడుతూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించే



వరకు గోమాతకు రక్షణ లేకుండా ఉంటుందని. వెంటనే గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గోరక్షకు ప్రశాంతపై దాడి చేసిన ఎంఐఎం పార్టీ కార్యకర్తను నిజాంబాద్ లో జరిగిన రియాజ్ ఎన్కౌంటర్ లాగే ఎంఐఎం కార్యకర్తపై కూడా ఎన్ కౌంటర్ చేయాలని పెబ్బేరు హిందు కార్యకర్తలు తెలియజేశారు. అలా చేయకుండా ప్రభుత్వం



ఎంఐఎం గుండాలకు సపోర్టుగా ఉంటే ఎంఐఎం గుండాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు హిందూ జాగృతం సభ్యులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థులకు దిశనిర్దేశం





-బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నల్లబెల్లి అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

రాణా ప్రతాప్ రెడ్డి 30 రోజుల పర్యటనలో భాగంగా నల్లబెల్లి మండలం ముచ్చింపుల ఎంపీటీసీ పరిధి పర్యటన,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు దిశ నిర్దేశం చేయడం జరిగింది.ప్రతి గ్రామంలో నాయకులు,కార్యకర్తలు బూత్ స్థాయి నుండి పార్టీ నీ బలోపేతం చేసి ఎన్నికలకు సిద్ధం కావాలి, గ్రామ పంచాయతీల అభివృద్ధికై నిధులను ఇస్తున్నది ప్రియతమ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం,పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి సమన్వయంతో పని చేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి.రాణా ప్రతాప్ రెడ్డి భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో ముచ్చింపుల గ్రామ బూత్ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి అధ్యక్షతన ముచ్చింపుల ఎంపిటిసి స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని,మాట్లాడుతూ.. ఈరోజు గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే ,అందులో భాగంగా కరోనా నుంచి ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేస్తున్నది..రైతు వేదికలు ,పల్లె ప్రకృతివనం,వైకుంఠదామలు, టాయిలెట్స్, ఎరువుసబ్సిడీ, పీఎం విశ్వకర్మ,ముద్రలోన్స్, సిసి రోడ్లు ,వీధిలైట్లు ,అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని వివరించారు.. అదేవిధంగా ఈరోజు దేశ రక్షణలో కూడా మన దేశం చాలా సురక్షితంగా ఉన్నది మొన్న జరిగిన పహల్గాం దాడిలో కూడా చర్యకు ప్రతి చర్య పాకిస్తాన్ వారి ప్రాంతాలలో నడిబొడ్డున బాంబులు పేల్చి వాళ్ళ స్థావరాలను మట్టి పెట్టిన ఘనత మన ప్రియతమ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ కే దక్కుతుందని తెలిపారు ..అదే విధంగా ఆర్థికంగా దినదినాభివృద్ధి జరుగుతూ అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా ఈరోజు నాలుగో స్థానానికి ఆర్థికంగా చాలా స్ట్రాంగ్ గా రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్నది అన్నారు..తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం పదేళ్లు పాలించి ఏదో మాయ మాటలు చెప్పి తన పది సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకున్నది తప్ప రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించలేదు ..ఈరోజు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు అని 420 అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా ప్రజలకు నెరవేర్చలేదు .. కాబట్టి ఇప్పుడు కేవలం బీజేపీ పార్టీ మాత్రమే దేశం, రాష్ట్ర స్థానిక గ్రామాలలో ప్రతి ఆర్థిక సంక్షేమ పథకం కేంద్ర ప్రభుత్వానిదే కాబట్టి రాష్ట్ర ప్రజలందరూ కూడా రేపు రాబోయే స్థానిక ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచు ,వార్డ్ మెంబర్లను మన భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి మన గ్రామాలను చాలా సుభిక్షంగా దినదినాభివృద్ధి పరంగా మన గ్రామాలను అభివృద్ధి వైపు నడిపించుకుందామని అన్నారు.పోటీ చేసే అభ్యర్థులు, కార్యకర్తలు అందరూ సమన్వయం చేసుకొంటూ గెలుపు లక్ష్యంగా పని చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ బచ్చు వెంకటేశ్వర్ రావు , మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్ ,ప్రధాన కార్యదర్శి గుగులోతు తిరుపతి ,కార్యదర్శి గుంపుల రాజు ,సీనియర్ నాయకులు వల్లే పర్వాతలు , కక్కెర్ల సమ్మయ్య , బోట్ల ప్రతాప్ ,ముచ్చింపుల తండా బూత్ అధ్యక్షులు ఆడెపు సతీష్ ,పార్టీ నాయకులు ధర్మారం క్రాంతికుమార్ ,బత్తిని మల్లికార్జున్ ,శ్రీరాముల శంకరయ్య,కక్కెర్ల చేరలు ,దొమ్మటి బచ్చలు తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నాగుల చవితి పర్వదినం సందర్భంగా పూజల్లో పాల్గొన్న

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాత పాల్వంచ,గడియ కట్టలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం, ప్రాంగణంలోని,నాగేంద్ర స్వామి పుట్టలో,భక్తులు పాలు పోసి పూజలు చేశారు.ఈ పూజా కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి,దంపతులు పాల్గొని పూజలు చేశారు. అంతకుముందు శిరిడి సాయిబాబాకు దేవాలయం పూజారి,దాసోజు సతీష్ ఆచార్యులు,ఆధ్వర్యంలో పూజలు చేశారు.ఈ



పూజల్లో,కొత్వాల, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో షిరిడి సాయిబాబా దేవాలయం వ్యవస్థాపకులు ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు,పాశం నాసరయ్య, ముదిగొండ శ్రీను,కట్టా నరసింహారావు,వనమా



సత్యనారాయణ,పాశం నరసింహారావు,పాశం గోపాలరావు, లోగాని వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది వేడుకలను ఘనవిజయవంతం చేయండి

**– సరెడ్డి పుల్లారెడ్డి పిలుపు**

పినపాక,, అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక)

డిసెంబర్ 26న ఖమ్మంలో జరగబోయే సిపిఐ శతాబ్ది ముగింపు మహాసభను చరిత్రాత్మకంగా విజయ వంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పినపాక మం డల సిపిఐ కార్యవర్గ, ముఖ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ, ఈ సభలో సుమారు ఐదు లక్షల మంది పాల్గొననున్నారని తెలిపారు. సిపిఐ 100 ఏళ్ల చరిత్ర, పోరాటాలను గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగిం చాలన్నారు.



ఒకవైపు ప్రచారం కొనసాగిస్తూ, సభ విజయవంతం కోసం అవసరమైన నిధులు సమ కూర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా జనసే వదళ్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు శిక్షణా శిబి రాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.రాజా, ఇతర జాతీయ నాయకులు, సుమారు 40 దేశాల ప్రతి నిధులు హాజరవనున్నారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, రైతులు, కర్షకులు, గిరిజనులు సహా అన్ని వర్గాల ప్రజలు సన్నద్ధం కావా లని పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గడ్డం మనోహరాచారి, పత్తిపాటి నాగేశ్వరరావు, తంగిల్లపల్లి వెంకన్న, మన్నెం ఐలయ్య, కారం సురేష్, రమేష్, పళ్ళ నాయుడు, వెంకటేశ్వర్లు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో ఘనంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం

చిట్యాల, అక్టోబర్ 25( తెలంగాణ పత్రిక):

పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు శనివారం రోజు ప్రతి సంవత్సరం నిర్వహించే ఓపెన్ హౌస్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెలుగు స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) డి. మల్లేష్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఓపెన్ హౌస్ ద్వారా పోలీసు వ్యవస్థ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చిట్యాల సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) జి. శ్రవణ్ కుమార్ విద్యార్థులకు పోలీసుల పనితీరు, విధులు మరియు శాంతిభద్రతల పరిరక్షణలో వారి పాత్ర గురించి వివరంగా వివరించారు.పోలీసులు



ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, , కమ్యూనికేషన్ పరికరాలు, విద్యార్థులకు ప్రదర్శించారు. వాటి పనితీరును, వాటిని ఎప్పుడు, ఎలా ఉపయోగిస్తారో వివరించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో రోజువారీ జరిగే కార్యకలాపాలు, రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలు, మహిళా భద్రత (షీ టీమ్స్), రోడ్డు భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సీఐ, ఎస్సై సహా ఇతర పోలీసు అధికారులు ఓపికగా సమాధానాలు ఇచ్చి, వారి సందేహాలను నివృత్తి చేశారు.పోలీసు వ్యవస్థ గురించి నేరుగా తెలుసుకునేందుకు ఈ ఓపెన్ హౌస్ ఒక అద్భుతమైన అవకాశం అని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో దేశానికి సేవ చేసేందుకు పౌరులు ఎలా సిద్ధం కావాలనే అంశంపై కూడా అధికారులు మార్గదర్శనం చేశారు.అలాగే విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారుఈ కార్యక్రమంలో చిట్యాల సెకండ్ ఎస్ఐ హేమలత, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పెబ్బేరు: అమర పోలీస్ దినోత్సవం సందర్భంగా ఘన రక్తదాన శిబిరం

వనపర్తి జిల్లా అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక) పెబ్బేరు:

ప్రతి సంవత్సరం అమరవీరుల పోలీస్ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం కూడా అదే ధోరణిలో, సామాజిక సేవ సానుభూతి పరిరక్షణను పెంపొందించడానికి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరంలో పెబ్బేరు హిందూ వాహిని సభ్యులు పాల్గొన్నారు. రక్తదానం చేయడం ద్వారా పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, సామాజిక సేవకు ముందుండే యువకులు మధ్య మానవీయ బంధాన్ని మరింత బలోపేతం చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేతుల మీదుగా



ప్రశంస పత్రం అందజేయడం జరిగింది. పెబ్బేరు హిందూ వాహిని నాయకులు మేము ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనడం ద్వారా సమాజానికి సేవ చేయడం మాత్రమే కాక, పోలీస్ సిబ్బందికి మన గౌరవాన్ని వ్యక్తం చేస్తున్నాం. పోలీసులు మన కోసం జీవితాన్ని అర్పిస్తుంటే, మనం కూడా వీరి సేవలను మన మార్గంలో గుర్తించాలి. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు, ఇలాంటి రక్తదాన శిబిరాలు పోలీస్-ప్రజల మధ్య నమ్మకాన్ని పెంపొందిస్తాయి. ప్రతి రక్తదానంలో ఒక జీవం రక్షించబడుతుంది. ఈ కార్యక్రమం ప్రతి ఏడాదీ మళ్ళీ నిర్వహించడం కోసం ప్రేరణ ఇస్తుంది. ఈ శిబిరంలో పాల్గొన్నవారిలో యువత, పెద్దవారూ ఉన్నారు. రక్తదాన శిబిరం విజయవంతంగా ముగిసింది, స్థానిక ప్రజలలో సానుకూల స్ఫూర్తిని సృష్టించింది. ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బంది, సామాజిక సేవకులు, యువకులు ఒకరికొకరు మరింత దగ్గరగా రావడానికి ముఖ్య వేదికగా నిలిచింది.

# బగ్లీ అయిన జిల్లా అధికారులకు సన్మానం

కామారెడ్డి ,అక్టోబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా ప్రణాళిక అధికారి మరియు జిల్లా పౌర సంబంధాల అధికారి లను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ బృందం కామారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చి కామారెడ్డి జిల్లా ప్రణాళిక అధికారిగా జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టినటువంటి రఘునందన్ తిరుమల ను ఈరోజు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి గారి అధ్యక్షతన వారి యొక్క బృందం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రీ నరాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల మరియు విధుల నిర్వహణలో టీఎన్జీవోస్ కామారెడ్డి శాఖ నిబద్ధతతో పని చేయడంతో పాటుగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తుందని.. ఉద్యోగుల విధి నిర్వహణతో పాటుగా సామాజిక బాధ్యత కలిగిన సంఘంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాన్ని గౌరవ జిల్లా ప్రణాళిక అధికారి మరియు జిల్లా పౌర సంబంధాల అధికారి గార్లకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రణాళిక అధికారి మరియు జిల్లా పౌర సంబంధాల అధికారి గార్లు మాట్లాడుతూ విధి నిర్వహణలో చిత్తశుద్ధితోపాటు ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న టీఎన్జీవోస్ సంఘం ను అభినందనలు తెలుపుతూ అందరం కలిసి పనిచేసి జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలు నిలపడంలో కృషి చేద్దాం అని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు.కోశాధికారి ఎమ్. దేవరాజు.. కేంద్ర సంఘ బాధ్యులు కె. శివకుమార్..జిల్లాఉపాధ్యక్షులు



లక్ష్మణ్, రాజ్యలక్ష్మి, ఎమ్ సి పోచయ్య రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శి రాజమణి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ సంతోష్ కుమార్. ఈసీమెంబర్లు సాయినాథ్, దత్తాద్రి మరియు లక్ష్మణ్. అర్బన్ అధ్యక్షులు కె శ్రీనివాస్ రెడ్డి, అర్బన్ సంయుక్త కార్యదర్శి లక్ష్మి నర్సవ్వ, అర్బన్ ఈసీమెంబర్ సురేఖ మరియు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# సూక్ష్మ ఆహార తయారీ పరిశ్రమల ఏర్పాటు పై మహిళలకు శిక్షణ



పినపాక, అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక)

పినపాక మండల కేంద్రంలోని స్వశక్తి మండల సమైక్య కార్యాలయంలో శనివారం ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ వ్యాపార పథకంలో భాగంగా మహిళలు మరియు లబ్ధిదారులకు ఆహార పదార్థాల తయారీ, కొర్రమీను చేపల పెంపకం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సమ్మక్క హాజరై పాల్గొన్న మహిళలకు ప్రత్యక్ష మార్గదర్శకత్వం అందించారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ యూనిట్ పథకం ద్వారా గ్రామీణ మహిళలు, సూక్ష్మ పారిశ్రామిక వేత్తలకు ఆత్మనిర్భరత కల్పించడమే లక్ష్యమని తెలిపారు.ఆహార పదార్థాల విలువ ఆధారిత ఉత్పత్తులు, చేపల పెంపకం వంటి రంగాల్లో ఉన్న అవకాశాలు, రుణ సౌకర్యాలు, మార్కెట్ అనుసంధానం వంటి అంశాలపై వివరమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకయ్య, కరకగూడెం ఏపిఎం వినోద్ క్రాంతి, పినపాక ఏపీఎం విజయ, సిసిఎస్ ప్రసాద్, సాంబశివరావు, వెంకటలక్ష్మి, వివోఏలు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వెలుగుట్ట ఈవో గా పెద్ది శ్రీకాంత్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక



ఉప్పల్ వెలుగుట్ట మల్లికార్జున స్వామి ఆలయం ఈవోగా శ్రీకాంత్ పెద్ది గారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా పెద్ది గారి శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ ధర్మకర్తల మండలి భక్తుల సహాయ సహకారాలతో తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు భక్తులు ధర్మకర్తల మండలి సభ్యులు తనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు,

# అథ్లెటిక్స్ గోల్డ్ మెడల్ విజేతలను సన్మానించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి, అక్టోబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన కామారెడ్డి జిల్లా క్రీడాకారులను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ు "కామారెడ్డి జిల్లాకు మీరు తెచ్చిన గౌరవం ప్రశంసనీయమైనది. ఇదే ఉత్సాహం, కృషి, పట్టుదలతో ముందుకు సాగి, జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా విజేతలుగా నిలవాలి" అని ఆకాంక్షించారు. అలాగే క్రీడా రంగంలో జిల్లాకు మరిన్ని విజయాలు సాధించేలా తగిన సదుపాయాలు కల్పించడానికి జిల్లా యువజన, క్రీడాశాఖ తరపున ఎంత గానో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి రంగ వేంకటేశ్వర గౌడ్, అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, సెక్రటరి అనిల్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ను గెలిపించండి




మఠంపల్లి, అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థలైన ఎంపీటీసీ జెడ్పిటిసి సర్పంచి ఎన్నికల్లో సిపిఎం వామపక్ష పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి,మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్. పిలుపునిచ్చారు శనివారం. మఠంపల్లిలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన పోరాడే వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను గెలిపించాలని ఆయన కోరారు. సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ చేసే అభ్యర్థులను ఓడించాలని వారన్నారు. నిజాయితీగా పేదల ప్రజల కోసం పనిచేస్తున్న వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క సమావేశంలో సిపిఎం మండల. కమిటీ సభ్యులు కే వెంకట్ రెడ్డి, నున్న గోపుల,లక్ష్మమ్మ జాల తిరుపతయ్య, కంటుకోటయ్య,రత్నావతి వినోద్ నాయక్.తదితరులు పాల్గొన్నారు.

## మందమూల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో సీనియర్ కాంగ్రెస్ ( బిసి )నాయకుడు గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 25తెలంగాణ పత్రిక

ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలలో సీనియర్ కాంగ్రెస్ బీసీ నాయకులు గరక సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండ వినేష్ కొంగల శ్రీధర్ శ్రీధర్ రెడ్డి బి రవి ఏరువ అశోక్ వినయ్ రెడ్డి గరిక రాజేశ్వరి శ్రీలత యాదవ్. రాజేష్ నవీన్ నరేష్ శ్రీనివాస్ మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



నేరేడుచర్ల: అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

ఈరోజు మన శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాదం విసరణ చేయడం జరిగినది అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సభ్యుడు చిన్నపల్లి శ్రీను గురు స్వామి ధర్మపత్ని వెంకటలక్ష్మి ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి కొత్తూరు వెంకటేశ్వర్లు గురుస్వామి చిట్యాల శ్రీను గురు స్వామి గ సైదిరెడ్డి గురు స్వామి మన్నేం దుర్గారావు స్వామి యారవ సురేష్ స్వామి డాక్టర్ సైదులు గురుస్వామి నటరాజ్ గురుస్వామి రామకృష్ణ గురుస్వామి పెద్దిరాజు గురుస్వామి నాగరాజు గురుస్వామి,గుంజ సురేష్,రాకేష్,తిరుపతిరావు,మచ్చ శ్రీను,సుక్కి, మరియు ఇంకొంతమంది గురు స్వాములు అయ్యప్పలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఓం స్వామియే శరణమయ్యప్ప.

## ఆకాల వర్షాల కారణంగా రైతు చేతికొచ్చిన వరి పంట నష్టం.



కోదాడ : అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక)

అకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన వరి పంట గాలివానకు కిందపడి నీటమునగడంతో కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన బల్గూరి మైసయ్య అనే రైతు 4, ఎకరాలు కౌలు చేస్తున్నటువంటి చేతికి అందిన పంట రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి గాలివానకు కిందపడి నీటమునుగడడంతో తీవ్ర నష్టం వాటిల్లడంతో ప్రభుత్వం రైతుకు ఆర్థికంగా నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే విజ్జన్నను ఆహ్వానించిన పూర్వ విద్యార్థులు



పెద్దపల్లి, జిల్లా ఆర్సి అక్టోబర్ 25 (తెలంగాణపత్రిక)

ఈ నెల 26 న ఆదివారం విజయ గార్డెన్ లో జరుగు 1975 - 76 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరు కావాలని, సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని స్టేజీపై మా బ్యాచ్ గుర్తుగా లక్ష రూపాయలతో నిర్మించిన రేకులషేడ్ ను తమరి చేతుల మీదుగా ప్రారంభించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను పూర్వ విద్యార్థులు కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న ),డాక్టర్ దూడం మధుకర్, కమలాకర్ రెడ్డి,కాసిం తో పాటు పలువురు సాధారణంగా ఆహ్వానించడం జరిగింది.

# వివేకనందుని ప్రేరణతో బి వై ఎస్ ఎస్

-యువత ఉజ్వల భవిష్యత్తులో కీలకం
-భారతీయ యువ సేవా సంఘ్ జాతీయ యువ మోర్చా అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు

సత్తుపల్లి,అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక):

దేశ అభివృద్ధిలో యువత కీలకంగా ఉన్నప్పుడే ఆ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న స్వామి వివేకానందుని ప్రేరణతో (బి వై ఎస్ ఎస్) భారతీయ యువ సేవా సంఘ్ ఆవిర్భవించిందని భారతీయ యువ సేవా సంఘ్ జాతీయ యువ మోర్చా అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు అన్నారు. దేశ ప్రధానమంత్రి ప్రధమ సభ్యుడుగా యువత ఉజ్వల భవిష్యత్తుకు బి వై ఎస్ ఎస్ శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. అనేక సంస్థల సహకారంతో బి వై ఎస్ ఎస్ కార్య ప్రణాళికలు రూపుద్దుకుంటాయని అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అనుబంధంగా సంస్థ పనిచేస్తుందనిన్నారు. యువతలో భారతీయ సంస్కృతి పట్ల అవగాహన, సేవ, దేశభక్తి, సనాతన ధర్మం,సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించడానికి పనిచేస్తుందని అన్నారు.సామాజిక సేవ ద్వారా యువత దేశ నిర్మాణంలో చురుకైన భాగస్వాములుగా మార్చడమే బి వై ఎస్ ఎస్ ప్రాథమిక లక్ష్యం. దేశవ్యాప్తంగా ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు మరియు ఇతర రాష్ట్రాలలో బి వై ఎస్ ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భారత



ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వ శాఖతో అనుబంధంగా ఉందని అన్నారు. బి వై ఎస్ ఎస్ కు మార్గదర్శకులుగా సహాయకారులుగా శ్రీ జగద్గురు విజయేంద్ర సరస్వతి స్వామిగళ్ (కంచి కామకోటి పీఠాధిపతి),డాక్టర్ మోహన్ భగవత్ ( ఆర్ఎస్ఎస్ సర్సంఘచాలక్),ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,అమిత్ షా, కేంద్ర హోం మంత్రి, పీయూష్ గోయల్, కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమల శాఖ మంత్రి, అనురాగ్ ఠాకూర్, సమాచార మరియు ప్రసార శాఖ మంత్రి,డా. సుబ్రమణ్యస్వామి (విరాట్ హిందుస్థాన్ సంఘ్ జాతీయ అధ్యక్షుడు),డా. సురేష్ ప్రభు (రాజ్యసభ సభ్యుడు మరియు ప్రధాన మంత్రి షెర్పా),యోగి ఆదిత్యనాథ్(స్ఫూర్తిదాయకం), ముఖ్యమంత్రి, సెయింట్ గోరఖ్‌పూర్ ,డాక్టర్ రామ్ విలాస్ వేదాంతి, మాజీ ఎంపీ, సెయింట్ అయోధ్య, మహంత్ నరేంద్ర గిరి (లేట్), అఖారా పరిషత్ అధ్యక్షుడు, డాక్టర్ సుధాంషు త్రివేది, రాజ్యసభ ఎంపీ,దినేష్ శర్మ, మాజీ ఉప ముఖ్యమంత్రి దిశా నిర్దేశాలతో పనిచేస్తుంది. ఆర్ఎస్ఎస్ మరియు బి వై ఎస్ ఎస్ మధ్య సంబంధం బి వై ఎస్ ఎస్ అనేది ఆర్ఎస్ఎస్ యొక్క యువజన సంస్థ మరియు ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ లో భాగం. ఆర్ఎస్ఎస్ సంస్థలలో విద్యా భారతి (విద్య), సేవాభారతి (సేవా పని), అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ విద్యార్థి సంస్థ), బజరంగ్ దళ్ (యువజన సంస్థ) మరియు విశ్వ హిందూ పరిషత్ మతపరమైన మరియు సామాజిక సంస్థ) ఉన్నాయి. యువతకు సామాజిక సేవ, నాయకత్వం మరియు భారతీయ సంస్కృతి గురించి అవగాహన కల్పించడం లక్ష్యం.2025 భోపాల్‌లో జరిగిన 'యువ సేవా సంఘం' కార్యక్రమంలో, ఆల్ ఇండియా కో-ఇంటెలెక్చువల్ చీఫ్ దీపక్ విస్పుట్ సామాజిక సేవ ద్వారా సమాజాన్ని శక్తివంతం చేయాలని దాదాపు 350 మంది యువతకు అవగాహన కల్పించిందన్నారు.2020 లో ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్ భగవత్ యువత వ్యక్తిగత ప్రయోజనాలను వదులుకుని దేశ నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. బి వై ఎస్ ఎస్ కార్యక్రమాలలో పాల్గొని దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులుగా ఉండాలని కోరారు. బి వై ఎస్ ఎస్ గురించి మరింత సమాచారం తెలుసుకోవాలనుకుంటే ఆర్ఎస్ఎస్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడికి శ్రీరామరక్ష

-కాంగ్రెస్ నాయకులు ఎగదండి మహేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 25.

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఏగదండి మహేష్ మాట్లాడుతూ అనుక్షణం పేదవాడి గురించి ఆలోచన చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకులు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క పని కూడా పేద వాడి గురించి ఆలోచన చేయలేదు ప్రతి నిమిషం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సహచర మంత్రులు ఎమ్మెల్యేలు పేదవాడికి ఎలా మేలు జరుగుతుందని ఆలోచన చేసుకుంటూ ముందుకు వెళుతుంది ఇంతవరకు చరిత్రలో పేదవాడి గురించి 200 యూనిట్ వరకు కరెంటు ఫ్రీ, ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం, పంపిణీ,



500 కే గ్యాస్ సిలిండర్, రైతులకు ఒకేదా పా రెండు లక్షల రుణమాఫీ, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల ఆర్థిక సాయం చేస్తుంది ఇప్పుడు స్థానిక ఎలక్షన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గురించి అలుపెరుగని పోరాటం చేస్తుంది గత పాలకులు ఇంతవరకు బీసీల గురించి గానీ పేదవాడి గురించి గానీ ఆలోచన చేయలేదు, గత బిజెపి ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న ఒక్కనాడు కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గురించి ఏనాడు ఆలోచన చేయలేదనీ రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని పేదవారికి కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని అన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల పై నిరంతరం తనిఖీ చెయ్యండి

-ఉప్పల్ రవాణా కార్యాలయం అధికారికి సిపిఐ వినతి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

కర్నూలు లో జరిగిన బస్సు ప్రమాదం చాలా బాధాకరమని దానికి గల కారణం ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యల నిర్లక్ష్య వైఖరి వెంటనే అలాంటి ట్రావెల్స్ మన పరిధిలో ఉంటే చట్ట పరమైన చర్యలు తీసుకోవల్ని నేడు సిపిఐ ఆధ్వర్యంలో ఉప్పల్ లో గల ఆర్ టి ఏ కార్యాలయంలో అధికారి ఏం. రవీందర్ రెడ్డి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి సత్య ప్రసాద సిపిఐ మేడిపల్లి



మండల కార్యదర్శి రచ్చ కిషన్ లు మాట్లాడుతూ కర్నూల్ సంఘటన చాలా బాధాకరమని,ఆ ప్రమాదం సంఘటనతోనైనా అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ చేసే మోసలను గ్రహించి మరోసారి ఇలాంటి ప్రమాదం జరగకుండా ఇక్కడి ట్రావెల్స్ యాజమాన్యలను పిలిపించి తగు సూచనలు చెయ్యాలని ఎవ్వరు కూడా నకిలీ రిజిస్ట్రేషన్ లేకుండా నకిలీ లైసెన్స్ గల డ్రైవర్లను పెట్టకుండా ఇతర రాష్ట్రాల పెర్మిషన్ తో ఇక్కడ నడపకుండా చెయ్యాలని అదేవిధంగా తనిఖీలు చేసి ఫిట్నెస్ లేని ట్రావెల్ బస్సులను సీజ్ చేయాలని వారు కోరారు. రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ పై నిఘా ఉంచి అవకతవకలు లేకుండా చూస్తామని దానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఉప్పల్ మండల్ సహాయ కార్యదర్శి బషీర్ అలీ కౌన్సిల్ సభ్యులు రాములు మల్లేష్ సిపిఐ Secretary కౌన్సిల్ సభ్యులు బాపు రాజు మహేష్ జి ఐలయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు

-సిఐటియు జిల్లా నాయకులుచంద్రశేఖర్

కామారెడ్డి ,అక్టోబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 26,27,తేదీలలో రెండు రోజుల పాటు జరగనున్నాయని తెలిపారు.క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగే మహాసభలలో భాగంగా మొదటి రోజు బహిరంగ సభ,రెండవ రోజు ప్రతినిధుల సభ ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం ఆశాలకు 18000 ఫిక్స్ వేతనం చెల్లిస్తామని, పియఫ్, ఈఎస్ఐ కల్పిస్తామని, ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ఏ ఎన్ ఎం, జి ఎన్ ఎం,పోస్టులలో డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పిస్తామని లేదా వేయిటేజి మార్కులు నిర్ణయిస్తామని వంటి అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోగ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ,అదనంగా చేయించిన పనులకు డబ్బులు ఇవ్వకుండా, అదనపు పని భారలను మోపుతూ ఆశాలను ఇబ్బందులకు గురి



చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర మహాసభలకు ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులతో పాటు, సీఐటీయు రాష్ట్ర నాయకత్వం హాజరు కానుందని తెలిపారు.మహాసభలలో ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు,చేసిన పోరాటాలు,సాధించిన విజయాలు,భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించుకుంటామని తెలిపారు.26 న జరిగే బహిరంగ సభకు జిల్లాలోని ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజనర్సు ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిరా రాజశ్రీ మమత భాగ్యలక్ష్మి పల్లవి కవిత లలిత గంగమణి విజయ అనిత కృష్ణవేణి నాగమణి మంజుల స్వప్న శారద ప్రమీల మణెమ్మ సుధారాణి లావణ్య శోభ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

-డి ఎస్ ఎఫ్ ఐ. రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్, కోశాధికారి సూర్య ప్రకాష్
-"విద్యాజ్యోతుల పథకం" కింద ఎస్టీ విద్యార్థులకు ఇస్తానన్న ప్రోత్సాహక నిధులు ఇవ్వాలి
-ఏజెన్సీ కొత్తగూడ మండల కేంద్రంలో దేవేందర్ అధ్యక్షతన విద్యార్థులతో జరిగిన సమావేశంలో హాజరై మాట్లాడారు
-పెండింగ్లో ఉన్న 8000 కోట్ల రూపాయల స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలి
-ఏజెన్సీ మండలంలో ఇంటిగ్రేటెడ్ గురుకులం ఏర్పాటు చేయాలి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు విద్యజ్యోతుల పథకం. చేవెళ్ల ఎస్టీ విద్యార్థుల డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ,డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్, కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్ లు డిమాండ్ చేసారు. శనివారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మండల ఇన్చార్జి దేవేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో "విద్యజ్యోతుల పథకం" కింద ఎస్టీ విద్యార్థులకు, పదవ తరగతి పాసైన గిరిజన విద్యార్థులకు 10 వేల రూపాయలు, ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులకు 15 వేల రూపాయలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే 25 వేల రూపాయలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే 1 లక్ష రూపాయలు, ఎంఫిల్, పిహెచ్డి పూర్తి చేసిన విద్యార్థులకు 5 లక్షల రూపాయలు ఇస్తానన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల రూపాయల కోట్ల రూపాయల స్కాలర్ షిప్ లను తక్షణమే విడుదల చేయాలని, ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేక విద్యావ్యవస్థ పూర్తిగా కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ మండల నేతలు నవీన్, విష్ణు, సుధీర్, సునీల్, భరత్, లోకేష్, దీపక్, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సెక్యూరిటీ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన

-సింగరేణి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, ఎంఏ రజాక్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ఏరియాలోని ఎస్.అండ్.పి.సి,నందు ఐఎన్టిటీయుసి పిట్ కార్యదర్శి ఈ. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, సెక్యూరిటీ ఆఫీసర్ వి.అభిలాష్ ను ఎస్ అండ్.పి.సి, ఆఫీస్ నందు కలసి కొత్తగూడెం ఏరియాలో ఉన్నా సెక్యూరిటీకి సంబంధించిన సమస్యలపై వారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది, వారు స్పందిస్తూ త్వరలో పరిష్కారం అయ్యేవిదంగా చూస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ జయరాజ్.హనుక్ రాజ్, జనార్ధన, యం.సీతారాం, రమేష్, బాలాజీ, త్రిపాటి, సురేష్, సుధాకర్ రెడ్డి, జక్కుల సత్యనారాయణ, సంజయ్, సెక్యూరిటీ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను ఎత్తివేయాలి

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జాజల రుద్రకుమార్
-సిఐటియు మండల కన్వీనర్ గా నీరటి మల్లేష్ ఎన్నిక.

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక.



సిఐటియు మండల మహాసభ శనివారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించ బడింది . కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ మాట్లాడుతూ శంషాబాద్ లో ఉన్న అన్ని రంగాల కార్మికులకు సిఐటియు ముందుండి పోరాటం చేసి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక ,కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేసి కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత ఈఎస్ఐపీఎఫ్, పర్మనెంట్ ఇన్సూరెన్స్ లాంటి సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల్లో భాగంగా నాలుగు కోడ్ తెచ్చింది ఈ కోడ్ లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నాలుగు రకాలుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చిందని ఇలాంటి కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న కొడ్ లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కన్వినింగ్ కమిటీ 9 మందితో ఎన్నిక జరిగింది. సిఐటియు మండల కన్వీనర్ గా నీరటి మల్లేష్ ను ఎన్నుకున్నారు కార్యక్రమంలో నాగేష్, ప్రవీణ్, నర్సింగ్ రావు, జయేందర్, ఇందిరా, సుజాత, శోభ, స్వప్న, పవన్ కుమార్, రవి రావేలా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయంగా రామంతపూర్ చిన్న చెరువు

-చెత్తాచెదారం మూగజీవాల కళేబారాలతో అలంకరించబడినటున్న
-వాకింగ్ ట్రాక్
-సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ రాజును ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను కలిసిన పీపుల్స్ ఫోరం అధ్యక్షుడు అడ్వకేట్ గిరిబాబు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక



గుర్రపు డెక్క తో కప్పబడింది చెత్త చదారంతో నింపబడింది, చనిపోయిన మూగజీవాల కళేబరాలతో అలంకరించబడిన వాకింగ్ ట్రాక్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని శనివారం డిప్యూటీ కమిషనర్ రాజు ఉప్పల్ సర్కిల్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది అలాగే ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను కలిసి చెరువు పూడిక చెరువు కానుకొని ఉన్న నిర్మానుషముగా మారిన చెట్లను వెంటనే తొలగించాలని వాకింగ్ ట్రాక్ను ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలి అని వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజు



రామంతపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బందారు బిక్షపతి రజక సంఘం నాయకులు నడిగోట్టి చంద్రం లకు ప్రత్యేక ధన్యవాదాలు

# తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన

కామారెడ్డి ,అక్టోబర్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఐడీ ఓసిఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాలలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం రూ. 5.80 కోట్లు నిధులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్ అండ్ బి ఈ ఈమోహన్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ సిబ్బంది , సంబంధిత శాఖాధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక





హైదరాబాద్ మెట్రో వాటర్ సెవరేజ్ బోర్డ్ నిధులతో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో 8 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజి పనులకు 4.10 లక్షల రూపాయలుతో తాగునీటి పైపు లైను పనులకు 20.50 లక్షల రూపాయలతో న్యూ భవాని నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జల మండలి మేనేజర్ సిరాజుద్దీన్ స్థానిక కాలనీ వాసులు దుల్మిట్ట దయాకర్ రెడ్డి బాను చందర్ రెడ్డి కటర్ల శేఖర్, ధర్మారెడ్డి, మెయిన్ పాషా, శ్రీనివాస్ రావు, రాఘవచారి, ఇస్మాయిల్, ప్రదీప్, ముబీన్ తదితరులతో పాటు స్థానిక నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, అల్లాడి కృష్ణ యాదవ్, ఉస్మాన్, శ్రీశైలం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ లోని విజ్ఞాన్ పాఠశాల బస్సు తప్పిన ఘోర ప్రమాదం



సంగారెడ్డి అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లోని విజ్ఞాన్ పాఠశాల బస్సు శనివారం ఉదయం పిల్లలతో బయలుదేరింది. బస్సులో ఒకసారిగా మంటలు శాలరీగడంతో డ్రైవర్ అప్రమత్తమై, స్థానికుల సాయంతో పిల్లలందరినీ సురక్షితంగా బయటకు దించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది ఇటీవల కర్నూల్ శివారులో జరిగిన ఓలో బస్సు ప్రమాదంలో 18 మంది మరణించిన నేపథ్యంలో, ఆర్టీవో అధికారులు తనిఖీలు ముమ్మరం చేపట్టారు. మన ప్రజాస్వామ్య పాలనలో చనిపోయిన తర్వాత తనిఖీలు చేయడం అలవాటుగా మారింది. స్కూల్లో స్టార్ట్ అయ్యే ముందు బస్సులను తనిఖీలు చేసి మంచిగా ఉంటేనే పంపిస్తామని ఆర్టీవో ఆఫీసర్లు ఏమయ్యారు. అన్ని ఫిట్నెస్ ఉన్న బస్సులను స్కూళ్లలో ఉంచుకోవాలని నిబంధనలు చెప్పి వాటిని తుంగలో తొక్కేశారు. ఇది ఒకటే బస్సు కాదు లగ్జరీ బస్సులు వోల్వో బస్సులు కూడా అలాగే ఉన్నాయి వాటి పరిస్థితిని సమీక్షించినటువంటి ఆర్టిఏ అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారు. ఈ యొక్క ప్రమాదాలను అరికట్టి చిన్నారులను పెద్దలను కాపాడే విధంగా ఆర్టిఓ అధికారులు చేపట్టవలసిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

-ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో 50 కేజీల కేక్ కట్ చేసిన పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

మన ఆశకిరణం ఉప్పల్ నియోజకగవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పల్ ముద్దుబిడ్డ పరమేశ్వర్ రెడ్డి జన్మదినవేడుకలు ఘనంగా జరిగాయి 50 కేజీల కేక్ నీ ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హబ్సిగూడ డివిజన్ నేత ఆకారపు అరుణ్ పటేల్ కట్ చేయించడం జరిగింది డప్పు మేళాలతో బాణాసంచాతో గజమాలతో మందముల పరమేష్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకులు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకులు

# డ్రైనేజీ ఏరులై పారినా అధికారులకు కనిపించదా...

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక.




రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ మధుర నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఈ సమస్య వర్షాకాలం మరింత తీవ్రత దాల్చి కాలనీవాసులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. డ్రైనేజీ మ్యాన్ హెూల్ నుండి ఏరులై పారినా అధికారులు పట్టి పట్టినట్టు వ్యవహరిస్తున్నారు. దుర్వాసనతో అటువైపుగా వెళుతున్న పాదచారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జనజీవన స్రవంతిలో కూడా ఇలాంటి దుర్వాసనలు వేదజల్లుతూ డ్రైనేజీ ఏరులై పారిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం పట్ల ప్రజల నుండి తీవ్ర విమర్శలు గప్పుమంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అనేక నిర్మాణాలు చేపడుతున్న అధికారులు మాత్రం వారికి కొమ్ముకాస్తూ చర్యలు తీసుకోకుండా సమస్యలను కూడ గాలికి వదిలేసి ఏం పట్టనట్టు వ్యవహరించడం పై స్థానిక పట్టణ ప్రజానికం మండిపడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి శంషాబాద్ నుండి రాల్లగూడ వైపు వెళ్లే మార్గంలో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యం రాశులు.. ఆందోళనలో అన్నదాతలు



తెలంగాణ పత్రిక/ కొల్చారం:

శనివారం సాయంత్రం కొల్చారంమండలం లో కురిసిన భారీ వర్షానికి ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. ధాన్యం ఆరబోసిన కళ్ళల్లో నీరు చేరడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ధాన్యం ఆరబోసిన కళ్ళల్లో నీరు చేరడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలంలోని కొల్చారం వరిగుంతం చిన్నగనాపూర్ రంగంపేట సంగాయిపేట గ్రామాలను గత పది రోజుల క్రితం వారిసంగాయిపేట గ్రామాలను గత పది రోజుల క్రితం వరి పంట కోత పనులు ప్రారంభమయ్యాయి. దీంతో రైతులు తమ ధాన్యం రాశులను కొందరు ఆరబెడుతుండగా మరికొందరు ఆరిన ధాన్యాన్ని రాశులుగా మార్చారు. గత రెండు రోజుల్లో మండలంలో తుఫాను కాలనీ భారీ వర్షం కురుస్తున్నది. వర్షం కారణంగా ధాన్యం ఆరబెట్టిన కళ్ళల్లోకి నీరు రావడంతో ధాన్యం రాశులు లో నీరు చేరి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలకు పెద్ద ఎత్తున సైకిల్ ర్యాలీ



తెలంగాణ దినపత్రిక అక్టోబర్ 25

బోధన్ పట్టణంలోని పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా శనివారం రోజున ఆచన్ పల్లి చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బోధన్ ఎసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలోని పోలీసులు పెద్ద ఎత్తున సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ ఈ ర్యాలీ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకట్ నారాయణ రూలర్ సీఐ విజయ్ బాబు రూరల్ ఎస్సై మచందర్ రెడ్డి పటన ఎస్సై చిరంజీవి, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షాలు ఆందోళనలో అన్నదాతలు

-తడిసి ముద్దయిన వరి ధాన్యం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి చేతికి వచ్చిన పంట నేలకు ఒరిగి ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి ధాన్యం ఆరబోసిన కళ్ళలల్లో నీరు చేరడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో గత పది రోజుల నుండి వరి పంట కోత పనులు ప్రారంభమయ్యాయి. దీంతో రైతులు తమ ధాన్యం రాశులను కొందరు ఆరబెడుతుండగా మరికొందరు ఆరిన ధాన్యాన్ని రాశులుగా మార్చారు. గత రెండు రోజుల నుండి తేలికపాటి వర్షాలు కురవగా శనివారం సాయంత్రం మాత్రం భారీ వర్షం కురవడంతో ఆరబెట్టిన కళ్ళల్లోకి నీరు వచ్చి ధాన్యం రాశులలో చేరడంతో రైతులు దిగులు చెందుతున్నారు.

# ప్రభుత్వ విధానాలతో ఆర్థిక సంక్షోభంలో రైతాంగం

**-1168 కోట్ల రూపాయల యాసంగి వరి ధాన్యం బోనస్ డబ్బులను తక్షణమే చెల్లించక పోతే మంత్రులు ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి తప్పదు**

**-సకాలంలో మొక్కజొన్న పత్తి వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం అన్యాయం**

**-మద్దతు ధరతో రైతుల పంటలను కొనాలి**

**-రైతుల చలో కలెక్టరేట్ ధర్నాలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటలు పండిస్తే సరైన మద్దతు ధర కల్పించకుండా పరోక్షంగా మార్కెట్ దోపిడీకి సహకరిస్తూ రైతాంగాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే యాసంగి వరి ధాన్యం బోనస్ రైతుల ఖాతాలో జమ చేయకపోవడమేనని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో రైతుల యాసంగి వరి ధాన్యం బోనస్ తక్షణమే చెల్లించాలని, సకాలంలో వరి పత్తి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మార్కెట్ దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ వరంగల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వం అని చెబుతూ ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి గత యాసంగిలో





కొనుగోలు కేంద్రాల ద్వారా మూడు లక్షల టన్నుల ధాన్యాన్ని లక్షలాది మంది రైతుల వద్ద సేకరించి నాలుగు నెలలు దాటిన రైతులకు రావలసిన 1168 కోట్ల రూపాయల బోనస్ డబ్బులను మాత్రం రైతులకు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు మంత్రులు ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో జీతాలు అలవెన్సు తీసుకుంటూ అన్నం పెట్టే అన్నదాతలకు మాత్రం రావాల్సిన డబ్బులను ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. వర్షాకాలం వరి ధాన్యం సైతం చేతికి అందే స్థితిలో ఉన్నదని ఇలాంటి పరిస్థితుల్లో తక్షణమే రైతుల బోనస్ డబ్బులను అందించాలని లేకపోతే రైతులను సమీకరించి ఎమ్మెల్యేలు మంత్రుల ఇండ్లను ముట్టడించక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం ముందస్తు రైతుల పంటల కొనుగోలు ప్రణాళిక లేకపోవడంతో రైతులు తమ పంటలను అమ్ముకున్న తర్వాత కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల దళారులకు లబ్ధి చేకూతున్నది తప్ప రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేకపోగా తీవ్రంగా దోపిడికి గురి అవుతున్నారని ఇప్పటికే మొక్కజొన్న రైతులు మద్దతు ధర కన్నా 500 నుంచి 600 రూపాయలు క్వింటాకు నష్టపోయారని ఇప్పుడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం ఎంతవరకు సమంజసమని





ప్రశ్నించారు. అలాగే పత్తి దిగుబడి తగ్గి రైతులు ఇబ్బందులు పడుతుంటే పండిన కొద్ది పాటి పంటను వ్యాపారులు దళారులు క్వింటాకు 6000 మించి కొనడం లేదని దాంతో 2100 రూపాయలు క్వింటాకు నష్టపోతున్నారని ఎలాంటి పరిస్థితుల్లో తక్షణమే సిసిఐ కొనుగోలు కేంద్రాలను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి మద్దతు ధరతో వరి పత్తి పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర కన్నా తక్కువ కొనుగోలు చేసే వ్యాపారులపై దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ అధికారికి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్ సహాయ కార్యదర్శి గోనె రామచందర్ రైతు ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు నర్ర ప్రతాప్ వంగల రాగసుధ మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి గుగులోత్ అరుణ్ నాయక్ ఐతమ్ నాగేష్ శివ కుమారస్వామి బుడిమే సురేందర్ కలకోట్ల యాదగిరి ఎల్లబోయిన రాజు గణిపాక ఓదెలు సింగారపు దాసు జక్కా అశోక్ విజయ రాంబాబు మల్లయ్య లతోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న డీసీఎం బియ్యం పట్టివేత

తెలంగాణ పత్రిక/కొల్చారం/

మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో కొల్చారం మండలం పోతనెశెట్టిపల్లి గ్రామ పరిధిలోని ఎడుపాయల టీ-జంక్షన్ వద్ద, అక్రమంగా తరలిస్తున్న 370 పీడీఎస్ బియ్యం సంచులు (ప్రతి సంచి 50 కిలోలు) తీసుకెళ్తున్న ఒక డీసీఎం వాహనాన్ని ఆపి పట్టుకున్నారు. పట్టుబడిన వాహనం మరియు బియ్యం సంచులను కుల్చారం పోలీస్ స్టేషన్కు అప్పగించి, కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అక్రమంగా తరలిస్తున్న డీసీఎం బియ్యం పట్టివేత తెలంగాణ పత్రిక/కొల్చారం/మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో కొల్చారం మండలం పోతనెశెట్టిపల్లి గ్రామ పరిధిలోని ఎడుపాయల టీ-జంక్షన్ వద్ద, అక్రమంగా తరలిస్తున్న 370 పీడీఎస్ బియ్యం సంచులు (ప్రతి సంచి 50 కిలోలు) తీసుకెళ్తున్న ఒక డీసీఎం వాహనాన్ని ఆపి పట్టుకున్నారు. పట్టుబడిన వాహనం మరియు బియ్యం సంచులను కుల్చారం పోలీస్ స్టేషన్కు అప్పగించి, కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ



శ్రీనివాసరావు మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, ఇటువంటి చర్యలపై ఎల్లప్పుడూ పోలీసుల నిఘా కొనసాగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, ఇటువంటి చర్యలపై ఎల్లప్పుడూ పోలీసుల నిఘా కొనసాగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఎర్రగడ్డలో మంత్రులు పొన్నం, వివేక్ ఎన్నికల ప్రచారం

**-ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు..**

**-నవీన్ యాదవ్ ను గేపించాలని విజ్ఞప్తి..**

హైదరాబాద్, అక్టోబర్ 25, తెలంగాణ పత్రిక:

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ రైతు బజార్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకట్ స్వామి, షాద్ నగర్ ఈర్లపల్లి శంకరయ్య, శివసేన రెడ్డి, గిరిధర్ రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ నేత ఝాన్సీ, ఇతర ముఖ్య



నేతలు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని రైతులు, కొనుగోలుదారులను ఓటు అభ్యర్థించిన మంత్రులు ప్రభాకర్, వివేక్. కూరగాయల ధరలు ఎలా ఉన్నాయి, పంట దిగుబడి ఎలా ఉంది, లాభాలు ఎలా వస్తున్నాయి అని రైతులతో ఆరా తీసిన మంత్రులు. కాంగ్రెస్ పార్టీ రైతుల ప్రభుత్వామని, ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని, అధికార కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేసిన మంత్రులు.

# కమలాపూర్ మండలంలో పలు వసతి గృహాలను సందర్శించిన కాంగ్రెస్,బీజేపీ యువ నాయకులు

**-సమస్యల వలయంలో వసతి గృహాలు**

**-విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని డిమాండ్**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (అక్టోబర్ 25 )

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా, తెలంగాణ మోడల్ స్కూల్, ఎం జె పి బాలికల వసతి గృహాలను యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, ఈటల జనసేన నాయకులు గాజుల అవినాష్, అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాము సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. నాన్ టీచింగ్ స్టాఫ్ తక్కువ సంఖ్యలో ఉన్నారని వారి సంఖ్యను పెంచేలా చూడాలని,ప్రహరీ గోడ ఎత్తును పెంచాలని విద్యార్థులు కోరినట్లు తెలిపారు. పడుకోవడానికి సరిపడ దార్మెంటరీ లేక విద్యార్థులు తెచ్చుకున్న దుప్పట్లు వేసుకుని పడుకుంటున్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్ లో కొన్ని నెలల నుండి బాత్ రూం లు నీటి వసతి సరిగా లేక పూర్తిగా వాడకంలో లేకుండా పోయాయని అన్నారు. పాఠశాల ముందు బయట వ్యక్తులు ద్విచక్ర వాహనాలతో హారన్ లు ఇస్తూ భయాందోళనకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారని దాన్ని అరికట్టాలని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులు ఎవరు కూడా మానసిక ఒత్తిడికి గురికావొద్దని పరీక్షలలో పాస్ , ఫెయిల్ అనేది జీవితాన్ని నిర్దేశించేది కాదని మనలో ఉన్న నైపుణ్యమే మనల్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయని ఆత్మహత్య అనే విషయమే విద్యార్థుల మనుసులో రావద్దని మీకు అండగా మేము ఉంటామని మనోధైర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో గుండె బాబు ను కలిసి వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను వివరించడం జరిగిందన్నారు. స్పందించిన ఎంపీడీవో గుండె బాబు త్వరలోనే వసతి గృహాలలో బస చేసి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహాకారం అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్ల రాజేష్,పిల్లి వినయ్, కొలుగూరి హవిష్, శనిగరపు దినేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



